జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి శుక్రవారం 6 జూన్ 2025 సంపుటి : 15 సంచిక : 265 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## కర్ణాటక ప్రభుత్వానికి హైకోర్టు వార్నింగ్

- తొక్కిసలాటను సుమోటగా తీసుకున్న కోర్టు
- కనీస వసతులు లేకుండా ఈవెంట్ ఎవరు ఎలా నిర్వహించారు
- ప్రాథమిక దర్యాప్తు తర్వాత వివరాలు వెల్లడించాలి

## స్వర్ణాంధ్ర అంటే ఆదాయం మాత్రమే కాదు..

# ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ

- ప్రధాని మోదీ సూచనలు పరిగణలోకి తీసుకోండి
- గత ప్రభుత్వంలో సీఎం హెలికాప్టర్‌లో వస్తున్నా చెట్లు నరికేశారు: చంద్రబాబు
- అటవీ విస్తీర్ణం పెంచడంలో దేశానికే ఏపీ ఆదర్శంగా నిలవాలి
- ప్లాస్టిక్ వినియోగం మనుషులకే కాదు.. జంతువులకూ ప్రమాదంగా మారింది.
- మనం తినే తిండి, పండించే పంటలు ప్లాస్టిక్ మయం అవుతున్నాయి.




**అమరావతి**

నేడు ఒక్కరోజే కోటి మొక్కలు నాటుతున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ ఏడాది 5 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. అమరావతి పరిధి అనంతవరం ఏడీసీఎల్ పార్కులో 'వన మహోత్సవం' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంత్రి నారాయణతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడారు. "రాష్ట్రంలో అడవులను 37 శాతానికి పెంచాల్సిన అవసరం ఉంది. అటవీ విస్తీర్ణం పెంచడంలో దేశానికే ఏపీ ఆదర్శంగా నిలవాలి. గత ప్రభుత్వం చెట్లు నరకడం తప్ప సంరక్షించింది లేదు. అప్పుడు సీఎం హెలికాప్టర్‌లో వస్తుంటే కూడా చెట్లు నరికారు. అలా నరికితే కొన్ని దేశాల్లో జైల్లో పెడతారు. మొక్కలు పెంచని వారికి గాలి పీల్చే హక్కు ఎక్కడిది? స్వర్ణాంధ్ర అంటే - మిగతా3లో



## జగన్ ప్రభుత్వంలో డీసీసీబీల్లో భారీగా అవినీతి

- ఐదేళ్ల డీసీసీబీలని అవినీతిలో కురుకుపోయేలా చేశారు
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- కూటమి ప్రభుత్వంలో డీసీసీబీల్లో అవినీతిపై హౌస్ కమిటీ నియమించి విచారణ చేయిస్తున్నాం
- నకిలీ పాస్ పుస్తకాలతో అక్రమంగా కోట్ల రుణాలు తీసుకున్నారు
- వారందరిపై విచారణ చేయాలని ఆదేశాలు జారీ చేశాం
- డీసీసీబీల్లో అక్రమాలకు చెక్ పెట్టేలా సంఘాలను కంప్యూటరీకరణ చేశాం

**గుంటూరు**

గత జగన్ ప్రభుత్వంలోని ఐదేళ్ల డీసీసీబీలని అవినీతిలో కురుకుపోయేలా చేశారని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోపించారు. గుంటూరు, విజయవాడ డీసీసీబీల్లో భారీగా అవినీతికి పాల్పడ్డారని షాకింగ్ కామెంట్స్ చేశారు. కూటమి ప్రభుత్వంలో డీసీసీబీల్లో అవినీతిపై హౌస్ కమిటీ నియమించి విచారణ చేయిస్తున్నామని చెప్పారు. నకిలీ పాస్ పుస్తకాలతో అక్రమంగా కోట్ల రుణాలు తీసుకున్నారని - మిగతా3లో



## 'పహల్గాం' దోషులను ఇంకా పట్టుకోలేదు

- కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు జైరాం రమేశ్
- అమాయక ప్రజల ప్రాణాలను బలితీసుకున్న ఉగ్రవాదులను ఇంకా పట్టుకోలేదు
- ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి ఇప్పటికీ న్యాయం జరగలేదు


## రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ రౌండ్ టేబుల్ సమావేశాలు



- ఈ నెలాఖరిలోగా ఉమ్మడి 13 జిల్లా కేంద్రాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలి
- కూటమి ప్రభుత్వ ఏడాది వైఫల్యాలపై వెన్నుపోటు దినం నిరసన ర్యాలీలకు ప్రజల నుంచి విశేష స్పందన
- "ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు
- విద్యార్థులు, మహిళలు, యువత, రైతులు ఇలా ప్రతి ఒక్కరికి సంబంధించి ఈ రౌండ్ టేబుల్ సమావేశాల్లో చర్చ జరగాలి
- కూటమి ప్రభుత్వ అరాచక పాలన ద్వారా రాష్ట్రం ఎలా నష్టపోయిందనేది చెప్పగలగాలి.

## అలా చేయడం విద్యార్థిని మానసికంగా వేధించడమే: ఢిల్లీ హైకోర్టు

- ఫీజు వసూలు విషయంలో యాజమాన్యం విద్యార్థుల పట్ల ప్రవర్తించిన తీరుపై అసహనం
- డబ్బు కోసం బహిరంగంగా విద్యార్థులను అవమానించడం సరికాదు





## మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ

- కాల్పుల్లో అగ్రనేత మృతి
- బీజాపూర్ జిల్లాలో తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత నరసింహ అలియాస్ సుధాకర్ మృతి
- పరేషన్ కగార్, ఆపరేషన్ కర్రెగుట్టల పేరుతో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రం చర్యలు

## పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తాం

- కోటి మొక్కలు నాటి.. వాటిని సంరక్షించడమే తమ లక్ష్యం
- ఒకప్పుడు ఇంటి చిరునామాకు మొక్కలు, చెట్లు ఆనవాళ్లుగా ఉన్నాయి
- ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవు కానీ, ప్రకృతిని ప్రేమించే వ్యక్తి మనకు సీఎంగా ఉన్నారు
- పర్యావరణ పరిరక్షణ కోసం చిత్తశుద్ధితో కృషి చేద్దాం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



# నెక్ట్స్ ఎవరు



- మరోవైపు జూన్ నెలలో మద్యం కుంభకోణానికి సంబంధించి కీలక అరెస్టులు ఉంటాయని ప్రచారం
- ప్రస్తుతం వల్లభనేని వంశీ మోహన్, కాకాని గోవర్ధన్ రెడ్డి, /నందిగాం సురేష్ వంటి నేతలు జైల్లోనే గడుపుతున్నారు

**విజయవాడ**


పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులు, మాజీ మంత్రి పేర్ని నాని, కొడాలి నాని, సజ్జల రామకృష్ణారెడ్డి వంటి వారి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అయితే కొందరు ముందస్తు బెయిల్ పొందారు. ముందస్తు బెయిల్ దక్కని వారు అజ్ఞాతంలోకి వెళ్ళిపోతున్నారు. జరుగుతున్న పరిణామాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు జూన్ భయం పట్టుకుందా? ఈ నెలలో కీలక అరెస్టులు ఉంటాయని తెలుస్తోందా? పక్కా ఆధారాల సేకరణలో కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టిందా? జరుగుతున్న పరిణామాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. ముఖ్యంగా మద్యం కుంభకోణం ఏపీలో ప్రకంపనలు సృష్టిస్తోంది. - మిగతా3లో

## లోకేష్ బంధువని సీఐ పొగరు, తలబిరుసుతో మాట్లాడారు'

- ' కూటమి ప్రభుత్వం ఏడాది పాలన మోసపూరితంగా ఉందని వైసీపీ వెన్నుపోటు దినం నిర్వహించాం
- వైఎస్సార్‌సీపీ వెన్నుపోటు దినం కార్యక్రమానికి జనంనుంచి అద్భుతమైన స్పందన లభించింది
- వెన్నుపోటు దినం కార్యక్రమం అడ్డుకునేందుకు పోలీసులతో ప్రయత్నించారు.
- మాజీ మంత్రి అంబటి రాంబాబు.



## కొడుకు మృతిపై తల్లడిల్లిన తల్లి కన్నీటి పర్యంతమైన డిప్యూటీ సీఎం



## మేం పర్యటించిన ప్రతి దేశంలో భారత్ వాదనకు

# మంచి స్పందన వచ్చింది



- ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఢిల్లీలో మీడియా సమావేశం
- ఆపరేషన్ సిందూర్‌పై నాలుగు దేశాల్లో భారత ప్రతినిధి బృందం పర్యటన
- ఉగ్రవాద స్థావరాలపైనే భారత్ దాడులు చేసిందని స్పష్టం
- పాకిస్థాన్‌ను ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులో చేర్చాలని డిమాండ్
- ఉగ్రవాదంపై భారత్ వైఖరికి అన్ని దేశాల నుంచి మద్దతు లభించిందని వెల్లడి
- ఉగ్రవాద నిర్మూలనకు ప్రపంచ దేశాల సహకారం అవసరమని పిలుపు

## శర్మిష్ట పనోలికి మధ్యంతర బెయిల్



# కర్ణాటక ప్రభుత్వానికి హైకోర్టు వార్నింగ్




**బెంగళూరు :** ఆర్సీబీ ఐపీఎల్ ట్రోఫీ విజయాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమం విషాదంతో ముగిసింది. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాటపై హైకోర్టు సుమోటోగా విచారణ చేపట్టింది. ప్రభుత్వంపై సీరియస్ అయ్యింది. కనీస వసతులు లేకుండా ఈవెంట్ ఎవరు ఎలా నిర్వహించారని ప్రశ్నించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ విజయోత్సవ వేడుకల సందర్భంగా బెంగళూరులోని ఎం చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాటపై కర్ణాటక హైకోర్టు బుధవారం అధికారిక విచారణ ప్రారంభించింది. ఈవెంట్ల క్రమం, భద్రతా సన్నద్ధత, జనసమూహ నిర్వహణ ప్రణాళికలు, ఈవెంట్ నిర్వాహకులు, అధికారుల మధ్య సమన్వయాన్ని వివరిస్తూ వివరణాత్మక నివేదికను దాఖలు చేయాలని ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రాథమిక దర్యాప్తు తర్వాత వివరాలు వెల్లడించాలని పేర్కొంది. అందుకు ఐదు రోజుల సమయం ఇస్తూ కోర్టు తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాట కేసులో రాయల్ ఛాలెంజర్ బెంగళూరు యాజమాన్యం ఇరుక్కుంది. తొక్కిసలాట జరగడానికి కొన్ని గంటల ముందు ఖీఅః యాజమాన్యం సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పోస్ట్ పెట్టింది. దీనిపై ఇప్పుడు దర్యాప్తు జరుగుతుంది. మరోవైపు దర్యాప్తులో భాగంగా కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (ఖూఅం) సీనియర్ సభ్యుల్ని కూడా ప్రశ్నించనున్నారు. సన్మాన వేడుకను ప్లాన్ చేయడంలో వారి పాత్రను ఇప్పుడు బెంగళూరు పోలీసులు మెజిస్టీరియల్ దర్యాప్తు ప్యానెల్ సమీక్షిస్తోంది. జూన్ 4న మధ్యాహ్నం 3:14 గంటలకు, ఖీఅః అధికారిక ఖాతా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ చీ (గతంలో ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. సాయంత్రం 5 గంటలకు విధానసౌధ నుంచి చిన్నస్వామి స్టేడియం వరకు విక్టరీ పరేడ్ ప్రారంభమవుతుందని ధృవీకరిస్తుంది అందులో పేర్కొన్నారు. స్టేడియం లోపల సన్మాన కార్యక్రమం జరుగుతుందని కూడా చెప్పారు. ఉచిత పాస్‌ల కోసం లింక్ కూడా ఇచ్చారు. అభిమానులు పోలీసు మార్గదర్శకాలను పాటించాలని అభ్యర్థించారు. ఆ పోస్ట్‌లో, "విజయోత్సవ కవాతు తర్వాత చిన్నస్వామి స్టేడియంలో వేడుకలు జరుగుతాయి. అభిమానులు అందరూ రోడ్ షోను ప్రశాంతంగా ఆస్వాదించగలిగేలా పోలీసులు , ఇతర అధికారులు నిర్దేశించిన మార్గదర్శకాలు పాటించాలని అభ్యర్థిస్తున్నాము. ఉచిత పాస్‌లు (పరిమిత ప్రవేశం) బష్ట్రనీజూ.తీసీఎజీశ్రీఇష్ట్రజీశ్రీశ్రీవనిణవతీబ.ఇనీఎలో అందుబాటులో ఉన్నాయి." అని వెల్లడించారు.

**కుటంబానికి 10 లక్షల ఆర్థిక సాయం**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు విజయోత్సవాల సందర్భంగా చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ దుర్ఘటనలో 11 మంది అభిమానులు మరణించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో, మృతుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఆర్సీబీ యాజమాన్యం ముందుకు వచ్చింది. మరణించిన ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని ఆర్సీబీ తమ అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా వెల్లడించింది. ఈ ఘటనలో గాయపడిన వారికి కూడా అండగా నిలవాలని ఆర్సీబీ నిర్ణయించింది. వారి చికిత్స ఖర్చుల నిమిత్తం 'ఆర్సీబీ కేర్స్' పేరిట ప్రత్యేకంగా నిధులు సేకరించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. ఇదిలా ఉండగా, కర్ణాటక ప్రభుత్వం కూడా ఈ దుర్ఘటనపై తక్షణమే స్పందించి, మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనపై ఆర్సీబీ యాజమాన్యం తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేసింది. "చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట వార్త విని గ్భ్రాంతికి గురయ్యాం. మృతుల కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. మా అభిమానులందరూ క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నాం" అని ఆర్సీబీ తమ ప్రకటనలో పేర్కొంది. మీడియా కథనాల ద్వారానే ఇది తమ దృష్టికి వచ్చిందని, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుందని తెలిపింది."మాకు ప్రతి ఒక్కరి క్షేమం అత్యంత ముఖ్యం. ఈ దుర్ఘటన గురించి తెలిసిన వెంటనే మా కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకున్నాం. బాధిత కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. స్థానిక అధికారులకు మా పూర్తి సహకారం అందిస్తాం. ఈ కష్ట సమయంలో మాకు మద్దతుగా నిలిచే వారికి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాం, దయచేసి అందరూ సురక్షితంగా ఉండండి" అని ఆర్సీబీ యాజమాన్యం బుధవారం విడుదల చేసిన ప్రకటనలో అభ్యర్థించింది.

# అలా చేయడం విద్యార్థిని మానసికంగా వేధించడమే



**దిల్లీ:** దేశ రాజధానిలో ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యంపై దిల్లీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఫీజు వసూలు విషయంలో యాజమాన్యం విద్యార్థుల పట్ల ప్రవర్తించిన తీరుపై అసహనం వ్యక్తం చేసింది. డబ్బు కోసం బహిరంగంగా విద్యార్థులను అవమానించడం సరికాదని పేర్కొంది. ద్వారకాలోని ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం 30మందికి పైగా విద్యార్థుల పట్ల దారుణంగా ప్రవర్తించింది. వారి తల్లి దండ్రులు సమయానికి ఫీజు చెల్లించడంలో విఫలమయ్యారనే కారణంతో బహిరంగంగా వారిని అవమానించింది. విద్యార్థులను స్కూల్ జాబితాలో నుంచి తొలగించింది. వారిని స్కూల్‌కి రాకుండా చేసింది. అందుకోసం సిబ్బందిని కూడా నియమించింది. దీనిపై కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. పాఠశాల యజమాన్య చర్యపై అసహనం వ్యక్తం చేసింది. "కేవలం డబ్బు కోసం విద్యార్థుల పట్ల ఈ విధంగా ప్రవర్తించడం సరికాదు. ఫీజు కోసం వారిని బలవంతం చేయడం, బెదిరించడం ఆమోదయోగ్యం కాదు. అలా చేయడం ద్వారా విద్యార్థిని మానసికంగా వేధించడమే అవుతుంది. పాఠశాలలు వాణిజ్య సంస్థల్లా ప్రవర్తించకూడదు. విద్యార్థులను లోనికి రానివ్వకుండా చేయడం విద్యా సంస్థల ప్రాథమిక ధర్మానికి విరుద్ధం. సామాన్యుడి ప్రాణం విలువ చాయ్ కప్పు కంటే చౌకనా?.. 'తొక్కిసలాట'పై హర్ష్ గోయెంకా పోస్ట్ డబ్బు అర్జించడమే లక్ష్యంగా పాఠశాలలు నెలకొల్పలేదు. విద్యార్థులకు చదువుతో పాటు విలువలు కూడా నేర్పించడం దాని ప్రధాన విధి. పాఠశాలలకు ఫీజుల చెల్లింపునకు సంబంధించి కోర్టు జారీ చేసిన ఆదేశాలు తల్లిదండ్రులు తప్పక పాటించాల్సి ఉంటుంది" అని న్యాయస్థానం పేర్కొంది.

## 4,866కు యాక్టివ్ కేసులు.. ఏడుగురు మృతి




**న్యూఢిల్లీ :** దేశంలో కోవిడ్ కేసులు అంతకంతకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 1,238 కొత్త కేసులు నమోదు కాగా, ఏడుగురు మృతి చెందారు. దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 4,866కి చేరింది. కోవిడ్-19 కారణంగా మహారాష్ట్రలో ముగ్గురు,ఢిల్లీలో ఇద్దరు, కర్ణాటకలో ఇద్దరు మృతి చెందారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం కేరళలో కొత్తగా 114 కేసులు నమోదయ్యాయి. దేశంలో అత్యధికంగా కర్ణాటక, పశ్చిమ బెంగాల్, ఢిల్లీలలో కేసులు నమోదయ్యాయి. కేంద్రం గురువారం దేశవ్యాప్తంగా కోవిడ్ మాక్ డ్రిల్ నిర్వహించనుంది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలలోని ఆసుపత్రుల సంసిద్ధతను తనిఖీ చేయనుంది. వైద్యాధికారులు ఆక్సిజన్ సరఫరా, అవసరమైన మందుల ఏర్పాట్లను పరిశీలించనున్నారు. అలాగే దేశంలోని ప్రధాన ఆసుపత్రులలో వెంటిలేటర్ల లభ్యతను అంచనా వేయనున్నారు. ఓమిక్రాన్ వేరియంట్‌కు చెందిన ఎన్‌బీ .1.8.1 ఉప-వేరియంట్ కోవిడ్-19 కేసుల పెరుగుదల కారణమని వైద్యులు చెబుతున్నారు.

# శర్మిష్ట పనోలికి మధ్యంతర బెయిల్



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ పోలీసులు అరెస్ట్ చేసిన సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ శర్మిష్ట పనోలికి కోల్‌కతా హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. రూ. 10,000 పూచీకత్తు(బెయిల్ బాండ్) సమర్పించాలని ఈ సందర్భంగా కోర్టు ఆదేశించింది. 'లా' విద్యార్థిని అయిన 22 ఏళ్ల శర్మిష్టని కోల్‌కతా పోలీసులు గత వారం గుర్గాంలో అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. సోషల్ మీడియాలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ ఆమెను కోల్‌కతా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఈ వారం ప్రారంభంలో కోర్టు పనోలికి మధ్యంతర బెయిల్ నిరాకరించింది. 'చూడండి, మనకు వాక్ స్వాతంత్ర్యం ఉంది. కానీ దాని అర్థం మీరు ఇతరులను బాధపెట్టడానికి కాదు. మన దేశం వైవిధ్యమైనది, వివిధ కులాలు, మతాలు, మతాలకు చెందిన వ్యక్తుల గురించి వ్యాఖ్యలు చేసేప్పుడు మనం జాగ్రత్తగా ఉండాలి'. అని జస్టిస్ పార్థ సారథి ఛటర్జీ అన్నారు. పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ సందర్భంగా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో శర్మిష్టపై దాఖలైన ఫిర్యాదులో ఎటువంటి నేర ప్రవృత్తి లేదని పనోలి తరపు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి ఇండియా-పాకిస్థాన్ అంతటా సోషల్ మీడియాలో మాటల యుద్ధం జరిగిందని.. వీరిలో ఎక్కువమంది పర్యాటకులని ఆయన కోర్టుకు తెలియచెప్పే ప్రయత్నం చేశారు. ఇలా ఉండగా, పనోలి అరెస్టు పశ్చిమ బెంగాల్ తోపాటు, యావత్ దేశంలో రాజకీయ వివాదానికి దారితీసింది. బెంగాల్‌లో ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ (బీజేపీ) శర్మిష్ట పనోలి అరెస్టును "సెలెక్టివ్ ఎన్‌ఫోర్స్‌మెంట్"గా అభివర్ణించింది. అంతేకాదు, కోల్‌కతా పోలీసులు తొందరపాటుతో వ్యవహరించారని ఆరోపించింది. అటు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా శర్మిష్ట అరెస్టును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా తాను శర్మిష్టకు అండగా ఉంటానని కూడా ఆయన వ్యాఖ్యానించారు.

## కొడుకు మృతిపై తల్లడిల్లిన తల్లి కన్నీటి పర్యంతమైన డిప్యూటీ సీఎం



ఐపీఎల్ 2025లో టైటిల్ దక్కించుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) విజయోత్సవంలో తొక్కిసలాట ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. బెంగళూరులోని విధాన సౌధా, చిన్నస్వామి స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో జరిగిన తొక్కిసలాటలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద సమయంలోఅనేక హృదయవిదారక దృశ్యాలు, కథనాలు అందర్నీ కలచి వేస్తున్నాయి. ముఖ్యంగా క్రికెట్ మీద పిచ్చితో, తమ అభిమాన క్రికెటర్లను చూడాలన్న ఆశతో వచ్చిన యువకులు ప్రాణాలు కోల్పోవడం యావత్ క్రికెట్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇది ఇలా ఉంటే "పోస్టుమార్టం చేయకుండానే తన కొడుకు మృతదేహాన్ని ఇవ్వాలని బిడ్డను కోల్పోయిన తల్లి వేడుకుంది. దీనిపై ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ భావోద్వేగానికి లోనయ్యారు. తల్లి బాధను అర్థం చేసుకోగలం. కానీ అది చట్టపరమైన ప్రక్రియ అంటూ శివకుమార్ కన్నీటి పర్యంతమయ్యారు. నిన్న బెంగళూరులో జరిగిన తొక్కిసలాటలో ఒక్కగానొక్క కొడుకును కోల్పోయిన తండ్రిని ఓదార్చడం ఎవ్వరి తరమూ కాలేదు. "కనీసం నా కొడుకు మృతదేహాన్ని నాకు ఇవ్వండి. పోస్టుమార్టం చేయవద్దు, ముక్కలుగా కోయవద్దు.." అంటూ అధికారులను వేడుకున్నాడు. తనకు తెలియకుండానే వచ్చాడు.. ఇప్పుడు ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఎవ్వరొచ్చినా నా బిడ్డను తీసుకురాలేరు అంటూ కన్నీరుమున్నీరయ్యాడు కేంద్ర మంత్రి శోభా కరంద్లజే శివకుమార్ వెంటనే రాజీనామా చేయాలని తొక్కిసలాటపై దర్యాప్తు చేయడానికి హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసిన నేపథ్యంలో శివకుమార్ స్పందించారు. ఈ విషాదంపై బీజేపీ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. కాగా సంఘటన జరిగిన వెంటనే డిప్యూటీ సీఎం క్షమాపణలు చెప్పారు. 35వేల మంది కూర్చునే సామర్థ్యం ఉన్న స్టేడియంలో భారీ జనసమూహం సరిపోలేదన్నారు. మరోవైపు ఊహించని దానికంటే సుమారు 8 లక్షల మంది జనం రావడంతోనే ప్రమాదం జరిగిందని కర్ణాటక హోంమంత్రి జి. పరమేశ్వర తెలిపారు. తొక్కిసలాటలో మరణించిన వారి కుటుంబాలకు కర్ణాటక ప్రభుత్వం రూ. 10 లక్షల పరిహారం ప్రకటించింది. అలాగే ఈ విషయంపై మెజిస్టీరియల్ దర్యాప్తునకు ఆదేశించినట్టు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా ప్రకటించారు.

## మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ



**చత్తీస్‌గడ్:** మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలో తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత నరసింహ అలియాస్ సుధాకర్ మృతిచెందారు. గురువారం ఉదయం నుంచి నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు జరుగుతున్న ఎదురుకాల్పుల్లో సుధాకర్ మృత్యువాత పడ్డారు. ఆపరేషన్ కగార్, ఆపరేషన్ కర్రెగుట్టల పేరుతో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రం చర్యలు చేపట్టింది. తమతో చర్చలు జరపాలనే మావోయిస్టు పార్టీ ఇదివరకే విజ్ఞప్తి చేసినా అ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ మేరకు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక ఆపరేషన్‌లు నిర్వహిస్తున్నారు. మావోయిస్టు కేంద్ర కమిటీలో సభ్యుడిగా ఉన్న హిడ్మాను ఇటీవల పోలీసులు అరెస్ట్ చేయగా, తాజాగా మావోయిస్టు అగ్రనేత సుధాకర్ మృతిచెందడం మావోయిస్టు పార్టీకి ఎదురుదెబ్బ తగిలినట్లయ్యింది. కేంద్ర కమిటీలో కీలక సభ్యుడిగా ఉన్నారు సుధాకర్. అయితే గత ఆరు నెలల్లో ముగ్గురు కేంద్ర కమిటీ సభ్యులు పోలీసుల ఎదురుకాల్పుల్లో మృతిచెందారు. సుధాకర్‌పై రూ. కోటి రివార్డు ఉంది. 2004లో ప్రభు త్వంతో జరిగిన చర్చల్లో సుధాకర్ పాల్గొన్నారు. కాగా, వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టుల లేకుండా చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అనేక ఆపరేషన్లు నిర్వహిస్తోంది. ఇందులో ఆపరేషన్ కగార్ ఒకటి. ఇది గతేడాది నుంచి ఊపందుకోగా, ఈ ఆపరేషన్ అనేక మంది మావోయిస్టుల కీలక నేతలు హతమయ్యారు. దేశ వ్యాప్తంగా మావో?యిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రం తన చర్యలను ముమ్మరం చేసింది. ఇదిలా ఉంచితే, మావోయిస్టులపై కేంద్ర చేపడుతున్న చర్యలకు నిరసనగా జూన్ 10వ తేదీన భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది మావోయిస్టు కేంద్ర కమిటీ. మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌కు నిరసనగా బంద్?కు పిలుపునిచ్చింది. అదే సమయంలో జూలై 11 నుంచి ఆగస్టు 3వ తేదీ వరకూ అమరుల స్మారక సభలు నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ్ పేరుతో లేఖ విడుదల చేసింది.

## 'పహల్గాం' దోషులను ఇంకా పట్టుకోలేదు



**ఇంటర్నెట్ డెస్క్:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి ఇప్పటికీ న్యాయం జరగలేదని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు జైరాం రమేశ్ అన్నారు. అమాయక ప్రజల ప్రాణాలను బలితీసుకున్న ఉగ్రవాదులను ఇంకా పట్టుకోలేదన్నారు. ప్రపంచంలోనే ఎత్తయిన రైల్వే ఆర్చి బ్రిడ్జి చినాబ్ ఉక్కు వంతెనను ప్రధాని మోదీ జాతికి అంకితం చేసేందుకు శుక్రవారం కశ్మీర్‌కు వెళ్లనున్న నేపథ్యంలో జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. పహల్గాం దాడిలో పాల్గొన్న ఇదే ఉగ్రమూక.. 2023 డిసెంబర్‌లో పూంఛ్‌లో, 2024 అక్టోబర్‌లో గుల్‌మార్గ్ ప్రాంతాల్లో జరిగిన ఉగ్రదాడుల్లోనూ పాల్గొన్నట్లు కొన్ని నివేదికలు వెల్లడిస్తున్నాయని పేర్కొన్నారు.

**న్యాయ విద్యార్థిని శర్మిష్ట పనౌలీకి మధ్యంతర బెయిల్**

ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మృతి చెందిన ఘటన యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రంతికి గురింది. దీనికి ప్రతీకారంగా ఉగ్రవాదుల పీచమణిచేందుకు భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేసిన విషయం తెలిసిందే.

# రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ రౌండ్ టేబుల్ సమావేశాలు

**తాడేపల్లి:** వైఎస్సార్‌సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్లు, అనుబంధ విభాగాల రాష్ట్ర అధ్యక్షులు, ముఖ్య నాయకులతో పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెలాఖరిలోగా ఉమ్మడి 13 జిల్లా కేంద్రాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ నిర్ణయించింది. చంద్రబాబు పాలన ఏడాది వైఫల్యాలు, వైఎస్ జగన్ తీసుకొచ్చిన వివిధ కార్యక్రమాలను నిర్వీర్యంపై వివిధ రంగాల ప్రముఖులతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించనున్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ నేతలతో సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వ ఏడాది వైఫల్యాలపై వెన్నుపోటు దినం నిరసన ర్యాలీలకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. “ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నా.. ప్రభుత్వ వైఫల్యాలపై వైఎస్సార్‌సీపీ పోరాటాలకు కొనసాగింపుగా ఈ నెలాఖరిలోగా ఉమ్మడి 13 జిల్లా కేంద్రాల్లో వైఎస్సార్‌సీపీ రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిద్దాం” అని సజ్జల పిలుపునిచ్చారు. “ఈ సమావేశాల్లో కీలక రంగాలకు సంబంధించి గతంలో వైఎస్ జగన్ పాలన, ఈ ఏడాదిలో ఏ విధంగా నాశనం చేశారనేది, ఒక్కో రంగాన్ని ఎలా నిర్వీర్యం చేశారనేది చెప్పాలి. వ్యవస్థలు నాశనం చేయడం, ఏ విధంగా అరాచకం చేస్తున్నారనేది, ప్రభుత్వ వైఫల్యాలపై స్పష్టంగా చర్చ జరిగి ప్రజల్లోకి వెళ్ళాలి. విద్యార్థులు, మహిళలు, యువత, రైతులు ఇలా ప్రతి ఒక్కరికి సంబంధించి ఈ రౌండ్ టేబుల్ సమావేశాల్లో చర్చ జరగాలి. కూటమి ప్రభుత్వ అరాచక పాలన ద్వారా రాష్ట్రం ఎలా నష్టపోయిందనేది చెప్పగలగాలి. రెడ్‌బుక్ పాలన పేరుతో చేస్తున్న అరాచకాలు ఇలా అన్నీ



బయటికి రావాలి” అని సజ్జల చెప్పారు. ఉమ్మడి 13 జిల్లాల ప్రధాన కేంద్రాల్లో 13 రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేద్దాం. ఆయా రంగాల్లోని నిష్ణాతులు, మేధావులు, సివిల్ సొసైటీ సభ్యులు, రిటైరైన అధికారులు, రిటైర్డ్ ప్రొఫెసర్లు, సోషల్ వర్కర్‌లు, రైతుసంఘం నాయకులు, అనుభవమన్న తటస్థులు ఇలా అందరినీ భాగస్వామ్యం చేద్దాం” అని సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో పార్టీ ప్రధాన కార్యదర్శులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వేంపల్లి సతీష్ రెడ్డి, పూడి శ్రీహరి, గడికోట శ్రీకాంత్ రెడ్డి, పార్టీ కేంద్ర కార్యాలయ ఇంఛార్జ్, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కళ్యాణి, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీఎస్ నాగిరెడ్డి మాట్లాడుతూ అన్ని విభాగాలను సమన్వయం చేస్తూ ఈ రౌండ్ టేబుల్ సమావేశాలను విజయవంతం చేద్దామన్నారు.

## స్వర్ణాంధ్ర అంటే ఆదాయం మాత్రమే కాదు..

# ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ

-మొదటిపేజీ తరువాయి

ఆదాయం మాత్రమే కాదు.. ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ గ్లోబల్ వార్మింగ్ ప్రపంచానికే పెద్ద సవాల్‌గా మారింది. దీంతో వాతావరణంలో మార్పులు వస్తున్నాయి. పద్మశ్రీ వనజీవి రామయ్య నా వద్దకు ఎప్పుడు వచ్చినా.. మొక్క తీసుకుని వచ్చేవారు. ఆయన్ను అందరం స్మరించుకోవాల్సిన అవసరముంది. ఇవాళ 16 రకాల మొక్కలు నాటాం. మూడేళ్ల వరకు మనం మొక్కను కాపాడితే తర్వాత అదే పెరుగుతుంది. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం కూడా పర్యావరణ పరిరక్షణలో కీలకమైంది. స్వర్ణాంధ్ర అంటే కేవలం ఆదాయం పెంచడం మాత్రమే కాదు. ఆరోగ్యం, పర్యావరణాన్ని రక్షించుకోవడమూ అందులో భాగమే. నా మనసుకు బాగా దగ్గరగా ఉండే సబ్జెక్ట్ పర్యావరణ పరిరక్షణ. ప్లాస్టిక్ వినియోగం మనుషులకే కాదు.. జంతువులకూ ప్రమాదంగా మారింది. మనం తినే తిండి, పండించే పంటలు ప్లాస్టిక్ మయం అవుతున్నాయి. కొందరు చికెన్ వ్యర్థాలను చేపల పెంపకంలో వాడుతున్నారు. చేపలకు చికెన్ వ్యర్థాలు వేస్తే... అనారోగ్య సమస్యలు వస్తాయి. స్వార్థంతో కాకుండా అందరం భావితరాల కోసం బతకాలి. రాయలసీమలో హార్టికల్చర్ బాగా అభివృద్ధి చెందుతోంది. చెత్త నుంచి కూడా సంపద సృష్టించే మార్గాలు ఉన్నాయి. వరి వ్యర్థాల నుంచి కూడా బయో ఫ్యూయల్ తయారు చేసే అవకాశం ఉంది. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రయత్నాలను గతంలోనే ప్రారంభించాం. తెదేపా ప్రారంభించిన ప్రయత్నాలను గత వైకాపా ప్రభుత్వం మధ్యలోనే నిలిపివేసింది. అని చంద్రబాబు అన్నారు.

**రీసైక్లింగ్ అంశంలో శాఖల మధ్య సమన్వయం అవసరం**



రీసైక్లింగ్‌పై ప్రత్యేక పాలసీ తీసుకురావాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. జూన్ 05వ తేదీ.. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం. ఈ సందర్భంగా వారు మొక్కలను నాటారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రీసైక్లింగ్ అంశంలో శాఖల మధ్య సమన్వయం అవసరమని పేర్కొన్నారు. రాజధాని అమరావతిలో పచ్చదనం పెంచేందుకు ప్రధాని నరేంద్రమోడీ చేసిన సూచనలు సైతం పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మియావాకీ గార్డెన్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలంటూ దిశానిర్దేశం చేశారు. మలేషియా, సింగపూర్, సౌత్ కొరియా, జపాన్, అమెరికాలో మియావాకీ విధానాలపై దృష్టి సారించాలని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. పంచాయతీ రాజ్, పట్టణాభివృద్ధి, కాలుష్య నియంత్రణ మండలి తదితర శాఖల సమన్వయంతో ప్రతీ 15 రోజులకోసారి రీసైక్లింగ్ విధానంపై తనకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సైక్లింగ్‌పై మూడు ప్రాంతాల్లో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసి.. మొబైల్ వాహనం ద్వారా కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై కాలుష్య నియంత్రణ మండలి ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణతోపాటు పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. మరోవైపు రాజధాని అమరావతిని కూటమి ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఆ క్రమంలో ఆ ప్రాంతలో 30 శాతం బ్లూ అండ్ గ్రీన్ ఉండేలా నిర్మాణాలను ప్రభుత్వం చేపడుతోంది. భవిష్యత్తులో కనీసం 2 నుంచి 3 డిగ్రీల ఉష్ణోగ్రతలు తక్కువ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటుంది. ఇంకా చెప్పాలంటే.. సింగపూర్, జపాన్‌తో సంప్రదించి అక్కడ ప్లాంటేషన్ ఎలా ఉందో.. అదే తరహాలో ఇక్కడ సైతం ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

# మేం పర్యటించిన ప్రతి దేశంలో భారత్ వాదనకు మంచి స్పందన వచ్చింది

ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న కఠిన వైఖరిని, ‘ఆపరేషన్ సిందూర్’ చేపట్టడానికి గల కారణాలను అంతర్జాతీయ సమాజానికి వివరించినట్లు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. గురువారం ఢిల్లీలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, భారత ప్రతినిధి బృందం ఇటీవల నాలుగు దేశాల్లో పర్యటించిందని చెప్పారు. ఈ పర్యటనలో భాగంగా తాము ఖతార్, దక్షిణాఫ్రికా, ఇథియోపియా, ఈజిప్ట్ దేశాల్లో పర్యటించామని, ఆయా దేశాల ప్రతినిధులతో చర్చలు జరిపామని వివరించారు.

“ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి దారితీసిన పరిస్థితులు, దాని లక్ష్యాలను ఈ పర్యటనలో వివరించాం. ఏప్రిల్ 22న జరిగిన ఓ ఘటనలో 26 మంది మరణించిన తర్వాత, దాదాపు 15 రోజులకు పైగా పాకిస్థాన్ ఉగ్రసంస్థలపై చర్యలు తీసుకుంటుందని భారత్ వేచి చూసింది. వారి నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతోనే భారత్ ఈ ఆపరేషన్ ప్రారంభించాల్సి వచ్చింది” అని ఎంపీ లావు తెలిపారు. కేవలం ఉగ్రవాద స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని ఈ ఆపరేషన్ నిర్వహించామని, సైనిక స్థావరాలపై గానీ, సాధారణ పౌరులపై గానీ దాడులు చేయలేదని స్పష్టం చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ నాలుగు దేశాల పర్యటనలో మాజీ ప్రధానులు, ప్రస్తుత ఉప ప్రధానులు, పార్లమెంట్ స్పీకర్‌లు, ప్రతిపక్ష నాయకులు, మేధావులు, స్థానిక మీడియా ప్రతినిధులు, ప్రవాస భారతీయులు, భారతీయ వ్యాపారవేత్తలతో సహా అనేకమందిని కలిసినట్లు శ్రీకృష్ణదేవరాయలు చెప్పారు. “ప్రతిచోటా భారత్ వాదనకు మంచి స్పందన లభించింది. ఉగ్రవాదం విషయంలో పాకిస్థాన్ పాత్ర గురించి ప్రత్యేకంగా



చెప్పాల్సిన అవసరం లేదని అన్ని దేశాలూ అంగీకరించాయి. ప్రపంచంలో ఎక్కడ ఉగ్రదాడి జరిగినా దాని మూలాలు పాకిస్థాన్‌లో ఉంటున్నాయనేది వాస్తవం” అని ఆయన అన్నారు.

భారత్ ఎల్లప్పుడూ శాంతినే కోరుకుంటుందని, మహాత్మా గాంధీ పుట్టిన గడ్డపై ఇతర దేశాలపై దాడులకు పాల్పడటం గానీ, అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడం గానీ తమ విధానం కాదని ఎంపీ స్పష్టం చేశారు. “అయితే, ఈసారి మాత్రం ఉగ్రవాద స్థావరాలను నిర్మూలించక తప్పలేదు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దేశాన్ని, తాము కూడా ఉగ్రవాద బాధితులమేనని చెప్పుకునే దేశాన్ని వేర్వేరుగా చూడబోమని ప్రపంచ దేశాలకు స్పష్టం చేశాం. మీరు కూడా అలాగే చూడవద్దని ఆయా దేశాలను కోరాం” అని ఆయన వివరించారు. పాకిస్థాన్ అణ్వస్త్రాల పేరుతో బ్లాక్ మెయిల్ చేయడానికి ప్రయత్నిస్తే, దానికి భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ తలొగ్గదని ప్రపంచ దేశాలకు తెలియజేశామని ఎంపీ లావు అన్నారు. ఉగ్రవాదాన్ని నిర్వచించాలని 1996లోనే ఐక్యరాజ్యసమితిలో భారత్ ప్రతిపాదించిందని గుర్తుచేశారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న వారిని కఠినంగా శిక్షించేందుకు అందరం కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చినప్పుడు, తాము కలిసిన అన్ని దేశాల నుంచి సానుకూల స్పందన వచ్చిందని తెలిపారు.

ఉగ్రవాద సంస్థలకు నిధులు అందకుండా కట్టడి చేసేందుకు, పాకిస్థాన్‌ను మరోసారి ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) గ్రే లిస్టులో చేర్చాలని తాము డిమాండ్ చేసినట్లు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. “2018 నుంచి 2022 వరకు పాకిస్థాన్ ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులో ఉంది. ఇప్పుడు మళ్ళీ ఆ దేశాన్ని గ్రే లిస్టులో చేర్చడం ద్వారా ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ వంటి సంస్థల నుంచి వచ్చే నిధులు కేవలం అభివృద్ధి కార్యక్రమాలకే ఉపయోగపడతాయి. ఉగ్రవాద సంస్థలకు చేరకుండా నిరోధించవచ్చు” అని ఆయన అన్నారు. భారత్ తీసుకున్న ఈ వైఖరికి, చేపట్టిన చర్యలకు అన్ని దేశాలు పూర్తి మద్దతు ప్రకటించాయని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తాం

**అమరావతి:** కోటి మొక్కలు నాటి.. వాటిని సంరక్షించడమే తమ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అడవిలో కార్చిచుల నివారణకు, పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తానని అన్నారు. మానవ జీవితంలో ప్రకృతికి ఎంతో ప్రాధాన్యం ఉందని తెలిపారు. ఒకప్పుడు ఇంటి చిరునామాకు మొక్కలు, చెట్లు ఆనవాళుగా ఉన్నాయని వెల్లడించారు. ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవు కానీ, ప్రకృతిని ప్రేమించే వ్యక్తి మనకు సీఎంగా ఉన్నారని ఉద్ఘాటించారు పవన్ కల్యాణ్. పర్యావరణ పరిరక్షణ కోసం చిత్తశుద్ధితో కృషి చేద్దామని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం అనంతవరంలోని ఏడీసీఎల్ పార్క్‌లో వనమహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్, మంత్రులు, హాజరయ్యారు. అనంతవరం పార్క్ సమీపంలో రాగి, వేప మొక్కలను చంద్రబాబు, పవన్‌కల్యాణ్ నాటారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కోటి మొక్కలు నాటాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారాయణ, కందుల దుర్గేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రమాణం చేశారు.

## లోకేష్ బంధువని సీఐ పొగరు, తలబిరుసుతో మాట్లాడారు’



తాడేపల్లి: వైఎస్సార్‌సీపీ వెన్నుపోటు దినం కార్యక్రమానికి జనం నుంచి అద్భుతమైన స్పందన లభించిందన్నారు మాజీ మంత్రి అంబటి రాంబాబు. వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు యత్నించినా, దాన్ని అధిగమించి ప్రజలు సక్సెస్ చేశారనే విషయం కూటమి ప్రభుత్వం గ్రహించాలన్నారు. ఈరోజు(గురువారం) తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడిన అంబటి.. ఇప్పటికైనా చంద్రబాబు పాలన గురించి ఆలోచించాలని హితవు పలికారు. ‘ కూటమి ప్రభుత్వం ఏడాది పాలన మోసపూరితంగా ఉందని వైసీపీ వెన్నుపోటు దినం నిర్వహించాం.వైఎస్సార్‌సీపీ వెన్నుపోటు దినం కార్యక్రమానికి జనంనుంచి అద్భుతమైన స్పందన లభించింది.వెన్నుపోటు దినం కార్యక్రమం అడ్డుకునేందుకు పోలీసులతో ప్రయత్నించారు.ఏడాదిగా వైఎ?స్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై వందలాది తప్పుడు కేసులుపెట్టి వేధించారు. సోషల్ మీడియా యాక్టివిస్టులను జైళ్లకు పంపించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పండగలా నిర్వహించాలని పిలుపునిస్తే పెద్దగా స్పందన రాలేదు.ఇప్పటికైనా కూటమి నేతలు బుద్ధి తెచ్చుకోవాలి. దోచుకునే బ్యాచ్‌కే పండుగ. చంద్రబాబు ఇప్పుడైనా తన పాలన గురించి ఆలోచించాలి .రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండో ఏడాది పూర్తైన సమయంలో వెన్నుపోటు-2 సమయానికి జనం తిరగబడొచ్చు.వెన్నుపోటు దినం కార్యక్రమానికి వెళ్తున్న నన్ను పట్టాభిపురం సీఐ అడ్డుకున్నారు. సీఐకి మంత్రి లోకేష్ సపోర్ట్. బెదిరించి, భయపెట్టాలని చూశారు. అనివార్య పరిస్థితుల్లో ఎదురుతిరగాల్సి వచ్చింది. నేను చేసిన రెండు ఫిర్యాదుల గురించి అడిగితే సీఐ దురుసుగా మాట్లాడారు. లోకేష్ బంధువని సీఐ పొగరు, తలబిరుసుతో మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను. నాపై కేసు నమోదు చేశారు’ అని అంబటి స్పష్టం చేశారు.

## జగన్ ప్రభుత్వంలో డిసీసీబీల్లో భారీగా అవినీతి

-మొదటిపేజీ తరువాయి

మండిపడ్డారు. వారందరిపై విచారణ చేయాలని ఆదేశాలు జారీ చేశామని అన్నారు. తప్పు చేసిన వారు ఎవరైనా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు మంత్రి అచ్చెన్నాయుడు. గురువారం గుంటూరు జిల్లా సహకార బ్యాంకు పర్సన్ ఇన్‌చార్జిగా మక్కెన మల్లికార్జునరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు రైతులకు మేలు చేయాలని సహకార వ్యవస్థ తీసుకొచ్చారని గుర్తు చేశారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు సహకార వ్యవస్థలో జరుగుతున్న అక్రమాలపై చర్చించారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలోని ఐదేళ్లు ఎన్నిక లేదు.. ఆడిట్ లేకపోవడంతో పెద్దఎత్తులో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. సహకార వ్యవస్థను గాడిలో పెట్టాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని తెలిపారు. బ్యాంక్ చైర్మన్‌ను నియమిస్తున్నామని.. త్వరలో సంఘాల సభ్యులను కూడా నియమిస్తామని ప్రకటించారు. గత జగన్ ప్రభుత్వంలో సభ్యత్వ నమోదులోనూ ఇష్టారాజ్యంగా వ్యవహరించారని ధ్వజమెత్తారు మంత్రి అచ్చెన్నాయుడు.

డిసీసీబీల్లో అక్రమాలకు చెక్ పెట్టేలా సంఘాలను కంప్యూటరీకరణ చేశామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఇప్పటికే 98 శాతం కంప్యూటరీకరణ పూర్తి చేశామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. జూన్‌కు సంబంధించిన ఆన్‌లైన్ లావాదేవీలపై విచారణ చేయాలని ఆదేశించామని చెప్పారు. రైతులకు ఖరీఫ్‌లో రుణాలు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. కౌలు రైతులకు నూరు శాతం రుణాలు ఇస్తామని మాటిచ్చారు. డీసీసీబీకి ఉన్న చెడ్డ పేరు తొలగిపోయేలా రైతులకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. నల్లబర్లి పొగాకుపై సీఎం చంద్రబాబు సమీక్షించారని అన్నారు. గత ఏడాది కంటే మూడు రెట్లు అధికంగా దిగుమతి వచ్చిందని చెప్పారు. రైతులు నల్లబర్లి పొగాకుని భవిష్యత్తులో వేయొద్దని కంపెనీలు కోరుతున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## నెక్స్ ఎవరు

-మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే ఈ కుంభకోణంలో సూత్రధారిగా పరిగణిస్తున్న రాజ్ కసిరెడ్డి, ఆయన అనుచరుడు అరెస్టయ్యారు. అటు తరువాత వైసిపి హయాంలో ముఖ్యమంత్రి కార్యాలయ అధికారిగా పనిచేసిన ధనుంజయ రెడ్డి, జగన్ ఓ ఎస్ డి కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, భారతి సిమెంట్స్ డైరెక్టర్ గోవిందప్ప బాలాజీ కూడా అరెస్టు కాబడ్డారు. ఇంకోవైపు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి సుప్రీంకోర్టుకు వెళ్లి అరెస్టు కాకుండా తాత్కాలికంగా ఉపశమనం పొందారు. అయితే జూన్లో మద్యం కుంభకోణానికి ఎండ్ కార్డు పడుతుందని.. కీలక నేతతో పాటు ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి అరెస్ట్ కావడం ఖాయమని ప్రచారం జరుగుతోంది.అయితే నెల్లూరు జిల్లాలమైనింగ్ అక్రమాలకు సంబంధించి కాకాని గోవర్ధన్ రెడ్డి అరెస్టయ్యారు. అయితే ఆయన చాలా రోజులపాటు అజ్ఞాతంలో ఉండేవారు. న్యాయస్థానాల్లో ముందస్తు బెయిల్ దక్కకపోవడంతో ఆయన ఇతర రాష్ట్రాల్లో గడిపే వారన్న ప్రచారం ఉంది. ఈ తరుణంలో కేరళలో ఉన్న గోవర్ధన్ రెడ్డిని ఏపీ పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఇంకోవైపు మాజీ మంత్రి కొడాలి నాని కి లుక్ అవుట్ నోటీసులు జారీ అయ్యాయి. విదేశాలకు పారిపోకుండా అన్ని ఎయిర్పోర్టులకు, పోర్టులకు కేంద్ర హోం శాఖ లుక్ అవుట్ నోటీసులు జారీచేసింది. ఆయన అరెస్టు ఖాయమని ప్రచారం జరుగుతోంది. పల్నాడు జిల్లాలో జంట హత్యలకు సంబంధించి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి సోదరుల హస్తం ఉందని పోలీసులు అనుమానిస్తూ కేసు నమోదు చేశారు. వారి అరెస్టు ఖాయమని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. మరోవైపు బియ్యం మాఫియాకు సంబంధించిన కేసులో మాజీమంత్రి పేర్ని నాని చుట్టూ కూడా పుచ్చు బిగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.అయితే ఈ అరెస్టులు, కేసుల నమోదు విషయంలో కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా ముందుకు వెళుతున్నట్లు తెలుస్తోంది.

# సంపాదకీయం

## స్వదేశీ నినాదం దేని కోసం?


"ఆత్మశుద్ధి లేని యాచారమదియేల? భాండశుద్ధి లేని పాకమేల? చిత్తశుద్ధి లేని శివపూజ లేలరా? విశ్వదాభిరామ వినురవేమ". ఏనాడో వేమన చెప్పిన ఈ పద్య తాత్పర్యాన్ని పెడచెవిన పెట్టడమే కాదు, "ఆచరించనిదే ఆడంబర మదియేల, అనుసరిం చనిదే యట్టి ప్రచార మదియేల" అని చెప్పించుకునే స్థితిలో నేతల ప్రవర్తనలున్నవి. ఆపరేషన్ సింధూర్ అనంతరం ఇప్పుడు స్వదేశీ వస్తువుల వినియోగంపై నేతల పెద్దపెద్ద ప్రగల్భాల ప్రసంగాలు వినిపిస్తు న్నాయి. పాపం ఈ ప్రసంగాలు నిజమనుకుని సాధారణ ప్రజానీకం సోషల్ మీడియా ఆయుధాలతో విషప్రచారానికి గురవుతున్నారు. ఈ స్వదేశీ నినాదం వినిపించే నాయకులను అడగవలసిన అనేక ప్రశ్నలు ఉన్నవి. మొట్టమొదటిది, విదేశీ వస్తువులని మన దేశంలోకి ఆహ్వానిస్తున్నది ఎవరు? విదేశీ వస్తువులు మాకు కావాలి అని ఎక్కడైనా పోరాటాలు లేదా అభ్యర్ధనలు ప్రజలనుండి జరిగాయా? వస్తు సేవలను వినియోగిస్తున్న వారందరూ స్వదేశానివి వద్దు విదేశీవి మాత్రమే కావాలని ఎక్కడైనా పట్టు బట్టారా? ఇట్లాంటి మౌలిక అంశాలను వదిలిపెట్టి "విదేశీ వస్తువులను బహిష్కరించండి, చివరికి చిన్న చిన్న వినాయకుల విగ్రహాలను కూడా విదేశాల్లో తయారు చేయబడిన వాటిని వినియోగిస్తున్నారు" అంటూ ప్రజలను ముద్దాయిలను చేసే ప్రసంగాలు అర్ధరహితమైనవి. చిన్న చిన్న వినాయక విగ్రహాలు కాదు 3300 కోట్ల రూపాయల ప్రాజెక్ట్‌గా చెప్పబడుతున్న సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహాన్ని తయారు చేసింది కూడా విదేశీ సంస్థలేనన్న విషయం ప్రజలకు తెలియదనుకుంటే ఎలా? స్వదేశీ నినాదం కేవలం రాజకీయ లబ్ధి కోసం, ఓట్లు దండుకోవడం కోసం లేదా చైనాను పరోక్షంగా విమర్శించడం కోసం చేసే కుటిల ప్రయత్నాలే తప్ప చిత్తశుద్ధి ఎక్కడా లేదు. నూతన ఆర్థిక విధానాలకు బార్లా తలుపులు తెరిచి, విదేశీ సంస్థలు తమ ఇష్టానుసారం తమ వస్తువులను ప్రపంచ మంతా అమ్ముకోవచ్చని, భారతదేశం అందరికీ ఆహ్వానం పలుకుతున్నదని చెప్పినది ప్రభుత్వాలా లేక ప్రజలా? ఇప్పటికి కూడా ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ (ఎఫ్‌డీఐ)దకి అర్రులు చాస్తూ ఆహ్వానిస్తున్నది ప్రజలా, ప్రభుత్వాలా? భారతదేశంలో తయారైన సి విటమిన్ ట్యాబ్లెట్లు కూడా అమెరికా హెచ్చరిస్తే ఇక్కడ అవసరాలను ఏమాత్రం అంచనా వేయకుండా అమెరికాకు ఎగుమతి చేసింది ప్రభుత్వాలా, ప్రజలా? ఈరోజు విదేశీ నిల్వలు దేశాల ఆర్థిక పటిష్టతకు ఆనవాళ్లుగా మారిపోయాయి. ఈవిదేశీ నిల్వల కోసం ఆరాటపడుతున్నది ప్రజలా ప్రభుత్వాలా? "డిపార్ట్మెంట్ అఫ్ కామర్స్" అనుమతిలేనిదే విదేశీ వస్తువుల దిగుమతి జరుగుతుందా? "డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్" వారి అనుమతి లేనిదే విదేశీ వస్తువుల దిగుమతిపై నియమ నిబంధనలు రూపొందించ పడుతున్నాయా? వాటి నాణ్యతను అవసరాన్ని ధ్రువీకరిస్తున్నది ఈ డీజీఎఫ్‌టీ కదా? మారిన పరిస్థితుల్లో ఆన్‌లైన్ వ్యాపారాలు పెరగడం వల్ల "అంతర్జాతీయ ఆన్‌లైన్ సప్లింగ్ స్టోర్స్"ని ఏర్పాటు చేసింది భారతదేశ ప్రభుత్వమా లేక ప్రజలా? ఇలాంటి వ్యాపార అభివృద్ధి కోసం "ఇండియా ట్రేడ్ ప్రమోషన్ ఆర్గనైజేషన్" స్థాపించింది మన ప్రభుత్వం కాదా! దీనికోసం "ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్" అనే సంస్థను ఏర్పాటుచేసింది మన ప్రభుత్వమేగా! వీటన్నిటినీ మించి కస్టమ్స్ డిపార్ట్మెంట్ ప్రభుత్వానికి రావాల్సిన నిధుల కోసం ఎక్స్‌పోర్ట్స్ అండ్ ఇంపోర్ట్స్ వ్యవహారాలను చక్కబెట్టడం లేదా? ప్రభుత్వాలు అంతర్జాతీయ ప్రమాణాలను పాటించాల్సిన దుస్థితి ఏర్పడింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తమ దేశానికి ఎవరైనా, ఏవైనా వస్తువులను పంపించాలంటే అనేక షరతులు విధిస్తూ, టారిఫ్ పెంచుతూ గెంతులు వేస్తున్నాడు. వాటిని కాదనలేని స్థితిలో చాలా దేశాలతో పాటు భారత్ కూడా ఉన్నది. అనేక వస్తువులను దిగుమతి చేసుకోనిదే పూట గడిచే పరిస్థితి లేని పరస్పర ఆధారిత ఆర్థిక వ్యవస్థలుగా దేశాల పరిస్థితి ఉన్నది. భారత దేశంనుంచి అనేక వస్తువుల మరియు సేవల ఎగుమతి మనం అనుమతించే దిగుమతులపై ఆధారపడి ఉన్నది. చమురు దిగుమతి చేసుకోనిదే దీపం వెలిగే పరిస్థితి లేదు. అది విదేశీ వస్తు కదా అని నిషేదించగలంమా? మేక్ ఇన్ ఇండియా పేరు మీద భారత వాయుసేనకు,మిలిటరీకి ఉపయోగపడే యుద్ధ సామాగ్రిని పదేళ్లలో మనం పెంచుకోవాలని పూనిన ప్రతిజ్ఞలన్నీ ఏమైనట్లు? తాజాగా కూడా రఫేల్ యుద్ధ విమానాల కోసం ఫ్రాన్సుకి దరఖాస్తు పెట్టుకోవాల్సి వచ్చింది? ఇలా చేయమని ప్రజలెవరైనా కోరుతున్నారా? పాలనుండి మొదలు బీఫ్ వరకు, గోధుమల నుండి మొదలు కాటన్ వరకు, పువ్వుల నుండి మొదలు చేపల వరకు అనేక ఆహారపదార్థాలను ఎగుమతి చేస్తున్నాం. అదే సందర్భంలో వ్యవసాయోత్పత్తులను ఉండి మొదలు కర్మాగారాలకు అవసరమయ్యే పారిశ్రామిక ఉత్పత్తులను దిగుమతి చేసు కోవాల్సిన పరిస్థితి కూడా ఉన్నది. సాంకేతికత పెరిగిన తర్వాత చేతివృత్తులు దాదాపు కనుమరుగైపోయాయి. ప్రతీ పనిముట్టు యాంత్రీకరణ ద్వారా తయారవుతుంది.ఆపిల్ కంపెనీ భారతదేశంలో తమ యూనిట్‌ను నెలకొల్పి ఐఫోన్‌లు తయారు చేస్తామని ముందుకు వస్తుంటే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బాహాటంగా వ్యతిరేకిస్తూ ఆపిల్ కంపెనీ యాజమాన్యాన్ని బెదిరిస్తున్నాడు. దీనిపై ఇక్కడి అధికారులు ఏ మాత్రం స్పందించక పోవడం దేనికి సంకేతం? అనేక కంపెనీలకు చైనా అమెరికాలు స్థావరంగా ఉన్నవి. అక్కడ పనిచేస్తున్న సాంకేతిక నిపుణులలో అత్యధిక శాతం భారత సంతతియే. మరి అలాంటి నైపుణ్యం గల భారతీయులను ఇక్కడ వినియోగించడానికి తీసుకుంటున్న చర్యలు శూన్యం! ఇక్కడి మేధో సంపత్తి మొత్తం వలసెళ్తూనే ఉన్నది. విద్యా విధానాన్ని సరిదిద్దుకుని, అంతర్జాతీయ విద్యాసంస్థలను ఏర్పాటుచేసి, వృత్తివిద్యాకోర్సులను విపరీతంగా అమలు పరిచి, సహజసంపదను వినిమయ రూపంలోకి మార్చే ప్రయత్నాలు చేయనప్పుడు దేశ ప్రజలకు కావాల్సిన వస్తువులన్నీ ఈ దేశంలోనే తయారయ్యే అవకాశం ఎక్కడుంది! విచిత్రమేమంటే స్వదేశీ నినాదాన్ని సభా వేదికల ద్వారా వినిపించే నాయకులు వినియోగించే కార్ల నుండి కళ్లద్దాలవరకు విదేశాల్లో తయారైతే తప్ప దిక్కులేదు. స్వదేశీ నినాదం భారత ప్రజలను బాగా ఆకర్షిస్తుంది. దీనికి కారణమేమంటే స్వాతంత్రోద్యమంలో పాటించిన ఈ స్వదేశీ నినాదం బాగా సఫలమైంది. అనేక సినిమాలు విదేశీ వస్తు బహిష్కరణ స్వాతంత్రోద్య మకారులు ఏ విధంగా పాటించారో చూపించి భావోద్వేగాలను తట్టిలేపారు. ఈ స్వదేశీ నినాదానికి సంబంధించిన చరిత్రను ఒకసారి గమనిస్తే 1905లోనే ఈ స్వదేశీ నినాదం బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా ఉవ్వెత్తున ఎగసిపడింది. ఆ తర్వాత బ్రిటిష్ అణచివేతకు, మొదటి ప్రపంచ యుద్ధ ప్రభావానికి అది సద్దుమణిగింది. 1922లో మహాత్మాగాంధీ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న సహాయ నిరాకరణ ఉద్యమంలో భాగంగా మళ్లీ ఈ స్వదేశీ నినాదం బహు ప్రాచుర్యంలోకి వచ్చి, విదేశీ వస్తువులన్నింటినీ బహిష్కరించాలని పిలుపునే భారత ప్రజలందరూ పాటించారు. ముఖ్యంగా బ్రిటిష్ వారి నుండి దిగుమతి అయ్యే వస్త్రాలు, లిక్కర్, ఉప్పు వంటివాటిని పూర్తిగా వ్యతిరేకించారు. ఉప్పు తయారీ కోసం ఉప్పు సత్యాగ్రహం అనే పెద్ద ఉద్యమాన్నే గాంధీజీ ఆధ్వర్యంలో చేపట్టాల్సి వచ్చింది. ఆర్థిక స్వయం సమృద్ధి సాధిస్తే దేశం దానంతటదే రాజకీయ స్వేచ్ఛ సాధించే అవకాశం ఉన్నదని నాటి స్వాతంత్ర్య సమరయోధులు భావించి, దానికోసం స్వదేశీ నినాదాన్ని దేశ ప్రాచుర్యంలోకి తీసుకొచ్చారు. స్వదేశంలో అన్ని సమకూరాలంటే యువతకి ప్రత్యామ్నాయ ఉపాధి వృత్తివిద్యా కోర్సుల ద్వారా అందించాలని అప్పటి బ్రిటిష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పుడు ఇంజనీరింగ్ తప్ప ఇతర ఒకేషనల్ కోర్సులు ఏవి ప్రత్యామ్నాయంగా అందుబాటులో లేవు. ప్రభుత్వాలు ఆ వైపు దృష్టి పెట్టడమే లేదు. స్వాతంత్ర్యానంతరం కూడా స్వదేశీ నినాదాన్ని విడిచిపెట్టలేదు. జవహర్‌లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో విదేశీ కంపెనీలన్నింటినీ విలీనం చేసి స్వదేశీ సంస్థలుగా ఏర్పాటు చేశారు. ఇనుము, ఉక్కు కర్మాగారాలు, చమురుశుద్ధి కర్మాగారాలు స్థాపించుకోకపోతే మనుగడ అసాధ్యమని భావించి, బ్రిటన్, రష్యా, వెస్ట్ జర్మనీ వంటి దేశాల సహకారంతో మన దేశంలో స్థాపించారు, గనుకనే ఇప్పుడు ఉక్కును ఎగుమతి చేసే దేశాల్లో భారత్ అగ్రగామిగా ఉంది. "మంగళ్ యాన్ మిషన్" సక్సెస్ ఫుల్‌గా ప్రయోగిస్తున్న నేటి భారత్ 1962 నాటి స్వదేశీ విధానంలో నిర్ణయమేనని మర్చిపోకూడదు. దీన్ని బట్టి అర్థమవుతున్నదేమంటే పాలకులు విదేశీ వస్తువులను బహిష్కరించమని ఇవ్వాల్సింది నినాదాలు కాదు, స్వదేశంలో వస్తుత్పత్తులు తయారయ్యే పరిస్థితులు ఏర్పరచాలి, ప్రోత్సహించాలి. తద్వారా విదేశీ వస్తువులు తమంతటవే దిగుమతి కావడం ఆగిపోతాయి. అనేక దేశాలు అంతర్జాతీయ మార్కెట్‌లో ఉన్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని తమ దేశంలోని నైపుణ్యాలను వివిధ రూపాల్లో వినియోగించుకుంటూ యువతకు ప్రోత్సాహకాన్ని ఇవ్వడం వలన అత్యంత చౌకగా మరింత నాణ్యత కలిగిన వస్తువులను తయారు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నారు.

# హైందవ సామ్రాజ్య నిర్మాత శివాజీ



పుణ్యభూమి అయిన భారతావనిలో అనేకానేక దేశ భక్తులు తమ జీవితమే ధర్మంగా, ధర్మ ప్రతిష్టాపనే లక్ష్యంగా, కర్తవ్య పరాయణత్వమే ధ్యేయంగా జీవించి ధన్యులైనారు. వారిలో నిత్య స్మరణీయుడు శివాజీ. శాలివాహన శకం 1596 ఆనంద నామ సంవత్సరం జ్యేష్ఠ శుక్ల త్రయోదశి శనివారం సూర్యోదయాత్ పూర్వం మూడు ఘడియల ముహూర్తాన 1674 జూన్ 6న, చత్రపతి శివాజీ సింహాసనాన్ని అధిష్టించాడు. తద్వారా తొలి స్వరాజ్య సంస్థాపకుడైనాడు. అందుకే జ్యేష్ఠ శుక్ల త్రయోదశిని "హిందూ సామ్రాజ్య దినం"గా జరుపు కుంటారు. నేలకొరిగిన హిందూ ధ్వజాన్ని, మళ్లీ ఉత్తుంగ శిఖరాలలో ఎగురవేసి, మృతప్రాయమై ఉన్న హిందుత్వంలో అమృతాన్ని నింపి, ప్రాణప్రతిష్ట చేసిన మహనీయుడు శివాజీ. అతి సామాన్య బాల్యం, సాహసోపేత యవ్వనం, ప్రదర్శిత ధైర్యం, రాజనీతిజ్ఞత, చతురత, హిందువులలో మేల్కొల్పిన ఆ పూర్ణ దేశభక్తి అజరామరాలు. మహారాష్ట్ర ప్రాంతంలో, యాదవులు స్థాపించిన హిందూ సామ్రాజ్యం, 1307 మార్చి 24 తో ఢిల్లీ సుల్తాను ఖిల్జీ ద్వారా నాశనము చేయబడగా, 350 ఏళ్ళ వరకు మరియొక ఒక హిందూ సామ్రాజ్యమే లేకుండెను. ఔరంగాబాద్ సమీపాన వేరూడ్ గ్రామానికి చెందిన మాలోజీ రావు అహ్మద్ నగర్ సుల్తాన్ నిజాం షాహీ కొలువులో ఉద్యోగియై, శక్తియుక్తులతో పూనా జాగీరును సంపాదించాడు. మొగలులతో యుద్ధం చేస్తూ 1605 లో మరణించాడు. అప్పటికి మాలోజి రావుకు 5ఏళ్ల శహాజి, 3 ఏళ్ల అరిఫ్ జీ కుమారులు ఉండిరి. మాలోజీ తమ్ముడగు విటోజీ వద్ద పెరగగా, నాటి నిజాం షాహీ కొలువులోని సర్దార్ లఖుజీ రావు కూతురు జిజియాబాయితో శహాజీ వివాహం జరిగింది. చిన్నతనంలోనే అత్త వారి ఇంటికి వచ్చిన జియాకు దేశ పరిస్థితులపై పూర్తి అవగాహన కలిగింది. గోవధలు, దేవాలయాలు విగ్రహాల ధ్వంసాలు, ఆస్తుల దోపిడీలు, ఇళ్ల దహనాలు చూశాక ఆమెలో జుగుప్స రేగింది. బాల్యముననే రామాయణ, భారతాది గ్రంథాల పఠనం మూలంగా, విదేశీ పాలన నుండి విముక్తి కలిగి, రామరాజ్య స్థాపన కావాలనే కోరిక ప్రబలమైన నిలిచింది. జిజియాబాయి తండ్రి లఖుజీ రావు కు ముగ్గురు కుమారులు కాగా, వారి పలుకుబడులు నిజాం షాహికి కన్నెర్ర గావించగా, తన రాజధాని యగు దౌలతాబాద్ కు, ఆయన కుమారులను పథకం ప్రకారం పిలిపించి, నలుగురిని 1629 జూలై 25 ఆషాడ పౌర్ణమి నాడు హత్య గావించాడు. శహాజీ మొగలుల వద్ద పనిచేస్తున్న సమయాన, 1630 ఫిబ్రవరి 19వ తేదీన, "భావి హైందవసామ్రాజ్య నిర్మాత" అయిన శివాజీ జన్మించాడు. శహాజీ తన జాగీరు పాలనా నిర్వహణకై, పండితుడు, పాలనాదక్షుడు "దాదాజీ కొండదేవ్" అనే బ్రాహ్మణుని నియమించుకోగా, జిజియాబాయి, కుమారునితో సహా ఆయన పర్యవేక్షణలో ఉండిరి. దాదాజీ కొండదేవ్, శివాజీకి వయసుకు తగ్గ విద్యలు, చక్కని శిక్షణనిచ్చి, పదవ ఏట వివాహం కూడా చేశాడు. వివాహానికి రాలేని తండ్రిని కలవడానికి బెంగళూరు వెళ్ళిన శివాజీకి, తండ్రి బీజాపూర్ ను చూపించగా, తురుష్కుల వల్ల ఉజ్వలమైన విజయనగర సామ్రాజ్యం విధ్వంసం, ఫలితంగా కొల్లగొట్ట బడిన ధనముతో వారు ఆనందంతో తులతూగే సంఘటనలు, హృదయంలో ప్రతిష్ఠితాలైనాయి. శివాజీ స్వాతంత్ర్య భావాలను గ్రహించిన శహాజీ, తన కుమారుని పూనాకు పంపుతూ, శాం రావు రాంఘెకర్ అనే అనుభవజ్ఞుని పీష్వా గా నియమించాడు. దేశభక్తి ఉగ్గుపాలతోనే రంగరించుకున్న శివాజీకి, తల్లి శిక్షణ లోనే రామరాజ్యం వంటి హైందవ సామ్రాజ్యము నిర్మాణం చేయాలని కోరిక స్థిరపడింది. శివాజీ జాగీరు లో రాంఝూ గ్రామపు పటేలు, ఒక స్త్రీని బలత్కారం చేయగా, శివాజీ 1645 జనవరి 28న పటేల్ ను బంధించ, వధించి, కాళ్లు చేతులు నరికించి శిక్షించాడు. అలా క్రమంగా ప్రజల అభిమాన పాత్రుడయ్యాడు. కాశ్మీరం నుండి కావేరి వరకు మధ్యనున్న చాందా గోండు వనం వదిలి, మిగిలిన దేశమంతా తురుష్కుల ఆధీనంలో ఉండెను. దేవగిరి, విజయనగరం రాజ్యాలు స్థాపించాక, రెండుసార్లు శహాజీ చేసిన ప్రయత్నాలు విఫలం కాగా, శివాజీ మిత్రులందరితో భవిష్యత్ సామ్రాజ్య నిర్మాణం కోసం పాటుపడిన దేవాలయం, కొండ గుహ, కీకారణ్యం, ఇసుక తిన్నె లాంటి ప్రదేశాలలో చర్చోప చర్చలు జరిపేవాడు. మొదట బీజాపూర్ సుల్తాన్ చే నిర్లక్ష్యం కాబడిన "కాన" లోయలోని "తోరణ దుర్గాన్ని" జయించి, హిందూ సామ్రాజ్య నిర్మాణానికి తోరణం కట్టాడు. అందు లభించిన నిధితో, తోరణ దుర్గానికి ఎదురుగా ఉన్న "మురుంబ దేవ" గిరి పై, కొత్త కోటను నిర్మించి "రాజ్ గఢ్" అని పేరు పెట్టాడు. తర్వాత "కువారి" కోటను వశం చేసుకున్నాడు. ఇవన్నీ పదహారేళ్ళ ముక్కు పచ్చలారని ప్రాయంలో శివాజీ చేసిన గొప్ప పనులు. తర్వాత "కొండనా కోట"ను తన స్వరాజ్యంలో కలుపు కున్నాడు. "శివరళ", "సుభాను మంగళి" దుర్గాలను వశపరచు కున్నాడు. ఇంతలో 1648 జూలై 25న శహాజీ, వజీరు ముస్తఫా, బాజీ ఘోర్పడెలు సైన్యంతో శహాజీ బంధించాడు. బీజాపూర్ సుల్తాన్ ను శరణు వేయడమా? తండ్రి ప్రాణమా? స్వరాజ్యమా? అనే ప్రశ్నలకు తల్లి జిజియాబాయి, తన మాంగల్యం కన్నా దేశభక్తిని ప్రోత్సహించి సమాధానం లభింప జేసింది. పురంధర కోటలో ఉన్న శివాజీ, కొద్ది సైన్యానికి ఫతేఖాను సైన్యానికి భీకర యుద్ధం జరగగా, శివాజీకే విజయం చేకూరి, చివరకు 1648 ఆగస్టు 8న ఫతేఖాను ఓడింప బడ్డాడు. పురంధర దుర్గంలో ఫతేఖాను, బెంగళూరులో ఫరాదఖాన్ ఓటమి పాలు కాగా, బీజాపూర్ లో శహాజీ కూడా 1649 మే 16న జేష్ఠ లేక పౌర్ణమి నాడు బంధ విముక్తుడైనాడు. 1654 మే 23న బీజాపూర్ సుల్తాన్ మహారాజ్ పంత్ మరణించగా, ఆయన నలుగురు కుమారుల తగవుల కారణంగా, శివాజీ వారిని బంధించి ఉచిత పదవులు కట్టబెట్టి, నేతాజీ పాల్కర్ అనే సర్దార్ ను అధికారిగా నియమించాడు. కృష్ణానది సమీప టావలి అధిపతి దౌలత్ రావు మృతి చెందగా, ఆయనకు సంతానం లేక పోగా, ఆయన భార్య దత్త పుత్రునిగా యశ్వంత రావు కు పదవిని ఇచ్చాడు. ఆయన శివాజీ అధికారానికి ఇష్టపడని కారణాన, 1656 లో యుద్ధంలో ఓడించి స్వరాజ్యంలో కలుపు కున్నాడు. దీనిలో అంతర్భాగంగా కొండ ప్రాంతమైన "రాయగిరి" కోట నే కొన్నాళ్ళకు శివాజీ రాజధానిగా "రాయగడ దుర్గం"గా ఏర్పడింది. 1956 నవంబర్ 2న బీజాపూర్ సుల్తాన్ ఆదిల్ షా చనిపోగా, మొగలు సామ్రాజ్య దక్షిణ సుబేదార్ ఐన, ఔరంగజేబు అనుమతిని పొంది, 1957 ఏప్రిల్ 23న రాజ్యంలో కలుపు కున్నాడు. బీజాపూర్ ప్రాంతంనుండి కోండ్వానా, కొంకణ, దండ రాజపురి, భీమండి, కళ్యాణి, మాహు తదితర కోటలను, పోర్చుగీసు వారి నుండి చోళ ప్రాంతాన్ని చేయించాడు. కటావ్, మయని, అష్టి, ఖరాహడ్, సుపే, కొల్హాపూర్, పనాలిఘడ్,ఎగావ్ తదితర కోటలను జయించాడు. ఔరంగజేబు సలహాదారులైన కార తలబ్ ఖాన్, నామదర్ ఖాన్, ఇనాయత్ ఖాన్, షహిస్త ఖాన్, భావ సింహ, జస్వంత్ సింహ తదితరులను ఓడించాడు. అహ్మద్ నగర్, సూరత్ నగరాలను లూటీ చేశాడు. అలా సాగిన శివాజీ జైత్రయాత్ర ఫలితంగా శాలివాహన శక 1596 ఆనంద నామ సంవత్సర జ్యేష్ట శుక్ల త్రయోదశి శనివారం సూర్యోదయాత్పూర్వ మూడు ఘడియల సుముహూర్తాన 1674 జూన్ 6 న సింహాసనాన్ని అధిష్టించాడు. రాజ్యాభిషేక అనంతరం రాజ్యారోహణం జరిగింది. ఆంగ్లేయుల రాయబారి హెన్రీ ఆక్సెండర్ మహారాజుకు ప్రణమిల్లి, 1600 రూపములను కానుకగా సమర్పించాడు. తన రాజ్యానికి అష్ట ప్రధానుల పారశీక నామాలను మార్చి, "సంస్కృత పేర్లు" పెట్టాడు. ప్రభుత్వ యంత్రాంగం సంస్కృతంలోనే సాగాలని రాజ్య వ్యవహార కోశము ను తయారు చేయించాడు. 30 సంవత్సరాలు శివాజీ ఆయన అనుచరులు చూపిన పరాక్రమాలు, కర్తృత్వ శక్తి, త్యాగశీలత, ధ్యేయ నిష్ఠ, హిందువులలో నూతనోత్తేజం నింపి, సార్వభౌమాధికార యుక్త స్వరాజ్యం స్థాపించ బడినది. 50 ఏళ్ల సామ్రాజ్య నిర్మాణ కృషి ఫలితంగా, దేహం పూర్తిగా అలసి పోగా, ఆరోగ్యం క్షీణించి, 1680 ఏప్రిల్ 3న చైత్ర శు క్ల పాడ్యమి నాడు శివాజీ తుది శ్వాస వదిలాడు.

# నీటి పారుదల రంగానికి కెఎల్ రావు ఎనలేని సేవలు



నీటిపారుదల రంగంలో అపర భగీరథుడిగా కీర్తించబడే తెలుగు ప్రజలు గర్వించ దగిన డా. కానూరి లక్ష్మణరావు (జూన్ 6, 1902 – మే 18, 1986) భారత దేశం లోనే గాక ప్రపంచ వ్యాప్తంగా నీటిపారుదల రంగంలో విప్లవాత్మకమైన పనులు చేసిన గొప్ప ఇంజనీరు. మోక్ష గుండం విశ్వేశ్వరయ్య తర్వాత గొప్ప వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు.1902 జూలై 14న కృష్ణా జిల్లా కంకిపాడు గ్రామంలో జన్మించిన కె.ఎల్.రావు మద్రాసు విశ్వ విద్యాలయములో ఇంజ నీరింగు (బీ.ఈ) డిగ్రీ పూర్తి చేసి, గిండీ ఇంజనీరింగు కళాశాల నుండి పోస్టుగ్రాడ్యుయేషన్ చేసి, మద్రాసు విశ్వ విద్యాలయం నుండి ఇంజ నీరింగులో మాస్టరు డిగ్రీ (ఎం.ఎస్.సి ఇన్ ఇంజనీరింగ్) పొందిన తొలి వ్యక్తిగా నిలిచారు. చదువు పూర్తయిన తర్వాత విశాఖ జిల్లా బోర్డు అసిస్టెంట్ ఇంజనీరుగా పని చేశారు. తదనంతరం రంగూన్ కూడా ఉద్యోగం చేశారు. కొంత కాలం తర్వాత రావు గారు గిండీ ఇంజనీరింగ్ కళాశాలలో పరిశోధ కుడిగా చేరారు. ఇంగ్లండ్ లోని బర్నింగ్ హెూమ్ విశ్వ విద్యాలయం నుండి 1939 లో డాక్టరేట్ డిగ్రీ పొందారు. కొంత కాలం పాటు ఇంగ్లాండ్ లో ప్రొఫెసర్ గా పనిచేసిన ఆయన 1946లో భారత దేశం తిరిగి వచ్చి మద్రాసు ప్రభుత్వంలో డిజైన్ ఇంజనీర్ గా చేరారు. 1950 – 54 మధ్యకాలంలో భారత ప్రభుత్వంలో చీఫ్ ఇంజనీర్ గా పని చేశారు.ప్రభుత్వంలో ఇంజనీర్ గా పని చేస్తున్న సమయాన, దేశం లోని అనేక నీటిపారుదల ప్రాజెక్టు లకు నమూనాలు తయారు చేశారు.నాగార్జునసాగర్, పులిచింతల, శ్రీశైలం, శ్రీరాంసాగర్ వంటి ఎన్నో సుప్రసిద్ధ నీటిపారుదల పథకాలకు రూపకల్పన చేశారు. గంగా, బ్రహ్మపుత్ర తదితర నదుల వరదల నివారణకై అనేక సూచనలు సలహాలు ఇచ్చారు. అందులో భాగంగానే గాంధీ సాగర్ , జవహర్ సాగర్ రాణాప్రతాప్ సాగర్ వంటి నిర్మాణాలు సిద్ధం చేశారు.నాటి ప్రభుత్వం నాగార్జున సాగర్, భాక్రానంగల్ ప్రాజెక్ట్, హిరాకుడ్ ప్రాజెక్ట్ విషయంలో పిలిపించిన విదేశీ ఇంజనీర్లు కూడా రావు ను సంప్రదించడం ఆయన ప్రతిభకు నిదర్శనం. ఇంజనీరింగ్ విషయాలకు సంబంధించి ఈయన రాసిన "ఇండియాస్ వాటర్ వెల్త్" అనే పుస్తకం నేటి తరాల శాస్త్రవేత్తలకు ప్రామాణిక గ్రంథంగా ఉంది. ఉద్యోగ విరమణ అనంతరం నాటి జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు నీలం సంజీవరెడ్డి పిలుపు మేరకు 1962, 1967 ,1971 లో విజయవాడ నుంచి పార్లమెంటుకు పోటీ చేసి గెలిచారు. నెహ్రూ, శాస్త్రి, ఇందిరా గాంధీ, నేతృత్వంలోని ప్రభుత్వంలో కేంద్ర జలవనరుల శాఖ మంత్రిగా పని చేశారు. కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడే గంగా బ్రహ్మపుత్ర నదిలో వర్షాకాలంలో చేరుతున్న నీటిని నిల్వ ఉంచి భారతదేశంలో క్షామ ప్రాంతాలైన మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు నీటి సౌకర్యం కల్పించే "నేషనల్ వాటర్ గ్రిడ్" పథకానికి రూపకల్పన చేశారు. 1963లో పద్మభూషణ్, రూర్కీ, ఆంధ్రా మరియు జే ఎన్ టీ విశ్వ విద్యాలయాల డాక్టరేట్లు పొందారు, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్ అండ్ పవర్, అలాగే ఆల్ ఇండియా ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా, ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ సాయిల్ మెకానిక్స్ అండ్ జియోటెక్నికల్ ఇంజనీరింగ్ (ఆసియా) వైస్ ప్రెసిడెంట్ గా, రంగూన్ (బర్మా, ఇప్పుడు మయన్మార్)లో ప్రొఫెసర్‌గా, యునైటెడ్ కింగ్‌డమ్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేశారు. ఇంజనీరుగా చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా మూడు పర్యాయాలు రాష్ట్రపతి పురస్కా రం లభించింది. ఆయన జ్ఞాపకార్థం పులిచింతల ప్రాజెక్టుకు కె.ఎల్.రావు ప్రాజెక్టు అని నామ కరణము చేయ బడింది. ఒక ఇంజనీరు పేరును ప్రాజెక్టుకు పెట్టడం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఇదే ప్రథమం. 1986 మే 18 న 84 సంవత్సరాల వయసులో మృతి చెందారు.

# జూనియర్ ఇంటర్ ప్రైవేట్ కళాశాలలో కోచింగ్ మాఫియా ను అడ్డుకట్ట వేయాలి

**ఎస్ఎఫ్ఐ కోచింగ్ మాఫియాకు పాల్పడుతున్నా కళాశాలల గుర్తింపు ను రద్దు చేయాలి.**

**జూన్ 5 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో నూతనంగా ఛార్జ్ తీసుకున్న ఆర్ఐఓ రాజశేఖర్ రెడ్డిని ఆర్ ఐ ఓ కార్యాలయం లో కలిసి కామ్రేడ్ సీతారాం ఏచురి పుస్తకాన్ని అందజేసి అభినదించిన జిల్లా నాయకులు. అనంతరం ఆధ్యాత్మిక తిరుపతి నగరంలో విద్యా కేంద్రం గా పేరుగాంచిన నగరంలో కొన్ని ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాలలు పేరుతో కొన్ని కోచింగ్ సెంటర్స్ (అన్ అకాడమీ, ఆకాష్, అలైన్) లాంటి కోచింగ్ లతో జేఈఈ, మెయిన్స్, అడ్వాన్స్, మెడికల్ అకాడమీ ల కోచింగ్ లు ఇస్తూ లక్ష నుంచి 3 లక్షల రూపాయలు వసూలు చేస్తూ కోచింగ్ మాఫియా చేస్తున్న కళాశాల లపై క్రిమినల్ కేసులు పెట్టి, కళాశాల గుర్తింపు ను రద్దు చేయాలనీ ఆర్ఐఓ కు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తరుపున వినతిపత్రం ఇచ్చారు. ఇంటర్మీడియట్ బోర్డ్ నిబంధనలు పాటించకుండా ఇంటర్ తరగతులు కాకుండ కళాశాల బోర్డ్ పెట్టి అందులో ఉదయం నుంచి సాయంత్రం



వరకు కేవలం కోచింగ్ ఇస్తూ కేవలం 3 నెలలు ముందు ఇంటర్ క్లాస్ లు నిర్వహిస్తున్నారని వారు అన్నారు. ప్రభుత్వం కు కళాశాల నడుపుతున్నాం అని కోచింగ్ సెంటర్స్ నిర్వహిస్తూ ప్రభుత్వం కు పన్ను ఎగరగొట్టుతున్నారని, మరో పక్క విద్యార్థుల తల్లితండ్రులను నిట్టనిలువునా మోసం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. .ఉదాహరణ కు రాజు జూనియర్ కళాశాల పేరుతో ఇంటర్మీడియట్ తరగతులు కాకుండ ఆలైన్ మెడికల్ కోచింగ్ సెంటర్ లతో కుమ్మకు అయి మొత్తం లక్షల ఫీజులు వసూలు చేస్తూ ఇంటర్ బోర్డ్ నిబంధనలు తుంగల్లో తొక్కి పెద్ద మొత్తంలో దందా చేస్తున్న రాజు ఇంటర్ కళాశాల ను తక్షణమే సీజ్ చేయాలి. అదే విదంగా బివికె గ్రూప్స్ విద్యా సంస్థలలో కూడా ఒక జూనియర్ కళాశాల పేరుతో రకరకాల కోచింగ్ అన్అకాడమీ లాంటి కోచింగ్ వారితో ఒప్పందం కుదుర్చుకొని పెద్ద మొత్తంలో దందాలకు పాల్పడుతున్నారు .తల్లితండ్రులు ను మోసం చేస్తున్న కళాశాల పై కూడా సమగ్రంగా విచారణ చేసి అక్రమాలకి అడ్డుకట్ట వేయాలని కోరుతున్నాము. మేడ్జి జూనియర్ కళాశాల లో పాఠశాల ప్రత్యేక (6-12 ) తరగతులు పేరుతో అక్రమంగా ఫీజులు వసూలు చేస్తూ పెద్ద ఎత్తున దందా చేస్తున్న విషయం మీ దృష్టికు తీసుకొస్తున్నాం. అదే విదంగా గీతం జూనియర్ కళాశాల లో కూడా ఇంటర్ తరగతులు నిర్వహిస్తునము అని ప్రచారం చేసి ఆకాష్ మెడికల్ అకాడమీ కోచింగ్ వారితో కుమ్మకు అయ్యి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారు. ఈ దందా లకు పాల్పడుతూన్న కళాశాల గుర్తింపు ను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్, జిల్లా కార్యదర్శి భగత్ రవి, జిల్లా ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, జిల్లా నాయకులు వీరేష్, శివ, తిమ్మాప్ప, మళ్ళీ తదితరులు పాల్గొన్నారు.

## నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**జూన్ 5 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవం వన మహోత్సవం-2025 రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్య మంత్రి శ్రీకొణిదల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు తిరుపతి ముత్యాలరెడ్డి పల్లి సర్కిల్ వద్ద చెట్లను నాటే కార్యక్రమం లో పాల్గొని మాట్లాడిన రాష్ట్ర యాదవ సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్ మరియు టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు జి నరసింహ యాదవ్ స్వచ్ఛ హరితాంధ్ర కోసం అడుగేద్దాం..." ప్లాస్టిక్ పెను భూతాన్ని తరిమేద్దాం.... ప్రతి ఒక్కరం మొక్కలు నాటుదాం ప్రతి నీటి బొట్టునూ సద్వినియోగపరుస్తానని. ..ఆకుపచ్చని ఆశయాలతో స్వచ్ఛ హరితాంధ్ర అభివృద్ధికి తోడ్పడతానని... పచ్చని చెట్టే ప్రగతికి సోపాన మార్గమని గుర్తెరిగి... ప్రకృతిలోని సమతుల స్థితి అవసరాన్ని గుర్తిస్తూ... ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుతానని... చెట్ల ఆవశ్యకత పట్ల అవగాహన పెంచుతూ... ఒక్కసారి ఉపయోగించి పడవేసే ప్లాస్టిక్ నియంత్రణలో భాగస్వామినవుతానని ... జీవన క్షయం చెందే ప్రత్యామ్నాయ వస్తువులు గురించి అవగాహన పెంచుతానని... వనాలను నరకనని, నరకనివ్వనని. విరివిగా మొక్కలు నాటుతానని... మన ఊరూరా. వాడవాడ. ఇంటా బయటా, అన్ని చోటా... మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా స్వీకరించి..." స్వచ్ఛ హరితాంధ్రగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని కోరారు అందరం ఈ స్వచ్ఛ హరిత యజ్ఞంలో పాలుపంచుకుందాం... ప్రతి ఇల్లు, ప్రతి ఊరు పచ్చదనంతో సింగారిద్దాం. మొక్కలు నాటుదాం..పర్యావరణాన్ని కాపాడుదా అని తెలిపారు ఈ కార్యక్రమంలో తిరుపతి నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చినబాబు , డివిజన్ అధ్యక్షులు మధు , తేజస్విని బాబు,



నాగేంద్ర బాబు, కొండారెడ్డి, ఆమదాల తులసీదాస్, రామారావు తదితరులు పాల్గొన్నారు

## ఎస్.వి. యు ఎం. సి.ఏ పరీక్షల రీ షెడ్యూల్



**జూన్ 5, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** ఎస్.వి. యు ఎం. సి.ఏ. పరీక్షల రీ షెడ్యూల్ విడుదల శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలోని ఎం. సి.ఏ. నాల్గవ సెమిస్టర్ పరీక్షల రీ షెడ్యూల్ ను పరీక్షల డీన్ ఆచార్య కె. సురేంద్ర బాబు తెలిపారు. 28/5/2025 నుంచి 3/6/2025 వరకు జరగాల్సిన పరీక్షలను వాయిదా వేశామని, వాటిని 24/6/2025 నుంచి 30/6/2025 వరకు నిర్వహించాలని నిర్ణయించామని వారు షెడ్యూల్ వెల్లడించారు. సంబంధిత వివరాలను యస్వీయూ పరీక్షల వెబ్ సైట్లో చూడవచ్చని వారు తెలిపారు

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఎన్.లక్ష్మీపతి



**జూన్ 5 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఎన్. లక్ష్మీపతి అటవీక్షేత్రాదికారి 3వ సారి ఏకగ్రీవంగా గెలుపొందారు .05-06-2025 వ తేదీన విజయవాడ ఎస్ ఎస్ కన్వెన్షన్ యందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘము రాష్ట్ర ఎన్నికలు నిర్వహించబడింది. రామచంద్ర రావు , జ్యూడిషల్ వారు ఎన్నికల అధికారిగా, సత్యనారాయణ కామర్షియల్ టాక్స్ వారు, ఉప ఎన్నికల అధికారిగా, బుజంగరావు , ఆయుష్ వారు, అబ్జార్వేర్ గా ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో రాష్ట్ర అధ్యక్షులు గా కే.ఆర్. సూర్యనారాయణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ గా రమేష్ నాగసాయ్ సెక్రటరీ గా, రామారావు ట్రెజరర్ గా .లక్ష్మీపతి రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. తదుపరి జరిగిన ఉద్యోగుల సమావేశం నకు సత్యకుమార్ యాదవ్ వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు కందుల దుర్గేష్ సినిమాటోగ్రాఫ్, మంత్రి రాజశేఖర్ ఎమ్మెల్సీ వారు హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందనలు తెలియచేసినారు.

## బెంగళూరులో తొక్కిసలాట బాధాకరం

**భద్రతా వైఫల్యంతోనే యువకుల మరణాలు..**
**ఉగ్రవాదులతో చర్చలు నక్సల్స్ తో విభేదాలా..**
**చంద్రబాబు, బీజేపీ తీరుపై సీపీఐ నారాయణ తీవ్ర విమర్శలు..**




**జూన్ 5, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** బెంగళూరులో ఐపీఎల్ విజయోత్సవ ర్యాలీ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనలో అమాయక యువకుల ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతిలోని బైరాగిపట్టెడలో గంధమనేని శివయ్య కృష్ణా రెడ్డి భవనంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ చనిపోయిన మృతుల కు సంతాపం వారి కుటుంబాలకు సీపీఐ తరపున సానుభూతి తెలియజేశారు. ఈ ఘటనలో నిఘా అధికారులు పాలకుల చుట్టూ తిరుగు తున్నారని అందులో భాగంగానే భద్రతా చర్యల్లో విఫలమైనట్లు నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల భద్రతపై శ్రద్ధ చూపకుండా అధికారులు నాయకుల చుట్టూ తిరగడం సిగ్గుచేటన్నారు. బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆపత్కాలంలో చంద్రబాబుకు కమ్యూనిస్టులే అండ గా నిలిచిన విషయం మర్చిపోయి ఒక ప్రధాన ఛానల్ కు ఇంటర్వ్యూ ఇస్తూ అవసరం లేకున్న కమ్యూనిస్టుల ప్రస్తావన తీసుకొని వచ్చి కమ్యూనిస్టులను పక్కన పెట్టానని మాట్లాడడం అంటే మోడీకి దగ్గరగా ఉండడానికి చంద్రబాబు ఎంత తహతలాడుతున్నాడో అర్థమవుతుందన్నారు.టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు సంక్షోభ సమయాల్లో కమ్యూనిస్టులు అండగా నిలిచిన చరిత్రను నారాయణ గుర్తుచేశారు. "టీడీపీ తొలినాళ్ల నుంచి కమ్యూనిస్టులు మద్దతిచ్చారు. కానీ ఇప్పుడు బీజేపీ అవసరాల కోసం కమ్యూనిస్టులను వ్యతిరేకిస్తూ మాట్లాడటం దారుణం" అని మండిపడ్డారు. ఉగ్రవాదులతో చర్చలు, నక్సల్స్‌తో విభేదాలా? కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులతో శాంతి చర్చలు జరుపుతూనే నక్సల్స్‌తో చర్చలకు నిరాకరించడం దుర్మార్గమని నారాయణ విమర్శించారు. "నక్సల్స్ సిద్ధాంతం ప్రజల ఆకాంక్షలకు దగ్గరగా ఉంటుంది. వారి హింసను వ్యతిరేకిస్తాం, కానీ భౌతికంగా తుదముట్టించాలనుకోవడం నీచం. కేంద్రం చొరవతో నక్సల్స్‌తో చర్చలు జరపాలి" అని డిమాండ్ చేశారు. హెూంమంత్రి అమిత్ షా డిక్టేటర్‌లా వ్యవహరిస్తున్నారని, ప్రజాస్వామ్య నేతలు ను హత్యల చేయించడం లో పాత్ర పోషిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే నక్సల్స్ లేని రాష్ట్రంగా కాకుండా సమస్యలు లేని రాష్ట్రంగా తీసుకొస్తామని ప్రకటించాలన్నారు నిరుద్యోగం లేని ఆకలి లేని దాడులు లేని అత్యాచారాలు లేని లాంటి అనేక సమస్యల కోసం ఒక సిద్ధాంతం కోసం నమ్మిన నక్సల్స్ ను చంపడం ఏంటని ఆయన ప్రశ్నించారు ఏ సిద్ధాంతం లేని ఉగ్రవాదులతో చర్చలు జరుపుతామంటారు కాల్పుల విరమణ ప్రకటించి శాంతి చర్చలకు వస్తామన్న నక్సల్స్ ను మాత్రం హత్యలు చేస్తూ సంబరాలు జరుపుకోవడానికి తీవ్రంగా తప్పుపట్టారు..

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా నిలుపుదల**
**వినియోగదారులు సహకరించాలి**
**విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యుగేశ్వర రావు**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్** : నేడు పొందూరు సబ్ స్టేషన్ పరిధిలో సబ్ స్టేషన్ మెయింటెన్స్ ,ఇతర మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యుగేశ్వర రావు అన్నారు. ఈ మేరకు సబ్ స్టేషన్ పరిధిలో గల పొందూరు టౌన్ ఫీడర్ ,దేవర వలస ఫీడర్, ఇండస్ట్రియల్ ఫీడర్, కృష్ణాపురం ఫీడర్, సిరిపురం ఫీడర్, లో గల పొందూరు, , రాపాక , కొంచాడ , తండ్యం , మలకాం పంచాయతీ పరిధిలో గల గ్రామాలకు శుక్రవారం నాడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నము 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని తెలిపారు. కావునా ఆయా గ్రామాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమకు సహకారం అందించాలని కోరారు.

## చెట్లు లేకుంటే మానవ మనుగడకు ప్రమాదం..

**శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.**
**చెట్లు నాటి వాటిని పెంచడాన్ని యువత ఫ్యాషన్ గా తీసుకోవాలి...**
**తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి పిలుపు.**






**జూన్ 5, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రేణిగుంట పాత చెక్ పోస్ట్ కూడలిలో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి,గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ తో కలిసి చెట్లను నాటి నీరు పోశారు. అనంతరం తుడా వైస్ చైర్మన్ మౌర్య పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని గుర్తు చేశారు. ముందు చూపుతో స్వర్గీయ ఎన్టీ రామారావు అనేక ప్రాంతాలలో హెలికాప్టర్ ద్వారా విత్తనాలు చల్లి చెట్లను వనాలకు అభివృద్ధి చేసారని అదేవిధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం హరితాంధ్ర విజన్ తో రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది మొక్కలను నాటించారని గుర్తు చేశారు.వారిని స్ఫూర్తిగా తీసుకున్న తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కూడా నియోజకవర్గంలో లక్షలాది మొక్కలు నాటించారని నేడు శ్రీకాళహస్తి మొత్తం పచ్చదనంతో ఉందంటే ఆయన ముందు చూపేనని పేర్కొన్నారు. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంటి బయట ప్రతి ఒక్కరు పొల్యూషన్ తో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. పొల్యూషన్ తగ్గాలన్న, మనిషి ఆరోగ్యం గా జీవించాలన్న చెట్లు నాటడం ఒకటే మార్గమని పేర్కొన్నారు. యువత చెట్లను నాటి వాటిని పెంచడం ఒక ఫ్యాషన్ గా తీసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా తుడా పరిధిలో దాదాపు 30 లక్షల మొక్కలు నాటాలని నిర్ణయించు కున్నామన్నారు. రేణిగుంట లో ఉన్న చెరువులను కూడా తుడా నిధులతో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. నెక్స్ట్ జనరేషన్ బాగుండాలంటే ప్రస్తుతమున్న మన జనరేషన్ మొక్కలు నాటక తప్పదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు తుడా, అటవీ పర్యావరణ శాఖ అధికారులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం:

నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్



జూన్ 5 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి) పర్యావరణ దినోత్సవం సందర్భంగా పుత్తూరు పట్టణంలోని పుత్తూరు-తిరుపతి రోడ్డు నందు పుత్తూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన లిహరితాంధ్రప్రదేశ్ కార్యక్రమానికి నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ గారు ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, పరిసరాల్లో మొక్కలు నాటాలని సూచించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధించి, నారసంచులను ఉపయోగించి పర్యావరణాన్ని ప్రతి ఒక్కరు పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్, మండల పరిషత్, ఫారెస్ట్ అధికారులు, వివిధ విభాగాల అధికారులు, డ్వాక్రా మహిళలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రైలు ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి

**సీనియర్ నాయకుడు టిముసులిరెడ్డి**




**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** అనంతపురం జిల్లా పామిడి పట్టణం పామిడిమండల పొగరు టి మునస్ రెడ్డి గారు అనంతపురం జిల్లా లో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది ఓటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అన్ని పనులు సక్రమంగా జరిగే విధంగా ఇటువంటి సమస్యలుగానే లోటుపాటు లేకుండా సక్రమంగా నెరవేరుస్తామని ఆయన ప్రజలకు మాట ఇవ్వడం జరిగినది కనుక పామిడి మండల ప్రతి నెల ఒకటో తారీకు ఇంటి వద్దకే పింఛన్ వచ్చే విధంగా అందరితో కలిసిమెలిసి అవ్వ తాతలకు అక్కచెల్లెమ్మలకు పింఛన్ ఇంటి వద్దకే వచ్చి ఇవ్వడం జరిగింది కనుక ఎటువంటి సమస్యలున్న దగ్గరుండి పని చేపిస్తామని అన్నా అని అంటే కార్యకర్తలకు నేనున్నానంటూ భరోసానిచ్చే ఏకైక నాయకుడిని నేనని మండల కన్వీనర్

# రూ. 10,000 ఆర్థిక సాయం అందజేసిన వసుధ పౌండేషన్ చైర్మెన్ వెంకట రామరాజు

**పోదూరు, జూన్ 5,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** జిన్నూరు గ్రామానికి చెందిన ఉద్ద రాజు రాఘవేంద్రరాజు (62) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్య ఖర్చులకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఆయన అనారోగ్య పరిస్థితి తెలిసి వసుదా ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు స్పందించి రూ. 10,000 ఆర్థిక సాయం అందజేశారు. సంబంధిత చెక్కును ఫౌండేషన్ కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు, సొసైటీ మాజీ అధ్యక్షులు పెనుమత్స సుబ్బరాజు చేతుల మీదుగా రాఘవేంద్రరాజుకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ మాజీ అధ్యక్షులు సుబ్బరాజు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేదవారికి ఆర్థిక సహాయం అందిస్తూ అనారోగ్య బాధితులు త్వరగా కోలుకునే లాగా కృషి చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న రాఘవేంద్ర రాజుకు



కూడా మెరుగైన వైద్య సహాయం అందించేలాగా రూ.10వేల ఆర్థిక సాయం అందించడం పట్ల సుబ్బరాజు, పెనుమత్స గోపాలకృష్ణరాజు, భూపతిరాజు చిన్నసూరి, రాఘవేంద్ర రాజు



కుటుంబ సభ్యులు వసుధ ఫౌండేషన్ చైర్మన్ వెంకట్రామరాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పర్యావరణాన్ని పరిరక్షించాలి

**- ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి**


**- జిల్లా టి.ఎన్. టి.యు.సి అధ్యక్షులు గాడు నారాయణ రావు**




**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి భాధ్యత అని జిల్లా టి.ఎన్. టి.యు.సి అధ్యక్షులు గాడు నారాయణ రావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పొందూరు మండలం కేశవ దాసు పురం గ్రామ పంచాయతీ లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మొక్కలు పెంపకం ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. మొక్కలను పెంచడం వల్ల వృక్ష సంపద తో పాటు భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించిన్నట్లు ఉంటుందన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. వాతావరణ కాలుష్యం పట్ల ప్రతీ ఒక్కరిలో చైతన్యం రావాలని ,ప్రతీ వ్యక్తి విధిగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాడు అనురాధ , ఫీల్డ్ అసిస్టెంట్,పంచాయతీ కార్యదర్శి,,గ్రామస్తులు పాల్గొన్నారు

## నేడు ఉమారామలింగేశ్వర ఆలయంలో

**పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రం లో అగ్రహారం వీధిలో వెలసియున్న ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని నేడు శుక్రవారం నాడు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. రాత్రి 7:35 నిమిషాలకు శాస్త్రోక్తంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆలయ ప్రధాన అర్చకులు ఆరవిల్లి శేఖర్ శర్మ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఘనంగా పర్యావరణ దినోత్సవ వేడుకలు

**మొక్కలు నాటిన... ఎమ్మెల్యే, అధికారులు**



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 5** పోలవరం మండలం పట్టిసీమ గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని గురువారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ డి ఈ, నీలం. సీతయ్య,సి. ఐ. బాల సురేష్,ఎంపీడీవో సిహెచ్. శ్రీనివాస బాబు, ఘనంగా నిర్వహించి. మొక్కలు నాటారు.వారు మాట్లాడుతూ. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. పర్యావరణం పరిరక్షణ సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వెంకటేశ్వరరావు, ఏపిఎం జేమ్స్, పట్టిసీమ పంచాయతీ కార్యదర్శి మరియు పిటిపిఆర్డి రాజారావు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## యోగ స్ఫూర్తితో వికసించిన ప్రముఖ పుణ్యక్షేత్రం పట్టిసీమ

**గోదావరి తీరంలో యోగాంధ్ర**

**యోగతో రుగ్మతలకు దూరం మానసిక ఉల్లాసం..**

**ఉత్సాహంగా యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు వేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్.పి., పోలవరం ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్...**

**పోలవరం ప్రజా జ్యోతి :** జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన పట్టిసీమ యోగ స్ఫూర్తితో వికసించింది. పట్టిసీమ గోదావరి తీరంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. శ్రీ భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయం, మధ్యలో గోదావరి ప్రశాంత వాతావరణంలో గురువారం ఉదయం గోదావరి సాక్షిగా, సూర్యోదయ ఉషస్సుల మధ్య శరీరం, మనస్సు, శ్వాసలు ఏకమైన పవిత్ర క్షణాలలో సుమారు వెయ్యి మంది పాల్గొని సామూహిక యోగాసనాలు నిర్వహించారు. ప్రకృతితో పరమాత్మను అనుసంధానించే యోగ సాధనతో గోదావరి తీరం నీలికాంతులతో నిండిపోయింది. పోలవరం మండలం పట్టిసీమ అవుట్ పాల్ స్లూయిజ్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం



నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కె. వెట్రి సెల్వి,జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, శాసనసభ్యులు చిర్రి బాలరాజు, ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసరావు,ఐటిడిఎ పివో కె.రాములు నాయక్, ఆర్డీవో ఎమ్.వి. రమణ వివిధ శాఖల జిల్లాఅధికారులు, యువకులు, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె. వెట్రి సెల్వి మాట్లాడుతూ. ప్రతీ ఒక్కరి దైనందిత జీవితంలో యోగ ఒక భాగం కావాలని పేర్కొన్నారు. గత నెల 21 నుండి జిల్లా అంతటా యోగాంధ్ర అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## గ్రంథాలయంలో ఘనంగా ముగిసిన ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు

**గుంతకల్లు జూన్ 5 (ప్రజా జ్యోతి):** గ్రంథాలయాలలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు లో భాగంగా గుంతకల్లు శాఖా గ్రంథాలయం నందు గురువారం గుంతకల్లు గ్రంథాలయాధికారి కమ్మన్న వారి ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిభిరం ముగింపు సభ కార్యక్ర మం గ్రంథాలయ భవనం నందు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథి గా డాక్టర్ కే. శ్రీధరన్ గిన్నిస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డు గ్రహిత సుప్రసిద్ధ చిత్రకారుడు,వెంకటేశ్వరరావు, అధ్యాపకులు ఎస్ కే పి జూనియర్ కళాశాల,బి కుల్లాయప్ప,తెలుగు భాష అధ్యాపకులు శంకరనంద జూనియర్ కళాశాల, వెంకటేశ్వరరావు ఫిజికల్ డైరెక్టర్ శంకరనంద జూనియర్ కళాశాల,గంగరాజు విశ్రాంత ఉపాధ్యాయులు,శాంత పాల్, తెలుగు భాష శిక్షకులు విశ్రాంత ఉపాధ్యాయులు, భువనకుమార్ ఆంగ్ల భాష శిక్షకులు,ప్రతిభా వికాస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, రమేష్,డాన్స్ మాస్టర్, పాఠశాల ఇంగ్లీష్ మీడియం స్కూల్,ఎం.కళ్యాణ్ కుమార్, తెలుగు భాష శిక్షకులు మొదలగు వారు సభా కార్యక్రమం నందు పాల్గొన్నా రు.ఈ సందర్భంగా గ్రంథా లయాధికారి మాట్లాడుతూ గత 40 రోజుల నుండి విద్యార్థి ని విద్యార్థులకు అనేక అంశాల పైన డ్రాయింగ్ గణితం స్పోకెన్ ఇంగ్లీష్ తెలుగు వ్యాకరణం డాన్స్ మరియు యోగ అవగా హన శిక్షణ వారికీ పుస్తక పఠన అభిరుచిని పంపొడిస్తూ పోటీ తత్త్వం పెంపొడించే క్రమం లో




చిత్ర లెకణం,వ్యాసరచన, మరియు క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడమే కాక ప్రతి విద్యార్థిని విద్యార్థుల ను ప్రోత్సహింస్తూ బహుమతు లను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన శిక్ష కులను గ్రంథాలయాధికారి ఘనంగా సత్కరించి శాలువాతో సన్మాని చడం జరిగింది.ఈ కార్యక్రమం నందు గ్రంథాలయ సిబ్బంది ఎం.హేమలత,గ్రంథాలయంధి కారిణి,సిబ్బంది సి.రాము పాఠకులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ జరుపుకోవాలి

**:జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు**

**జూన్ 5, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** ముస్లిం సోదరులు జూన్ 7వ తేదీన బక్రీద్ పండుగ జరుపుకోనున్న నేపథ్యంలో తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్.,జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి, ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండగ జరుపుకునే విధంగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గో సంరక్షణ చట్టం-2017 అమలులో ఉంది. గోవులను ఒక చోట నుండి మరొక చోటుకు తరలించే క్రమంలో తగిన పత్రాలను కలిగి ఉండవలెను. గోవులను వదించడం పూర్తిగా నిషిద్ధం. ఈ చట్టాన్ని ఎవరైనా అతిక్రమిస్తే, అట్టివారిపై చట్ట ప్రకారం కఠిన శిక్ష పడేలాగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మతసామరస్యానికి భంగం కలిగించే విధంగా ఎవరైనా రెచ్చగొట్టే ప్రసంగాలు చేసినా, సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టినా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు. బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో ఏదైనా అవాంఛనీయ సంఘటనలు ఉత్పన్నమయ్యే పరిస్థితులు ఉంటే, ప్రజలు వెంటనే అప్రమత్తమై తిరుపతి జిల్లా పోలీసు వాట్సాప్ నెంబర్ 80999 99977 కు సమాచారాన్ని అందించాలని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్., గారు జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## కోటి మొక్కలు నాటడమే లక్ష్యం

**:ఆముదాల తులసిదాస్**






**జూన్ 5, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందని తిరుపతి తెలుగుదేశం పార్టీ శాలివాహన పార్లమెంట్ అధ్యక్షుడు ఆముదాల తులసీదాస్. అన్నారు.గురువారం రాష్ట్రంలో "కోటి" మొక్కలు నాటాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు.ఎం.ఆర్. పల్లి సీతమ్మ నగర్ రోడ్డు ,నందు ప్రభుత్వం చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. తిరుపతి తెలుగుదేశం పార్టీ "శాలివాహన "పార్లమెంట్ అధ్యక్షుడు: ఆముదాల తులసీదాస్ మాట్లాడుతూ, ప్రకృతి అంటే ఏ ఒక్కరి "సొత్తు" కాదు ,పకృతి"ని కాపాడుకోవడం మన "కర్తవ్యం"గా భావించి ప్రతి ఒక్కరూ, ప్రతి ఇంటి ముందు ,ఒక్క చెట్టును నాటుకొని ,"పర్యావరణ ""పరిరక్షణ"లో భాగస్తులు కావాలని, మన చుట్టూ పరిసర ప్రాంతాలు" బాగుంటే" అందరి ఆరోగ్యాలు బాగుంటుందని, అందువల్లనే "స్వచ్ఛభారత్" లో భాగంగా మనం "స్వచ్ఛాంధ్ర" కార్యక్రమం చేపట్టడం జరిగిందని, మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పేర్కొన్నారు. "ప్లాస్టిక్ "కాలుష్యాన్ని తగ్గించడానికి మన వంతు బాధ్యతగా పనిచేయాలని, పర్యావరణ పరిరక్షణకు అందరూ "నడుంబిగిం చాలని" కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీజే అండ్ బీసీ చైర్మన్ తిరుపతి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే శ్రీమతిమన్నూరు సుగుణమ్మ , బట్టే వెంకట కీర్తి , రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి. నరసింహ యాదవ్ , నగర "డిప్యూటీ ""మేయర్" ఆర్ .సి. మునికృష్ణ , నగర అధ్యక్షులు :చినబాబు గారు మొదలగు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## యస్వీయూలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం






**జూన్ 5, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్ లోని ఎన్.ఎస్. ఎస్ విభాగం , స్టూడెంట్ వెల్ఫేర్ సాంస్కృతిక కళల విభాగం భాగస్వామ్యంతో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యస్వీయూ ఉపకులపతి ఆచార్య చిప్పాడ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు పాల్గొన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం, ఆరోగ్యం కోసం, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించినట్లు , ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని ప్రతిన బూనినట్లు ఎస్ వి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య సి హెచ్. అప్పారావు రిజిస్ట్రార్ అన్నారు. యస్వీయూ లోని ఇంజనీరింగ్ , కామర్స్ అండ్ మేనేజ్మెంట్, ఆర్ట్స్, సైన్స్ కళాశాలల ఎన్.ఎస్.ఎస్. యూనిట్లు పాల్గొన్నాయి. నిన్న విశ్వవిద్యాలయంలో పర్యావరణ సంరక్షణపై నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన పోటీల్లో పాల్గొని , గెలుపొందిన విద్యార్థులకు ఉపకులపతి, రిజిస్ట్రార్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య దామోదరం, ఆచార్య లక్ష్మమ్మ, ఆచార్య ప్రయాగ, ఆచార్య జయచంద్ర, డా? పత్తిపాటి వివేక్ , విశ్రాంత ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంతం గా ముగిసిన లాసెట్ ఎగ్జామ్




**జూన్ 5 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** రాష్ట్రవ్యాప్తంగా ఏపీ లాసెట్ మరియు పీజీ లాసెట్-2025 ఎగ్జామ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది.మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ వి.ఉమ ప్రశ్న పత్రాలను ఆవిష్కరించి ఈ సందర్భం గా మాట్లాడుతూ 133 సెంటర్లో 21,251 మంది హాజరయ్యారని తెలిపారు . అనంతరం తిరుపతిలోని పరీక్ష జరుగు సెంటర్ చదలవాడ రమణమ్మ ఇంజనీరింగ్ కాలేజీ ను సందర్శించారు.లాసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ సీతాకుమారి లాసెట్-2025 ప్రశాంతంగా జరుపుటకు సహాయ సహకారాలు అందించిన వారందరికి ధన్యవాదములు తెలిపారు

# ఘనంగా వార్త స్టాఫ్ రిపోర్టర్ భూమిరెడ్డి వెంకటేష్ జన్మదిన వేడుకలు

**బద్వేల్ జూన్ 5 (ప్రజా జ్యోతి న్యూస్)** వార్త జాతీయ దినపత్రిక బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏపీయూ డబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు భూమిరెడ్డి వెంకటేష్ 49,వ జన్మదిన వేడుకలను గురువారం మధ్యాహ్నం మైదుకూరు రోడ్డు శ్రీ కన్యకా పరమేశ్వరి షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణంలోని సత్య టౌన్షిప్ కార్యాలయంలో పలువురు మిత్రులు, వారి అభిమానులు, మీడియా సోదరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ముందుగా ప్రత్యేక కేక్ తినిపించి శాలవా గజమాలతో పలువురు సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, భూమిరెడ్డి వెంకటేష్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఫ్రెండ్స్ బ్యాచ్ కమిటీ సభ్యులు బ్రహ్మదేవుని యర్రం రెడ్డి, వల్లంకొండు వెంకటరమణ, పబ్బతి చంద్రశేఖర్, పెద్ది సుధాకర్, పూనిపర్తి అనిల్ కుమార్ రాజు, పబ్బతి సత్యనారాయణ, శిరిగిరి వెంకటేష్, సుంకు రామకృష్ణ, పిన్ని బోయిన నరసింహా యాదవ్, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె,వి సుబ్బారావు, ఎస్వి సుబ్బారావు (గురు) గురునాథ్, ఆవుల కృష్ణ కిషోర్, సీనియర్ జర్నలిస్ట్ చలపాటి రవికుమార్, మంచ నాగార్జున, కేశవరెడ్డి, వాయిలేటి సూర్యనారాయణ, కటారు రామయ్య, వల్లం కొండు సూర్యనారాయణ, మెంటా వెంకట నాగేంద్ర, బందారు సురేష్ బాబు, పత్తి హరీష్, శివ సాయి,లు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా జర్నలిజంలో ఉంటూ ఎక్కడ ఏం జరిగినా కూడా ప్రజల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకుపోయి ప్రజా సమస్యల పరిష్కారానికి వారు చేసిన సేవలు మరువలేనివి అన్నారు, ఏపీయూ డబ్ల్యు జే యూనియన్ అధ్యక్షులుగా ఉంటూ విలేకరుల సమస్యలను తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించడంలో ఎంతగానో చొరవ తీసుకోవడం అభినందనీయమన్నారు, బద్వేల్ ప్రాంతంలో దానధర్మాలకు ప్రతీకగా అనేక సేవా కార్యక్రమాల్లో కూడా వారు ముందుకు వచ్చి సేవలు అందించడం సంతోషకరమన్నారు, మంచితనానికి మారుపేరుగా ఉంటూ బద్వేల్ ప్రాంత ప్రజల ఆధార అభిమానాలు పొందిన భూమిరెడ్డి వెంకటేష్ ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని వారికి వారి కుటుంబ సభ్యులకు కలియుగ వైకుంఠ దేవుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనసారా



కోరుకుంటూ పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, అనంతరం భూమిరెడ్డి వెంకటేష్ మాట్లాడుతూ తమ జన్మదిన వేడుకలలో ప్రతి ఒక్కరు కూడా పాల్గొని తమకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం సంతోషకరమన్నారు రాబోవు రోజుల్లో కూడా తమ సేవలు ఎల్లప్పుడు నిరంతరాయంగా ప్రజలకు, జర్నలిస్టులకు ఉంటాయని వారు తెలిపారు, అనంతరం పలువురికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వేడంగి లో వృద్ధులకు ఇంటి వద్ద రేషన్ పంపిణీ.



**పాలకొల్లు జూన్ 5. ప్రజాజ్యోతి (కొట్టి రామం)** ప్రభుత్వం నిబంధనలు అనుసరించి పోడూరు మండలం వేడంగి లో 34 వ నెంబర్ రేషన్ షాప్ పరిధి లోని 65 సంవత్సరాల పైబడిన వృద్ధులకు ఇంటి వద్ద మంగళవారం రేషన్ డీలర్ మెర్ల వాసు రేషన్ పంపిణీ చేశారు. వి ఆర్వో శ్రీనివాసరావు ఇండ్ల వద్ద వృద్దులకు ఇచ్చిన రేషన్ పంపిణీని పర్యవేక్షించారు

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రైతులకు విత్తనాలు పంపిణీ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కె.ఎం.ఆర్



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని జనసేన పార్టీ నాయకులు కె.ఎం.ఆర్ అన్నారు. బూర్జ మండలం కాలపర్తి పంచాయతీ ఆర్బీకే సిబ్బంది, అన్ని పార్టీ నాయకులు సమక్షంలో రైతులకి వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రైతులు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కాలపర్తి పంచాయితీ సెక్రటరీ మెట్ట అమర్నాథ్ , అగ్రికల్చర్ అసిస్టెంట్ పైడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రైతులకి అవసరమైనటువంటి అన్ని వరి విత్తనాలు సాంబ, మారుటేరుసాంబ ,సోనామసూరి, శ్రీకాకుళం సన్నాలు ,ఇంద్ర, అమర, శ్రీధృతి మొదలైన రకాలు వరి విత్తనాలు ఉన్నాయని కావలసిన రైతులు వెంటనే ఆధార్ కార్డుతో రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించాలని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి వరహాలనాయుడు ,మాజీ సర్పంచ్ బి శ్రీరామమూర్తి మాజీ ఉప సర్పంచ్ కె రామినాయుడు , ఉప సర్పంచ్ డి నారాయణరావు,కూటమి నాయకులు పి దాసు , కాలపర్తి అగ్రికల్చర్ అసిస్టెంట్ పైడి లక్ష్మీనారాయణ,కాలపర్తి పంచాయితీ సెక్రటరీ మెట్ట అమర్నాథ్ , బొడ్డేపల్లి దామోదరావు, వేపారి సాయిరాం,రైతు సోదరులు పాల్గొన్నారు.

## తిరుమల వెంకటేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు జూన్ 5 (ప్రజాజ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కుటుంబ సమేతంగా కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకటేశ్వర స్వామి ని దర్శించుకుని స్వామి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా మధుసూదన రావు



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా డాక్టర్ చి.హెచ్ మధుసూదన రావు నియమితులైయ్యారు. ఈయన గతంలో ఆంధ్రా యూనివర్సిటీ ప్రొఫెసర్ గా డిపార్ట్మెంట్ ఆఫ్ హిస్టరీ అండ్ ఆర్కియాలజీ లో పనిచేశారు. విద్యా శాఖ డైరెక్టరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నారాయణ భారత్ గుప్త ఆదేశాల మేరకు పొందూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈయన ఆదేశాల మేరకు గురువారం భాద్యతలు స్వీకరించారు. ఈయనకు కళాశాల అధ్యాపకులు ,సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

## రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కు అభినందనల వెల్లువ...



**జూన్ 5 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ను లేపాక్షి భవన్ వారి కార్యాలయంలో తిరుపతి జనసేన నాయకులు కార్పోరేటర్ ఎస్కే బాబు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎస్కే బాబు మాట్లాడుతూ జన సేనాని ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ అహర్నిశలు పాటుపడే ప్రతి జనసేన నాయకులకు సముచిత స్థానం కల్పించడానికి ఎప్పుడు ముందంజలో ఉంటారని స్పష్టం చేశారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

**ఎంపీడీవో ఫజల్ రెహమాన్, మండల టిడిపి అధ్యక్షుడు ఉన్నం ఎల్ల నాగయ్య**

**మొక్కలు నాటి భావితరాల బంగారు భవిష్యత్తు పొందండి**



**బేతంచెర్ల: జూన్ 05,(ప్రజా జ్యోతి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బేతంచర్ల మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో మండల టిడిపి అధ్యక్షుడు ఉన్నం ఎల్ల నాగయ్య ఆధ్వర్యంలో గురువారం గ్రామ పంచాయతీ , సచివాలయ సిబ్బంది, ఉపాధి కూలి మీటిలు కూలీలు కలిసి ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో ఉన్నత జిల్లా పరిషత్ పాఠశాల , సచివాలయ కార్యాలయం మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా , మండల టిడిపి అధ్యక్షుడు ఉన్నం ఎల్లనాగయ్య , ఎంపీడీవో ఫజల్ రెహమాన్ ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ అబ్దుల్ అలీమ్, వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకొని తమ వంతుగా కృషి చేయాలని అన్నారు. అలాగే మొక్కలు నాటి ఈ దేశంలో పర్యావరణాన్ని రక్షించుకునే బాధ్యత మన అందరిపై ఉందని ఈ తరానికే కాకుండా భావితరాల భవిష్యత్తు కూడా మొక్కలు నాటడం వల్ల బంగారు భవిష్యత్తు ఉంటుందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా మొక్కలు నాటినప్పుడు నుండి మొక్కను నీరు పోసి పెంచే బాధ్యతగ నాటిన వ్యక్తులే తీసుకోని ప్రతి ఒక్కరు కూడా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండ అధ్యక్షుడు ఉన్నం ఎల్ల నాగయ్య , ఎంపీడీవో ఫజల్ రెహమాన్ , ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ అబ్దుల్ అలిమ్ , ఆర్డబ్ల్యూఏఈ రాజశేఖర్ రెడ్డి పంచాయతీ సెక్రెటరీ కృష్ణమూర్తి , గ్రామ టిడిపి నాయకులు వారల రాముడు ,లొడ్డ రామమద్దయ్య ,వి. మద్దిలేటిస్వామి , సచివాలయ సిబ్బంది, స్లాఫ్ మిత్ర , ఉపాధి మేటీలు , కూలీలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటిన కూటమి



**అనంతగిరి జూన్. 5 ప్రజా జ్యోతి న్యూస్.**రిపోర్టర్.శంకర్. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మండల ఆర్టికల్చర్ అధికారి.జామి ఈశ్వరరావు ఆధ్వర్యంలో అనంతగిరి మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు సి.హెచ్ మురళి. తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జి పాంగి సందీప్.( బాబి ) ఎగువ శోభ గ్రామ పంచాయితీ పరిధి కొత్తవలస గ్రామానికి చెందిన రాము కాఫీ తోటలో గురువారం నాడు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పర్యవరణాన్ని పరిరక్షించుకొని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని. పర్యావరణాన్ని . పచ్చదనాన్ని కాపాడు లేకపోయినా.మానవుడు మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని నాయకులు అన్నారు. అల్లూరి జిల్లా గిరిజన ప్రాంతమంతా ఒకప్పుడు పచ్చదనముతో నిండి ఉండేవని. నేడు కొంతమేరకు పచ్చదనం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మారుతున్న పరిస్థితులు. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్క వ్యక్తి ఇంటి వద్ద చెట్లు నాటే కార్యక్రమం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు రాము.బొంజు బాబు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే గేట్ మూసిన సమయంలో దానిని దాటే ప్రయత్నాలు చేయకూడదు

**ఎస్ఐపిఎఫ్. ఏపీజే రెడ్డి**

**అంతర్జాతీయ లెవల్ క్రాసింగ్ అవగాహన దినోత్సవం పై అవగాహన కార్యక్రమం**



**గుంతకల్లు జూన్ 5 (ప్రజా జ్యోతి):** రైల్వే గేట్ మూసిన సమయంలో దానిని దాటే ప్రయత్నాలు చేయకూడదు అని ఎస్ఐపిఎఫ్. ఏ.జే.పి రెడ్డి ప్రజలకు తెలియజేశారు. అంతర్జాతీయ లెవల్ క్రాసింగ్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని,ఎస్ఐపి ఎఫ్ . ఏ.జె.పి.రెడ్డి మరియు ఏ ఎస్ ఐ/ఎస్ జి ఎం తో కలిసి, గుంతకల్లు రైల్వే స్టేషన్ మరియు హనుమాన్ స్టేషన్ల మధ్య ఉన్న ఎల్ సి గేట్ నం. 157/టి వద్ద ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రోడ్డుపై ప్రయాణించే వారు మరియు నడిచే వ్యక్తులతో వారు మాట్లాడి, లెవల్ క్రాసింగ్ వద్ద అనుసరించాల్సిన భద్రతా చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా లెవల్ క్రాసింగ్ వద్ద ఉన్న స్టాప్ లైన్ వద్ద వాహనా లు ఆపడం,గేట్ మూసిన సమయంలో దానిని దాటే ప్రయత్నాలు చేయకూడదు, అన్ని ట్రాఫిక్ సంకేతాలను గౌరవించడం మరియు భద్రతా నియమాలను పాటించడం.ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రయాణికులలో బాధ్యతా యుతమైన మరియు అప్రమత్తమైన ప్రవర్తనను ప్రోత్సహించడం,ప్రమాదాలను నివారించడం మరియు లెవల్ క్రాసింగ్ వద్ద భద్రతను పెంపొం దించడమే మా లక్ష్యం అన్నారు.

## పర్యావరణ మిత్ర ఆల్బమ్ ఆవిష్కరించిన యం.ఇ.ఓ సూర్యనారాయణ.



**పోడూరు, జూన్ 5,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**పశ్చిమ గోదావరి జిల్లా, పోడూరు మండలం జిన్నూరు హైస్కూల్ నందు గురువారం పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల విద్యాశాఖాధికారి 2 యం.వి.సూర్యనారాయణ చింతలగరువు స్కూల్ హెచ్.యం. కొల్లాబత్తుల సూర్య కుమార్ రూపొందించిన 'పర్యావరణ మిత్ర' ఆల్బమ్ ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యం.ఇ.ఓ మాట్లాడుతూ ఈ ఆల్బమ్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు ఆల్బమ్ ని రూపొందించిన సూర్య కుమార్ ని ఆయన అభినందించారు.

## కేంద్ర జలజీవన్ మిషన్ కమిటీ పర్యటన



**తాళ్లపూడి,జూన్5, ప్రజా జ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం పోచవరం గ్రామంలో కేంద్ర ప్రభుత్వ జలజీవన్ మిషన్ కమిటీ పర్యటన చేశారు. కేంద్రం నుండి వచ్చే నిధులు సక్రమంగా ప్రజల త్రాగునీటికి ఉపయోగిస్తున్నారా లేదా అనే దానిపై ఆరా తీశారు. అలాగే నీటిని పరిశుభ్రం చేసి గ్రామ ప్రజలకు అందిస్తున్నారా లేదా అనే విషయంపై కూడా ఆరా తీసినట్లు సమాచారం. ఈ సందర్భంగా రాజమండ్రి ఆర్ డబ్ల్యు ఎస్. ఈ.ఈ. బి.వి. గిరి మాట్లాడుతూ ఆర్డబ్ల్యూఎస్ జే.ఈ.ల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలందరికీ పరిశు భ్రమైన నీరుని అందిస్తున్నామని అలాగే ల్యాబ్ టెక్నీషియన్స్ తో నీటిని శుభ్రం చేయించి మండలంలో ప్రతి గ్రామానికి అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డి ఈ ఈ. ప్రవీణ్, జే. ఈ. ఎస్.కెసూర్జహన్, పోచవరం గ్రామపంచాయతీ కార్యదర్శి పి. రామలక్ష్మి, వైకాపా మండల పాటు గ్రామ ప్రజలు ఉన్నారు

## పేద వారికి ఇంటిస్థలాలు కేటాలుంచాలని ఆర్ డీ ఎస్ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ కు వినతి

**గుంతకల్లు జూన్ 5 (ప్రజా జ్యోతి):** పేద వారికి ఇంటిస్థలాలు కేటాలుంచాలని రాయలసీమ దళిత సంఘం (ఆర్ డీ ఎస్) అనంతపురం జిల్లా యువజన అధ్యక్షులు బండారు సురేంద్రబాబు ఆధ్వర్యంలో గుంతకల్లు మండల డిప్యూటి తహశీల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా బండారి సురేంద్రబాబు మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో నిరుపేద షెడ్యూల్డు కులాలకు చెందిన అనేకమంది నివాసం వుండానికి నివేశ స్థలాలు లేక ఇంటి అద్దెలు కట్టలేక చాలీచాలని కూలి డబ్బులు తో జీవనం సాగిస్తూ మరింత పేదవారిగా మారిపో తున్నారు అర్హులైన దళితులకు ఇల్లు స్థలాలు కేటాయించి వారి జీవన ప్రమాణాలు పెంపొందించేం దుకు కృషి చేయాలని డిప్యూటీ తాసిల్దార్ ను కోరారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ దళిత సంఘ గుంతకల్లు పట్టణ అధ్యక్షుల మనవి మణిశంకర్, ఉపాధ్యక్షులు పవన్ కుమార్, జనరల్ సెక్రటరీ నెట్టికంటి, పవన్ కుమార్,కోశాధికారి ఎం. కళ్యాణ్ కుమార్ పాల్గొనడం జరిగింది



# మీసేవ కేంద్రాల్లో నిలువు దోపిడీ

నిబంధనలు పాటించని నిర్వాహకులు

అధిక వసూళ్లపై ప్రజల ఆందోళన

**ప్రజా జ్యోతి తుగ్గలి** మీసేవ కేంద్రాల్లో నిలువు దోపిడీ మితిమీరిపోయింది. ప్రభుత్వ సంబంధ వ్యవహారాలన్నింటిని మీ సేవలకు అప్పగించడంతో నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మీ సేవకు ఎంత రుసుము అనే బోర్డులు ఏర్పాటు చేయవలసి ఉండగా అది ఎక్కడా అమలు కావడం లేదు. తుగ్గలి మండలం లో పలు గ్రామాలో మీ సేవలు మంజూరు కాగా కొంతమంది కొన్ని మీ సేవలలో నిబంధనల ప్రకారం ఆయా గ్రామాలలో కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా కోన్ని మీసేవా కేంద్రాలు ఇష్ట రాజ్యాంగ నిర్వహిస్తున్నారు. అదేమిటని అడిగితే ఇక్కడ ఇలానే నడుస్తుంది అని సమాధానాలు ఇస్తున్నారు ప్రస్తుతం అధికారులు రేషన్, పింఛన్ వంటివి గ్రామాలో ఇష్టానుసారంగా వసూలు చేయడం అడిగితే లేదనడం విడ్డూరం. మీ-సేవా కేంద్రాలలో అడ్డగోలుగా డబ్బు లు వసూలు చేస్తున్నారు. ప్రతి సర్టిఫికెట్‌కు ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక మొత్తంలో తీసుకుంటున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా మీసేవ కేంద్రాలను పర్యవేక్షించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మీ సేవలకు అప్పగించడంతో గ్రామాల నుంచి ప్రతిరోజు వందల సంఖ్యలో మీసేవ కేంద్రం వద్దకు వస్తుండడంతో మీ సేవ కేంద్రం వసూలు చేస్తున్నట్లు విమర్శ లు వస్తున్నాయి. చేసేది లేక కొందరు అడిగినంత ఇచ్చి పని చేయించు కుంటున్నారు. అదనపు వసూళ్లపై ప్రశ్నిస్తే నిర్లక్ష్యం గా సమాధానాలు చెప్తున్నారు. ప్రభుత్వ శాఖలతో పని కావడంతో ప్రజలు కూడా ఏమి చేయలేక అడిగినంత ఇచ్చివేస్తున్నారు. కొన్ని మీ సేవలో వద్ద గ్రామాల్లో కేంద్రం వద్ద సౌకర్యాలు లేవు. కుర్చీలు ఉండవు, ఎంత మంది వచ్చినా రోడ్డుపై ఎండలో నిలబడాల్సిందే. దోపిడీ ఇలా కులధృవీకరణ, నివాసం, ఆదాయం పత్రానికి రూ.45 ఉండగా రూ.75 నుంచి రూ.100, రేషన్‌కార్డులలో పేరు నమోదుకు 45 ఉండగా రూ.100, కొత్త రేషన్ కార్డు అప్లై45 ఉండగా150, ఇలా ప్రతి పనికీ రెండు , మూడు రెట్లు అదనంగా వసూలు చేస్తున్నారు. ఇప్పటికైనా తుగ్గలి మండల గ్రామాల్లో ఉన్న మీ సేవలను సంబంధిత అధికారులు తనిఖీ ప్రజలను దోపిడీ గురు కాకుండా చూడాలని ప్రజలు కోరారు..

## రాంపల్లిలో ఘనంగా పర్యావరణ దినోత్సవం..



**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో గురువారము పర్యావరణ ప్రపంచ దినోత్సవం జాతీయ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో టిడిపి మండల కమిటీ అధ్యక్షులు తిరుపాల నాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పెంచాలన్నారు. చెట్లు ప్రగతికి మెట్లని అందుకు ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్ననారు. ప్రభుత్వ ప్రైవేటు స్థలాలు అనుకోకుండా ప్రతి స్థలాల్లో చెట్లను నాటాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ హేమాద్రి నాయుడు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత,.

జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కోరుకొండ మల్లేశ్వరరావు



**ప్రజా జ్యోతి (బూర్జ)** మండలంలోని కాలపర్తి గ్రామంలో పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతతో పాటు మన భవిష్యత్తుకు భద్రతని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కోరుకొండ మల్లేశ్వరరావు అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మాట్లాడుతూ అవసరానికన్నా ప్లాస్టిక్ ను ఎక్కువగా వాడుతుండడంతో, సముద్రాలకు, భూమిపై ఉండే మనుషులకు, మూగజీవాలకు, ముప్పుగా మారుతుంది , ప్లాస్టిక్ వాడటం వల్ల ఎవరికి వారు పునః పరిశీలించుకోవలసిన అవసరం ఉంది కనుక అందరూ మొక్కలను నాటాలని చెట్లను పరిరక్షించి భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలని . నీటిని వృధా చేయకుండా వర్షపు నీటిని నిలువ చేసుకోవాలని సూచించారు. పాఠశాలలో విద్యను పర్యావరణ విద్యను ప్రోత్సహించాలని పిల్లల్లో ప్రకృతిపై ప్రేమను పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వరహాల నాయుడు, ఎక్స్ సర్పంచ్ బాగాది శ్రీరామమూర్తి , కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పి4 విధానం బాపట్లలో ప్రారంభం

బంగారు కుటుంబాలకు కలెక్టర్ అండ



**బాపట్ల జూన్ 5 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి 4 విధానం బాపట్ల జిల్లాలో ప్రారంభమైంది సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా బంగారు కుటుంబాలకు తోడ్పాటు అందించేందుకు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి చొరవ చూపారు పి 4 విధానానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏప్రిల్‌లో బాపట్ల జిల్లా పర్యటనలో భాగంగా కొత్తగొల్లపాలెం గ్రామంలో శ్రీకారం చుట్టారు ధనికులను మార్గదర్శులుగా అత్యంత నిరుపేదులను బంగారు కుటుంబాలుగా గుర్తిస్తూ ఈ వినూత్న పథకం అమలు మొదలైంది చిన్నగంజాం మండలానికి చెందిన మార్గదర్శి విక్రమ నారాయణ ఆ గ్రామంలో దయనీయ స్థితిలో ఉన్న యల్లావుల కుటుంబానికి అండగా నిలిచారు యల్లావుల గణేష్‌ను ప్రైవేట్ పాఠశాలలో చేర్పించి 50 వేలు ఫీజు చెల్లించారు మరికొంతమందికి జీవనోపాధి కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ కు తెలియజేశారు మార్గదర్శి విక్రమ నారాయణను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు మరిన్ని మార్గదర్శులు ముందుకు వచ్చి బంగారు కుటుంబాలకు చేయూతనివ్వాలని కలెక్టర్ పిలుపునిచ్చారు

## ఇంటి వద్దనే నిత్యవసర సరుకులు పంపిణీ ఆర్డీవో రాణి సుస్మిత




**తాళ్లపూడి, జూన్5, ప్రజా జ్యోతి న్యూస్** ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 65 ఏళ్లు నిండిన రేషన్ కార్డు దారులకు నిత్యావసర సరుకులు ఇంటి వద్దనే అందచేయడం పట్ల ప్రజల్లో హర్షతిరేఖలు వ్యక్తం అవుతున్నాయనీ ఆర్డీవో రాణి సుస్మిత తెలియ చేశారు. గురువారం తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో 68 ఏళ్ల బండారు తుమ్మలమ్మ., 72 ఏళ్ల చెక్క శేషరత్నం ఇంటికి వెళ్ళి బియ్యం అందచేయ్యాడం జరిగిందని తెలిపారు. గతంలో ఇంటికి వెళ్లి ఎమ్ డి యూ వాహనాలు ద్వారా అందచేసే ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం 65 ఏళ్లు నిండిన సీనియర్ సిటిజన్స్ విషయంలో రేషన్ షాపు డీలర్స్ వాటికి ఇంటికి వెళ్లి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి సరుకులు పంపిణీ చేయాలని సచివాలయ సిబ్బంది ని ఈ సందర్భంగా 65 ఏళ్లు నిండిన వారి వివరాలు తెలుసుకోవాలని వాటిని రేషన్ షాప్ డీలర్ల దృష్టిలో పెట్టాల్సిఉంటుందన్నారు

## రైళ్లపై రాళ్ళు రువ్వడం నేరం ఏ ఎస్ ఐ పి ఎఫ్



**గుంతకల్లు జూన్ 5 (ప్రజా జ్యోతి):** కదిలే రైళ్లపై రాళ్లు రువ్వడం నేరమని, రైళ్లపై రువ్వడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతారని గుంతకల్లు రైల్వే ఏ ఎస్ ఐ పి ఎఫ్ ఎం.ఈరేసు రైల్వే ట్రాక్ పరిసర ప్రాంతాలలో ఉన్న వారికి అవగాహన కల్పించారు.గురువారం గుంతకల్లు రైల్వే ఏ ఎస్ ఐ పి ఎఫ్ ఎం.ఈరేసు మరియు వెల్ఫేర్ ఇన్స్పెక్టర్ రంగయ్య, షిప్ ఓఎస్ కం స్కాట్ ఆర్గనైజర్ విజయకళ మరియు 16 మంది సౌట్స్ %ఞ% గైడ్‌లతో కలిసి ఆలూరు విలేజ్ బస్ స్టాండ్ ప్రాంతంలో నుక్కడ్ నాటకం ద్వారా ఎల్ సి గేట్లను మూసివేసేటప్పుడు ఎల్ సి గేట్ ప్రమాదాలు, రైళ్లపై రాళ్ళు రువ్వడం, రైల్వే ట్రాక్‌లపై కూర్చోవడం, రైల్వే ట్రాక్‌పై రాళ్ళు ఉంచడం మరియు రైల్వే ట్రాక్‌లోకి చొరబడటం మరియు పశువులు ఢీకొట్టడం వంటి సంఘటనల పరిణామా లను వివరించారు,అటువంటి కార్యకలాపాలలో పాల్గొనకూ డదని మరియు చట్టపరమైన చర్యలకు వ్యతిరేకంగా తీసుకున్న నిబంధనల ఉల్లంఘన గురించి వివరించారు.

## గ్రీన్ బాపట్లకు సంకల్పబద్ధంగా ముందుకు ఎంపీ తెన్నేటి

కలెక్టర్ మురళి!



**బాపట్ల జూన్ 5 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల జిల్లాలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది సూర్యలంక నగరవనంలో జరిగిన వన మహోత్సవ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు మొక్కలు నాటి కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభోత్సవం చేశారు బాపట్ల జిల్లాలో వన మహోత్సవం సందర్భంగా ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మొక్కలను నరికి వేయడం వలన గ్లోబల్ వార్మింగ్ పెరిగింది సముద్ర మట్టం పెరుగుతోంది మంచు పర్వతాలు కరుగుతున్నాయి ఈ పరిణామాలన్నీ మానవుడి స్వార్థపు నిర్ణయాల ఫలితమే భవిష్యత్ తరాలకు మంచి వాతావరణం అందించాలంటే ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలి అని పిలుపునిచ్చారు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి తీవ్ర ముప్పు ఏర్పడుతోంది నీటి కాలుష్యం భూగర్భజలాల హానితో పాటు క్యాన్సర్ వంటి వ్యాధులకూ ఇది కారణమవుతోంది ప్రజలందరూ తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలి ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాల వాడకాన్ని పెంచాలి అని సూచించారు ఈ కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ డా. సజ్జల హేమలత, జిల్లా అటవీ అధికారి కె. వినోద్ కుమార్, ఆర్డిఓ గ్లోరియా మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి తాసిల్దార్ సలీమా ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం అధికారులు, అతిథులకు అటవీశాఖ జ్ఞాపికలు అందజేశారు

## వెలివెల, పూలపల్లి గ్రామాల్లో ప్రపంచపర్యావరణదినోత్సవం.



**పాలకొల్లు జూన్ 5 ప్రజాజ్యోతి ప్రతినిధి :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్నిపురస్కరించుకుని పాలకొల్లు మండలం వెలివెల,పూలపల్లి గ్రామములో మొక్కలు నాటుట మరియు సింగిల్ యూస్ ప్లాస్టిక్ నివారణ పట్ల అవగాహన ప్రతిజ్ఞా కార్యక్రమము జరిగినది.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ కందుల వెంకటేశ్వర రావు,ఎంపీటీసీ సభ్యులు గెడ్డం కుటుంబరావు,గ్రామ కార్యదర్శిలు,పాలా శారద శ్రీనివాస్,యాళ్ళ సతీష్,గ్రామ టీడీపీ అధ్యక్షుడు కండిబోయిన నాగేశ్వరరావు ,జిన్నూరు పంట కాలువ ఉపాధ్యక్షులు కండిబోయిన నాగరాజు , కొప్పినీడి శ్రీనివాస్ ,శివ కూటమి ప్రభుత్వ నాయకులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగినది.అదేవిదంగా పాలకొల్లు మండలం పూలపల్లి గ్రామ పంచాయితి కార్యాలయం వద్ద మరియు ఇతర ప్రాంతాల్లో ప్రభుత్వం వారు పెట్టిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే ప్రోగ్రాం గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు వివి శ్రీహరి రాజు,గుబ్బల ప్రసాద్ పాలపర్తి చాంద్ రాజ్ ,నున్నబోయిన నాగరాజు, గూడూరి లక్ష్మణ్, గోనేడ రామకృష్ణ స్వామి ,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం




**బద్వేల్ జూన్ 5 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పురపాలక సంఘం పరిధిలో గురువారం నాడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం మరియు హరితంధ్రలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు బద్వేల్ పురపాలక సంఘం నందు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఎన్జీవో కాలనీ ఏరియాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డిఓ చంద్రమోహన్ గారు హాజరయ్యారు. ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆర్డీవో గారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లు శాఖా గ్రంథాలయంలో ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం.




**పాలకొల్లు. ప్రజాజ్యోతి (కొట్టి రామం )**జూన్ 5. జిల్లా శాఖా గ్రంథాలయం ఆదేశానుసారం పాలకొల్లు శాఖా గ్రంథాలయంలో ఏప్రియల్ 28 నుండి నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం గురువారంతో ముగిసింది.. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సమావేశంలో గ్రంథాలయ అధికారి వి శాంత కుమారి 40 రోజులుగా శిక్షణా శిబిరంలో జరిగిన కార్యక్రమాలను వివరించారు. విద్యార్థులకు కథలు కథనాలు సృజనాత్మక అంశాలు బోధించడం విద్యార్థులచే చదివించటం జరిగిందని తెలిపారు.యోగా శిక్షణ, బుట్టల అల్లికలు, బొమ్మల తయారీ వంటి వాటిపై శిక్షణ ఇచ్చామన్నారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించామని తెలిపారు.సమావేశంలో పాల్గొన్న గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వంగా నరసింహారావు పుస్తక రచయిత మాడభూషి కృష్ణ ప్రసాద్, యోగా టీచర్ కె వి వి సత్యనారాయణలను సన్మానించారు. శ్రీకృష్ణదేవరాయ సేవా సమితి అధ్యక్షులు యర్రంశెట్టి వెంకటరత్నం పోటీలలో విజేతలు అయిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఉపాధ్యాయులు జె. రామ లక్ష్మణరావు డి సీతారాం వి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## చిలకలగేడ్డ బాలురు ఆశ్రమం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన రాష్ట్ర జి.సి.సి చైర్మన్ శ్రావణ్ కుమార్.

తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు.



**అనంతగిరి జూన్. 5 ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం.చిలకలగేడ్డ పంచాయతీ కేంద్రం గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల ఆవరణలో గురువారం నాడు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుసో వెరీ సుబ్బారావువలుకలిసి మొక్కలు నాటారు. మానవునికి గాలి.నీరు ఎంత ముఖ్యమో పచ్చదనం.పరిశుభ్రత అంతే ముఖ్యమని చైర్మన్ శ్రావణ్ కుమార్ అన్నారు .పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని. గ్రామాలలో మొక్కలు నాటి పచ్చదనానీ కాపాడాలని అందుకుప్రజలుస్వచ్ఛందంగా ముందుకొచ్చి మొక్కలు నాటే కార్యక్రమాన్ని.ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మజ్జి భీమరాజు. మండల పార్టీ ఉపాధ్యక్షుడు జగన్.నాయకులు బిడ్డ మహేష్. నరేంద్ర. లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని మానేద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం




**కోరుట్ల :** ప్లాస్టిక్ వాడకాన్ని మానేద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే ప్రమోద్ అన్నారు.గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్స వాన్ని పురస్కరించుకొని కోరుట్ల పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ హాజరై మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత, ఆరోగ్యకరమైన పర్యావరణం, ప్రజా ఆరోగ్యనీ మధ్య ఉన్న ముఖ్యమైన సంబంధాన్ని ఈ సందర్భంగా చెప్పారు. "పరిశుభ్రమైన, సురక్షితమైన, స్థిరమైన వాతావరణం మంచి ఆరోగ్యానికి పునాది." పర్యావరణ కాలుష్యం, అటవీ నిర్మూలన మరియు వాతావరణ మార్పు మన అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయిన్నారు. ప్లాస్టిక్ కాలుష్యం తీవ్రమైన పర్యావరణ, ప్రజారోగ్యానికి హాని కలిగిస్తుందని, సులభ విధానాలకు అలవాటు పడి, ప్లాస్టిక్ క్యారి బ్యాగులు, డిస్పోజల్ ప్లేట్స్, డిస్పొ గ్లాసులు, లాంటి వివిధ ప్లాస్టిక్ తయారీలను విచ్చలవిడిగా వాడి, బయట పారేయడం వల్ల, అవి జీర్ణం కాక నేల యొక్క సారాన్ని , నీరు ఇంకే స్వభావాన్ని తగ్గిస్తుందని అన్నారు. అంతేకాకుండా జలాశయం లో చేరి అందులో నివసించే జీవుల శరీరాల్లో కి, తద్వారా మనశరీరంలో కూడా సూక్ష్మ ప్లాస్టిక్ చేరి, క్యాన్సర్, నాడీ సంబంధ వ్యాధులు, మానసిక వ్యాధులు వంటి అనేక ఆరోగ్య సమస్యలను కలిగిస్తున్నాయిని, వీటివల్ల పర్యావరణ సమతుల్యానికి తీవ్రఆటంకం కలుగుచున్నది. 120 మైక్రన్లకంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్లను మాత్రమే అంతకన్నా ఎక్కువ మైక్రాన్లు ఉన్నా ప్లాస్టిక్ కవర్లను ఎట్టి పరిస్తితుల్లో వాడకూడదన్నారు.సహజ వనరులను ఆచితూచి వాడుకోవలెను,ఎట్టి పరిస్థితిలో అనవసరంగా, విచ్చలవిడిగా వినియోగించరాదు భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన పర్యావరణాన్ని అందించడం మనందరి బాధ్యత అని అందుకు ఈ క్షణం నుండి అందరం నడుంబిగించాలన్నారు. మార్కెట్ కు వెళ్లేటప్పుడు సంచి, జ్యూట్ బ్యాగు, మటన్ షాపు వెళ్లేటప్పుడు కచ్చితంగా టిఫిన్ బాక్స్ తీసుకుని వెళ్లి,ప్లాస్టిక్ వాడకాన్ని అదుపుచేయాలని, నీటిని పొదుపుగా వాడుకోవాలని, విద్యుత్తును అనవసరంగా వినియోగిం చవద్దన్నారు. మొక్కలు నాటడం మొక్కలను పరిరక్షించడం మనందరి బాధ్యత తద్వారా వాతావరణ సమ తుల్యానికి సహకరించిన అదుపు చేసిన వాళ్ళమౌతామని, దేశ రాజధాని అయిన డిల్లి లాంటి మెట్రోపాలిటన్ సిటీలో, తీవ్రమైన వాతావరణ కాలుష్యం వల్ల పాఠశాల కు సెలవు ప్రకటించే పరిస్థితులు ఏర్పడుచున్నవని, అక్కడ ఒకరోజు సరి సంఖ్య మరొక రోజు బేసి సంఖ్య నంబర్ ప్లేట్ ఉన్న వాహనాలను మాత్రమే అనుమతించి, కాలుష్యాన్ని అదుపు చేయడం జరుగుతుంది. అక్కడ ఆక్సిజన్ క్లబ్స్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతున్నదన్నారు. అలాంటి పరిస్థితి రాకుండా జాగ్రత్త పడటం మనందరి బాధ్యత అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా యన్.సి.డి. ప్రోగ్రాం అధికారి డా.అర్చన, , కథలాపూర్, అంబారిపేట్, ఐలాపూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారులు డా. సిందుజా, డా. రచన,డా.సమీనా, కోరుట్ల ఏరియా ఆసుపత్రి సుపరిండేంట్ డా. సునీత, వైద్యులు, పర్యవేక్షకులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, జిల్లా వైద్యాధికారులు ,సిబ్బంది శ్రీధర్,భూమేశ్వర్, శంకర్, సీనియర్ ఫార్మసీ సూపర్వైజర్ ఉదయ ప్రసాద్, ధనుంజయ్ భూషణ్, వెంకట్ రమణ ఇందీవర శ్యాం,యన్.సి.డి.కోర్డినేటర్ శ్యాం, గర్భిణీలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రైతు మహోత్సవం కార్యక్రమంలో రైతులు పెద్ద మొత్తంలో భాగస్వాములు కావాలి



**హుస్నాబాద్ :** రైతు మహోత్సవం కార్యక్రమంలో రైతులు పెద్ద మొత్తంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి పిలుపునిచ్చారు నేటి నుండి 7, 8 తేదీలలో రైతు మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించే ఉస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీనిలో చేస్తున్న ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. సిద్దిపేట జిల్లానే కాకుండా కరీంనగర్, హనుమకొండ, జనగామ జిల్లాల నుండి రైతులను ఈ కార్యక్రమానికి తీసుకువచ్చి సాంకేతిక పరికరాలు, పరిజ్ఞానం, సాంకేతికత కూడిన వ్యవసాయం ఏ విధంగా చేయాలి, వాణిజ్య పంటలు ఏ విధంగా ఉంటాయి. ఆయిల్ ఫామ్ పంటలు పండించడం ఎలా అనేవి వర్క్ షాప్స్, డెమో ద్వారా రైతులకు వివరించడం జరుగుతుందని అన్నారు. ఇలా రైతులే కాకుండా ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్స్, శాస్త్రవేత్తలు, వ్యవసాయ కాలేజీల నుండి ప్రొఫెసర్స్, వివిధ వ్యవసాయ సంబంధిత కంపెనీల ప్రతినిధులు, వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, పశు సంవర్ధక శాఖల అధికారులందరూ ఇందులో భాగస్వాములు అవుతున్నారన్నారు. మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతు వేదిక క్లస్టర్ల నుండి జిల్లాలోని అన్ని రైతు వేదికల ద్వారా రైతులను మొబలైజ్ చేసి 6,7,8 తేదీలలో నిర్వహించే ఈ కార్యక్రమానికి బస్సుల ద్వారా రైతులను తీసుకురావడనికి ఏర్పాట్లు చేస్తున్నాము. అదేవిధంగా ఇక్కడ 134 స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నాము. 6, 7, 8 తేదీలలో రైతులు రాగానే వాటిని సందర్శించి అవగాహన పెంచుకొని, ఫామ్ మెకానైజేషన్ కు సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేయడం జరిగింది. లేటెస్ట్ టెక్నాలజీ పై రైతులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. 1000 నుండి 1500 మంది రైతులు సౌకర్యం వంతంగా కూర్చునే సీటింగ్, ఎల్ఈడి స్క్రీన్స్, కూలర్లు మరియు ఏసీ సౌకర్యంతో ప్రత్యేకంగా సిద్ధం చేసిన రైన్ ప్రూఫ్ జర్మన్ హాంగర్ టెంట్ లో ప్రతి అరగంటకు ఒక సెక్షన్ చొప్పున వర్క్ షాప్ నిర్వహించి వ్యవసాయ సంబంధిత వివిధ అంశాల పైన ఆయా నిపుణులతో వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులకు డెమో చూపించడం వారికి అర్థమయ్యే రీతిలో చెప్పడం జరుగుతుందని, రైతులకు త్రాగునీరు, మరుగుదొడ్డి, మధ్యాహ్న భోజనం సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని, వేల మంది రైతులు మరియు ఇతరులు ఈ కార్యక్రమానికి వస్తున్నందున ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా పోలీస్ శాఖకు సూచనలు ఇవ్వడం జరిగింది. విద్యుత్ సరఫరా లో సమస్య రాకుండా విద్యుత్ శాఖ వారికి, ముందస్తు జాగ్రత్తల కోసం ఫైర్ సర్వీస్ వారికి, త్రాగునీరు కోసం ఆర్డబ్ల్యూఎస్ వారికి, శానిటేషన్ పనుల కోసం మున్సిపాలిటీ, ప్లాస్టిక్ నియంత్రణ కొరకు స్టీల్ ప్లేట్లు మరియు స్టీల్ ప్లేట్లను ఏర్పాటుకు పంచాయతీ సిబ్బందికి, భోజనాల కోసం డిఆర్డిఏ ను ఆదేశించడం జరిగిందన్నారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం అందరూ ఈ కార్యక్రమానికి సహకరించి రైతులకు మేలు జరిగేలా చూడాలన్నారు. నాటి నుండి 4500 మంది రైతులతో పాటుగా శాస్త్రవేత్తలు, తదితరులు మొత్తం 6500 మంది పాల్గొంటారని, ఏడవ తేదీ నాడు 4,000 మంది, 8 తేదీ నాడు 4000 మందిని అంచనా వేస్తున్నామని, ఈ కార్యక్రమానికి ఇప్పటికే రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా వస్తున్నారని వారితోపాటు ఇతర ప్రజా ప్రతినిధులను కూడా వ్యక్తిగతంగా ఆహ్వానం పలికామని వారి వీలును బట్టి వచ్చే అవకాశం ఉందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, హుస్నాబాద్ ఏసీపి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వ్యవసాయ శాఖ జయింట్ డైరెక్టర్, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు సంబంధిత శాఖల ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఆరోగ్య శిబిరాలను వినియోగించుకోవాలి


### జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్



**జగిత్యాల :** సమగ్ర ఆరోగ్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్ అన్నారు.. గురువారం జగిత్యాల కొత్త బస్టాండు ప్రాంతాల్లోని కార్మికుల అడ్డాలో సమీకృత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది హెచ్ఐవి ,టీబి, మధుమేహం,రక్తపోటు పరీక్షలను నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్ హాజరై మాట్లాడారు.కార్మికులు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించవద్దని తరచు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.. దీర్ఘకాల వ్యాధులకు మందులు వాడాలని సూచించారు.. సమీకృత ఆరోగ్య శిబిరంలో హెచ్ఐవి, సిఫిలిస్ ,క్షయ వ్యాధి, తోపాటు అసంక్రమిత వ్యాధులు షుగర్ ,బిపి వైరల్ హెపటైటిస్ ఏ,బి,సి, తదితర రక్త పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందని అవసరమైన వారికి మందులు ఇస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మంకిడి శ్రీనివాస్,ఐసిటిసి కౌన్సిలర్ రవీందర్, ఎస్ టి ఎస్ శ్రీనివాస్, స్టాఫ్ నర్స్ అనూష , ఎన్జీవో సిబ్బంది తదితరులు ఉన్నారు..

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



**జగిత్యాల :** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు.జిల్లా లోని సారంగాపూర్ మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు..గురువారం జిల్లాలోని సారంగాపూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపీ సేవలు, ఐపీ సేవలు ,రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ ఐపీ, రికార్డ్స్ మెడికల్ ఫార్మసి పరిశీలించారు.ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకున్నారు.వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు.రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని ఆరా తీశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముందస్తు వర్షాకాలం డెంగ్యూ వైరల్ ఫీవర్లకు మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశిం చారు.. ఎక్స్పైర్ అయినటువంటి మెడిసిన్ ఉండకుండా చూసుకోవాలని, డాక్టర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలోని వున్న పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధు సుధన్, మాత సంరక్షణ అధికారి ముసుకు మహిపాల్ రెడ్డి ఆస్పత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత బాపట్లకై ముందడుగు



**బాపట్ల జూన్ 5 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాపట్ల పట్టణంలో ప్లాస్టిక్ ని నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో బాపట్లలోని ప్లాస్టిక్ విక్రయ షాపులపై ఏఈ ప్రసాదరావు సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణ మున్సిపల్ సిబ్బంది తో కలిసి తనిఖీలు చేపట్టారు అనంతరం ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కల్పిస్తూ దాన్ని పూర్తిగా నివారించేందుకు అధికార యంత్రాంగం కట్టుదిట్టంగా ముందుకు సాగుతోంది పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు సహకరించాలని కమిషనర్ కోరారు

## జూన్ నెలలో 100 ప్రసావాలు జరిగే విధంగా ప్రణాళిక రూపొందించాలి

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్

**కోరుట్ల :** కోరుట్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జూన్ నెలలో 100 ప్రసావాలు జరిగే విధంగా ప్రణాళిక రూపొందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ వైద్య అధికారులకు, వైద్య సిబ్బందికి ఆదేశించారు.గురువారం పట్టణం లోని ఏరియా ఆసుపత్రిలో కథలాపూర్ ,అంభారీ పేట ఓల్డ్, ఐలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, సూపర్వైజర్ లకు,ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలకు జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జూన్ నెలలో 100 గవర్నమెంట్ డెలివరీలు అయ్యేటట్లుగా ప్రోత్సహించాలని దిశా నిర్దేశం చేశారు. దీనికి ప్రతి ఒక్క ఏఎన్ఎం ఆశా కార్యకర్త కృషి చేయాలని సూచించారు. గవర్నమెంట్ హాస్పిటల్స్ లో అన్ని రకాల మౌలిక వసతులను కేటాయించామని ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కోరుట్ల ఏరియా హాస్పిటల్ లో నలుగురు గైనకాలజిస్టులు ఉన్నారని వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. మూడు నెలల ఎక్స్పెక్టెడ్ డెలివరీ డేట్ లిస్టులను సిబ్బందికి అందజేస్తామని తథానుగుణంగా వారికి ఫోన్ కాల్ చేసి హాస్పిటల్ కు రావాల్సిందిగా మా యొక్క సిబ్బంది విజ్ఞప్తి చేస్తారని తెలిపారు. వచ్చిన గర్భవతులను ప్రేమతో ఆహ్వానించి వారికి అన్ని రకాల సేవలు చేయాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి ,కోరుట్ల ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ సునీత, ఆర్ఎంవో వినోద్ కుమార్, గైనకాలజిస్టులు శ్రీలత,విజయ్ లక్ష్మి,చైతన్య సుధా, వైద్యాధికారులు శ్రీనివాస్, గంగాధర్, సూపర్వైజర్లు తులసి వెంకటరమణ, ధనంజయ , భూషణ్, శ్రీధర్, ఉదయ ప్రసాద్,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులూ కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాలి

**కరీంనగర్ :** ఆధునిక కాలంలో కంప్యూటర్ వినియోగం అత్యవసర మైనది అని విద్యార్థులు కంప్యూటర్ పై పట్టు పెంచుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కలెక్టరేట్ లోని చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బేసిక్ కంప్యూటర్ స్కిల్స్, ఫోటోషాప్ పై నిర్వహించిన సమ్మర్ క్యాంప్ శిక్షణ తరగతులు ముగిశాయి. గురువారం శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఫోన్ కు దూరం ఉండి పుస్తకాలకు దగ్గర ఉండాలని విద్యార్థులకు సూచించారు. చదువు, క్రమశిక్షణను నమ్ముకుంటే ఉన్నత స్థానాలకు ఎదుగుతామని.. దీంతో సమాజంలో గౌరవం వస్తుందన్నారు. ప్రతిరోజు కంప్యూటర్ పై ప్రాక్టీస్ చేయాలన్నారు. హోంవర్క్ గా ఒక పేజీ టైప్ చేసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారు చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. ఇది భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందన్నారు.త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఇంటర్ విద్యార్థులకు కూడా కంప్యూటర్ పై శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా నియంత్రణ అధికారి అశోక్ రెడ్డి, ప్రాంతీయ శిక్షణ కేంద్రం మేనేజర్ వెంకట రాంబాబు, ప్రోగ్రాం ట్రైనర్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## మాగంటి గోపీనాధ్‌కు తీవ్ర అస్వస్థత

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి క్రిటికల్ గా ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గుండె సమస్యతో బాధ పడుతున్న ఆయన.. గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం సీరియస్ గా ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నారు.

**మాగంటి రాజకీయ నేపథ్యం?**


మాగంటి గోపీనాథ్ 1983లో తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. పార్టీలో పలు బాధ్యతలను నిర్వర్తించారు. టీడీపీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కూడా పని చేశారు.2014లో జరిగిన తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ తరపున జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గం నుంచి తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తరువాత బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 20218, 2023 ఎన్నికల్లో ఆ పార్టీ తరపున పోటీ చేసి విజయం సాధించారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కూడా ఉన్నారు.

## ఒక్క నిమిషం ఆలస్యమైన నో ఎంట్రీ

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లా కాలేజీల్లో 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి వివిధ న్యాయ విద్య కోర్సుల్లో ప్రవేశాలకు జూన్ 6వ తేదీన లాసెట్ నిర్వహించనున్న సంగతి తెలిసింది. ఇప్పటికే పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జూన్ 6వ తేదీన మూడు విడతలుగా ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు జరగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 57,715 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు.మూడేళ్ల ఎల్ఎల్‌బీ కోర్సుకి 41,210 మంది, అయిదేళ్ల ఎల్ఎల్‌బీకి (ఇంటర్ విద్యార్హతతో రాసే ప్రవేశ పరీక్ష) 11,695 మంది, రెండేళ్ల ఎల్ఎల్ఎం కోర్సుకు 4,810 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికే ఈ పరీక్షల హాల్ టికెట్లను కూడా జారీ చేశారు. వీరందరికీ శుక్రవారం (జూన్ 6) రాత పరీక్ష నిర్వహించనున్నట్లు లాసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బి విజయలక్ష్మి తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమతోపాటు హాల్‌టికెట్లు తప్పనిసరిగా తీసుకురావాలని, ఒక్క నిమిషం ఆలస్యమైన అనుమతించేది లేదని ఆమె స్పష్టం చేశారు.

**జూన్ 23 వరకు ఎస్సీ మహిళా గురుకుల డిగ్రీ ప్రవేశాల దరఖాస్తు గడువు**

తెలంగాణ ఎస్సీ మహిళా గురుకుల డిగ్రీ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికిగానూ ప్రవేశాలకు అర్హులైన విద్యార్థినుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ ఇప్పటికే విడుదలైంది. ఆసక్తి కలిగిన విద్యార్థినులు జూన్ 23వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ గురుకుల సొసైటీ కార్యదర్శి అలగు వర్షిణి ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుతో పాటు పదోతరగతి మార్కుల మెమో, ఇంటర్‌మార్కుల మెమోను జత చేయాలని, అలాగే ఈ ఏడాది జనవరి 1 తరువాత జారీ చేసిన ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రాలు, ఐదు పాస్‌పోర్టు ఫొటోలు తీసుకుని సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. ఇందుకు సంబంధించిన మరిన్ని వివరాలకు గురుకుల వెబ్‌సైట్‌తోపాటు 040-23391598 ఫోన్ నంబరును



# ఊపిరితిత్తులలో కఫం క్లీన్ అవ్వాలా.. ఈ ఇంటి చిట్కాలు పనిచేస్తాయి!

మారుతున్న వాతావరణం, అనారోగ్యం.. ముఖ్యంగా జలుబు, దగ్గు, గొంతులో కఫం, శ్లేష్మం వంటి సమస్యలతో చాలామంది ఇబ్బంది పడుతుంటారు. ఊపిరితిత్తుల్లో పేరుకుపోయిన కఫం శ్వాస తీసుకోవడాన్ని కష్టతరం చేస్తుంది. దీనికి తక్షణ ఉపశమనం పొందడానికి మందులతో పాటు కొన్ని అద్భుతమైన సహజ సిద్ధమైన ఇంటి చిట్కాలున్నాయి. మారుతున్న వాతావరణం మన ఆరోగ్యంపై నేరుగా ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా ఈ రోజుల్లో వాతావరణం తరచుగా వేడిగా, కొన్నిసార్లు అకస్మాత్తుగా వర్షాలు పడటంతో రోగనిరోధక శక్తి బలహీనపడి, త్వరగా అనారోగ్యానికి గురవుతున్నాం. ఉష్ణోగ్రతలో ఆకస్మిక మార్పులు శ్వాసకోశ వ్యవస్థను ప్రభావితం చేసి, జలుబు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని పెంచుతాయి. దీనివల్ల జలుబు, ముక్కు దిబ్బడ, గొంతు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లాంటి సమస్యలు వస్తాయి. ఈ సమస్యలను సమర్థవంతంగా తగ్గించుకునేందుకు కొన్ని సహజ పద్ధతులు ఉన్నాయి. అల్లం: ఇది వాయుమార్గాల్లో వాపును తగ్గించి, కఫం పలుచబడటానికి సహాయపడుతుంది.పసుపు: దీనిలోని యాంటీఆక్సిడెంట్ గుణాలు శరీరంలో మంటను తగ్గించి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి.తేనె: తేనె సహజ కఫహర గుణాలను కలిగి ఉంటుంది.వెల్లుల్లి: ఇది శ్వాసకోశాన్ని శుభ్రం చేసే శక్తిని కలిగి ఉంది. మీ ఆహారంలో వెల్లుల్లిని చేర్చుకోవడం మంచిది. తేనె, నీళ్లతో చికిత్స:గోరువెచ్చని నీటిలో తేనె, చిటికెడు నల్ల మిరియాల పొడి, కొద్దిగా ఏలకుల పొడి కలిపి తాగడం వల్ల శరీరంలో పేరుకుపోయిన కఫం పలుచబడుతుంది. రోజుకు నాలుగు లేదా ఐదు సార్లు దీనిని తీసుకోవడం వల్ల గొంతు సమస్యలు, ఊపిరితిత్తులలో పేరుకుపోయిన కఫం తగ్గుతుంది. ఆవిరి పీల్చడం: ఆవిరి పీల్చడం వల్ల వాయునాళాలు తేమగా మారతాయి. దీంతో కఫం సులభంగా బయటకు వస్తుంది. వేడి నీటిలో కొన్ని చుక్కల యూకలిప్టస్ నూనె కలిపి ఆవిరి పీల్చడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. మూలికా టీ: పుదీనా, సేజ్ లాంటి మూలికలతో తయారుచేసిన టీ కఫం సమస్యను తగ్గించడంలో సహాయపడుతుంది. అవి శ్వాసకోశాన్ని శుభ్రం చేస్తాయి. కొవ్వు, చక్కెర, చల్లని ఆహార పదార్థాల తీసుకోవడం తగ్గించండి.

# ఆరోగ్య చింతలన్నీ తీర్చే



వేసవిలో చింత కాయలు కోసి జేబులో నింపుకుని తినడం.. ఆనక పళ్లు పులిసి భోజనం చేయలేక ఇబ్బంది పడటం దాదాపు ప్రతి ఒక్కరికీ బాల్యంలో అనుభవమే. అయితే చింతకాయలేకాదు. చింతాకు మీరెప్పుడైనా తిన్నారా? ముఖ్యంగా చింతాకు పలు రకాల ఆరోగ్య సమస్యలకు దివ్యౌషధంలా పనిచేస్తుందట. మనలో చాలా మందికి చిన్న తనంలోని మధుర స్మృతుల్లో చింతకాయలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. వేసవిలో చింత కాయలు కోసి జేబులో నింపుకుని తినడం.. ఆనక పళ్లు పులిసి భోజనం చేయలేక ఇబ్బంది పడటం దాదాపు ప్రతి ఒక్కరికీ అనుభవమే. అయితే చింతకాయలేకాదు. చింతాకు మీరెప్పుడైనా తిన్నారా? ముఖ్యంగా చింతాకు పలు రకాల ఆరోగ్య సమస్యలకు దివ్యౌషధంలా పనిచేస్తుందట. ముఖ్యంగా మలేరియా, డయాబెటిస్, రక్తహీనత వంటి పలు ఆరోగ్య సమస్యలను నివారించే శక్తి వీటికి ఉంటుంది. ఇక వచ్చేది వర్షాకాలం కాబట్టి, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మందులకు బదులు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా సురక్షితంగా ఉండొచ్చు. చింతాకు వర్షాకాలంలో వచ్చే ఆరోగ్య చింతలన్నీ తీరుస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. చింత ఆకుల రసం మలేరియాకు కారణమయ్యే ప్లాస్మోడియం ఫాల్సిపరం అనే సూక్ష్మజీవుల పెరుగుదలను నిరోధించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి, ఈ ఆకుల రసాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మలేరియా రాకుండా నిరోధించవచ్చు.మధుమేహం ఉన్నవారు తమ ఆహారంలో చింతాకులను చేర్చుకోవడం ద్వారా శరీరంలోని గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించవచ్చు.ఇందులో ఉండే సహజ పదార్థాలు ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి.చింతాకులు శరీరానికి ఉత్తేజాన్నిచ్చే లక్షణాలను కలిగి ఉంటాయి. అవి రక్తహీనత, అలసట వల్ల కలిగే వ్యాధుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. అంతేకాకుండా ఈ ఆకుల నుంచి తయారుచేసిన కషాయం లేదా రసం తాగడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.చింతాకులలో విటమిన్ సి (ఆస్కార్బిక్ ఆమ్లం) పుష్కలంగా ఉంటుంది. ఇది స్కర్వీ అనే వ్యాధిని నివారిస్తుంది. శరీరంలో విటమిన్ సి లోపం వల్ల కలిగే మలినాలు, ఇన్ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది.గాయాలు లేదా చర్మ ఇన్ఫెక్షన్లపై చింతపండు ఆకుల రసాన్ని పూయడం వల్ల అవి వేగంగా నయం అవుతాయి. ఇందులో ఉండే క్రిమినాశక లక్షణాలు చర్మంపై రక్షణ కవచంగా పనిచేస్తాయి.చింతపండు రసం తీసుకోవడం వల్ల పాలిచ్చే తల్లులలో పాల ఉత్పత్తి పెరుగుతుంది. ఇది పాల నాణ్యతను కూడా మెరుగుపరుస్తుంది. ఇది శిశువు ఆరోగ్యకరమైన పెరుగుదలకు కూడా సహాయపడుతుంది. చింతపండు ఆకులు పీరియడ్స్ సమయంలో నొప్పి, అసౌకర్యం నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఈ ఆకులను ఆహారంలో తీసుకోవడం వల్ల గర్భాశయ నొప్పి కూడా తగ్గుతుంది.దీనితో పాటు చింతపండు ఆకులు మూత్రపిండాల ఆరోగ్యానికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఈ ఆకులు మూత్ర నాళాన్ని శు భ్రంగా ఉంచడంలో, మూత్రపిండాలలో రాళ్ళు ఏర్పడకుండా నిరోధించడంలో సహాయపడతాయి.చింతపండు ఆకులు శరీరంలో వాయువు, పిత్తం, కఫం సమతుల్యతను కాపాడటానికి సహాయపడతాయి.

# ఈ రోగం తెలియకుండానే కాటేస్తుంది

భారతదేశంలో ప్రతి సంవత్సరం ఫ్యాటీ లివర్ వ్యాధి కేసులు భారీగా పెరుగుతున్నాయి. చాలా సందర్భాలలో, ఫ్యాటీ లివర్ ప్రారంభ లక్షణాలు గుర్తించబడవు.. ఇలాంటి పరిస్థితుల్లో ఈ వ్యాధి తీవ్రమయ్యే అవకాశం పెరుగుతుంది.. కొన్ని సార్లు వైద్య అత్యవసర పరిస్థితి కూడా ఏర్పడవచ్చు. భారతదేశంలో ప్రతి సంవత్సరం ఫ్యాటీ లివర్ వ్యాధి కేసులు భారీగా పెరుగుతున్నాయి. చాలా సందర్భాలలో, ఫ్యాటీ లివర్ ప్రారంభ లక్షణాలు గుర్తించబడవు.. ఇలాంటి పరిస్థితుల్లో ఈ వ్యాధి తీవ్రమయ్యే అవకాశం పెరుగుతుంది.. కొన్ని సార్లు వైద్య అత్యవసర పరిస్థితి కూడా ఏర్పడవచ్చు.. ఫ్యాటీ లివర్ (కొవ్వు కాలేయం) అంటే కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం.. చాలా మందిలో దీని లక్షణాలను త్వరగా గుర్తించలేము.. కానీ కొన్నిసార్లు కడుపు నొప్పి, నీరసం, అలసట వంటి లక్షణాలు కనిపించవచ్చు. కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం వల్ల కాలేయం వాపుకు.. మచ్చలకు దారితీస్తుంది.. ఇది తీవ్రమైన సందర్భాల్లో కాలేయ వైఫల్యానికి దారితీయవచ్చు. అయితే.. ఫ్యాటీ లివర్ ను రెండు రకాలుగా విభజిస్తారు.. నాన్–ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్.. ఇది ఆల్కహాల్ తక్కువగా తీసుకోవడం లేదా తాగని వారిలో కనిపిస్తుంది.. ఇది కాలేయంలో కొవ్వు పేరుకుపోవడానికి కారణమవుతుంది. ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్.. ఇది అధికంగా ఆల్కహాల్ తాగేవారిలో కనిపిస్తుంది. ఊబకాయం, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, అధిక ఆల్కహాల్ వినియోగం, కొన్ని రకాల మందులు దీనికి ప్రధాన కారణం.. ఫ్యాటీ లివర్ అనేది ఒక వ్యాధి.. కావున దీని ప్రారంభ లక్షణాలను తెలుసుకోవాలి. మీకు కడుపులో కుడి వైపున నొప్పి ఉండి, అది చాలా కాలం పాటు కొనసాగితే, అది ఫ్యాటీ లివర్ లక్షణం కావచ్చు. దీనిని విస్మరించకూడదంటున్నారు వైద్య నిపుణులు.. ఫ్యాటీ లివర్ యొక్క ప్రారంభ లక్షణాల గురించి మాట్లాడుకుంటే.. మొదట మీకు కడుపులో కుడి ఎగువ భాగంలో నొప్పి అనిపించవచ్చు. ఇది ప్రారంభంలో తేలికగా ఉంటుంది. కాలేయంలో కొవ్వు అధికంగా పేరుకుపోవడం వల్ల వాపు వస్తుంది.. దీనివల్ల కడుపులో కుడి ఎగువ భాగంలో తేలికపాటి లేదా మితమైన నొప్పి వస్తుంది. ఈ నొప్పి నిరంతరం కొనసాగవచ్చు లేదా అప్పుడప్పుడు పెరుగుతుంది. కొన్నిసార్లు సూది గుచ్చినట్లుగా నొప్పి కూడా అనిపించవచ్చు. మీ ఆకలి తగ్గిపోయి, మునుపటితో పోలిస్తే బరువు తక్కువగా ఉంటే.. ఇది ఫ్యాటీ లివర్ లక్షణం కావచ్చు. ఫ్యాటీ లివర్ జీర్ణవ్యవస్థను ప్రభావితం చేస్తుంది. దీనివల్ల ఆకలి తగ్గుతుంది. దీనితో పాటు, బరువు తగ్గడం కూడా ఉండవచ్చు.. కానీ ఈ లక్షణం అందరికీ కనిపించదు. కొంతమందిలో ఫ్యాటీ లివర్ లక్షణాలు తీవ్రంగా ఉంటాయి. శరీరంలో బిలిరుబిన్ పెరుగుదల వల్ల చర్మం, కళ్ళు పసుపు రంగులోకి మారుతాయి. ఇది లివర్ హెపటైటిస్ ప్రారంభ లక్షణం కావచ్చు. దీనిని విస్మరించకూడదు. కొవ్వు కాలేయం (ఫ్యాటీ లివర్) కొంతమంది శరీరంలో ద్రవ సమతుల్యతను దెబ్బతీస్తుంది. దీని వలన కాళ్ళలో వాపు వస్తుంది. ఒక వ్యక్తి కాళ్ళలో వాపు ఉండి.. అది సుధీర్ఘకాలంపాటు కొనసాగితే, ఈ సందర్భంలో వైద్యుడిని సంప్రదించాలి.



# ఈ పండ్లను రాత్రిపూట ముట్టుకోకండి?

ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లు చాలా ముఖ్యమైనవి. కానీ అన్ని పండ్లను ఎప్పుడైనా తినొచ్చు అనుకోవడం తప్పు. ముఖ్యంగా రాత్రివేళల్లో కొన్ని పండ్లు తినడం వల్ల మన ఆరోగ్యానికి మంచిది కాదు. సిట్రస్ పండ్లు.. నారింజ, బత్తాయి, నిమ్మకాయ వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇవి మన శరీరానికి మంచి యాంటీఆక్సిడెంట్ లా పనిచేస్తాయి. కానీ రాత్రి పడుకునే ముందు తింటే ఎసిడిటీ ఎక్కువయ్యే అవకాశం ఉంది. కడుపులో మంటగా అనిపించవచ్చు. అందుకే వీటిని నిద్రపోయే ముందు తినకూడదు. పుచ్చకాయలో నీరు చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది వేసవిలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. కానీ రాత్రి సమయంలో తింటే నిద్రకు ఇబ్బంది కలగవచ్చు. మూత్రం ఎక్కువగా వస్తుంది కాబట్టి నిద్రలో లేవాల్సి వస్తుంది. దీనివల్ల నిద్ర సరిగ్గా పట్టదు.అరటి పండులో కార్బోహైడ్రేట్లు, సహజమైన చక్కెరలు ఎక్కువగా ఉంటాయి. ఇవి శక్తిని ఇస్తాయి. కానీ రాత్రివేళ తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం వల్ల నిద్ర పట్టకపోవచ్చు. శరీరం ప్రశాంతంగా విశ్రాంతి తీసుకోవాలంటే.. అరటి పండు వంటివి దూరంగా ఉంచడం మంచిది.చెర్రీలలో మెలటోనిన్ ఉండటం వల్ల నిద్రకు సహాయం చేస్తాయని అనుకుంటారు. కానీ వాటిలో ఉండే చక్కెరలు కొన్నిసార్లు అరుగుదలకు సమస్యలు కలిగించవచ్చు. కడుపులో ఇబ్బంది కలగవచ్చు. అందుకే చెర్రీలను రాత్రివేళల్లో తక్కువగా తినడం మంచిది. పైనాపిల్ తినడం వల్ల కడుపు శుభ్రంగా ఉండటం సహజమే. కానీ ఇది కొంతమందిలో గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలకు కారణం కావచ్చు. రాత్రి పడుకునే ముందు తింటే ఇది కడుపులో ఇబ్బందిని కలిగించే అవకాశం ఉంది. అలాంటి సమయంలో దీన్ని తినకపోవడం మంచిది.ద్రాక్ష పండ్లలో సహజంగా షుగర్ ఉంటుంది. ఇవి శరీరానికి కొద్దిగా శక్తిని ఇస్తాయి. అయితే నిద్రకు ముందు వీటిని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగిపోవచ్చు. దీని వల్ల నిద్ర సరిగ్గా పట్టదు.వేసవిలో అందరూ ఇష్టపడే మామిడి పండ్లలో షుగర్ స్థాయి ఎక్కువగా ఉంటుంది. రాత్రిపూట ఈ పండ్లను ఎక్కువగా తీసుకుంటే శరీరంలో వేడి పెరగడం, షుగర్ స్థాయిలు పెరగడం వంటి సమస్యలు రావచ్చు. ఆరోగ్యంగా జీవించాలంటే సరైన సమయంలో సరైన ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యం. రాత్రి వేళల్లో తేలికగా.. త్వరగా అరిగే ఆహారాన్నే తీసుకోవడం మంచిది. పైన చెప్పిన పండ్లను ఎక్కువగా లేదా తక్కువగా తినాలన్నా.. రాత్రి పడుకునే ముందు కాకుండా కొంచెం ముందుగానే తినడం మంచిది.



# బిజినెస్

## అదానీ ఎయిర్‌పోర్ట్స్ హెూల్డింగ్స్‌కు రూ. 6400 కోట్ల నిధులు




తదుపరి దశ విస్తరణ కోసం వివిధ అంతర్జాతీయ ఆర్థిక సంస్థల కన్సార్షియం నుంచి 75 కోట్ల డాలర్ల (రూ.6,400 కోట్లు) నిధులు సమీకరించినట్టు అదానీ ఎయిర్‌పోర్ట్స్ హెూల్డింగ్స్ లిమిటెడ్ (ఏఏహెచ్‌ఎల్) ప్రకటించింది. కన్సార్షియంలో ఫస్ట్ అబూ దభీ బ్యాంక్, బార్‌క్లేస్, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంకులున్నాయి. 40 కోట్ల డాలర్ల (రూ.3,400 కోట్లు) ప్రస్తుత రుణభారం తగ్గించుకోవడంతో పాటు విమానాశ్రయాల వ్యాపారం, ఈ వ్యాపారానికి అనుబంధంగా గల నాన్ ఏరో వ్యాపారాల విస్తరణకు ఈ నిధులు ఉపయోగించుకోనున్నట్టు కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రధానంగా అహ్మదాబాద్, లఖ్‌నవ్, మంగళూరు, జైపూర్, గువాహటి, తిరువనంతపురం విమానాశ్రయాలను విస్తరించనున్నట్టు పేర్కొంది. ప్రస్తుతం తమ నిర్వహణలోని విమానాశ్రయాల వార్షిక ప్రయాణికుల రవాణా సామర్థ్యం 9.4 కోట్లుండగా దాన్ని 11 కోట్లకు పెంచుతామని తెలియచేసింది. 2040 నాటికి దశలవారీగా ఈ సామర్థ్యాన్ని 30 కోట్లకు పెంచడం తమ లక్ష్యమని కంపెనీ సీఈఓ అరుణ్ బన్సల్ తెలిపారు. త్వరలోనే ప్రారంభం కానున్న నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం సామర్థ్యం తొలి దశలో రెండు కోట్లుంటుందని, దశలవారీగా దాన్ని 9 కోట్లకు చేర్చాలనుకుంటున్నామని ఆయన చెప్పారు.

## మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు



ఏప్రిల్ నెలలో ఏకంగా లక్ష దాటిన పసిడి ధరలు.. ఆ తర్వాత తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి.. ఇటీవల కాలంలో లక్ష నుంచి 95వేల వరకు దిగొచ్చిన పసిడి ధరలు.. ఆ తర్వాత కొన్ని రోజుల్లోనే 99 వేలు దాటింది. పసిడి, వెండికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది.. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి తగ్గితే.. మరికొన్ని సార్లు పెరుగుతూ వస్తుంటాయి.. అయితే.. ఇటీవల కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా బంగారం ధరలు భారీగా పెరిగాయి.. ఏప్రిల్ నెలలో ఏకంగా లక్ష దాటిన పసిడి ధరలు.. ఆ తర్వాత తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి.. ఇటీవల కాలంలో లక్ష నుంచి 95వేల వరకు దిగొచ్చిన పసిడి ధరలు.. ఆ తర్వాత కొన్ని రోజుల్లోనే 99 వేలు దాటింది. ఈ క్రమంలోనే.. తాజాగా బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి.. జూన్ 05 2025 గురువారం ఉదయం వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర 99,180 ఉండగా.. 22 క్యారెట్ల ధర 90,910 గా ఉంది. 10గ్రాముల గోల్డ్ ధరపై రూ.10 మేర పెరిగింది. వెండి కిలో ధర రూ.100 పెరిగి.. రూ.1,02,100లుగా ఉంది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,180గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.90,910 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,13,100లుగా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,180 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.90,910లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,13,100 లుగా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,330, 22 క్యారెట్ల ధర రూ.91,060 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,02,100లుగా ఉంది.ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.99,180, 22 క్యారెట్ల ధర రూ.90,910 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,02,100లుగా ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.99,180, 22 క్యారెట్ల ధర రూ.90,910 లుగా ఉంది. వెండి ధర కిలో రూ.1,13,100లుగా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.99,180, 22 క్యారెట్ల ధర రూ.90,910 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,02,100 లుగా ఉంది.

# అమెరికా వృద్ధికి ట్రంప్ దెబ్బ



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆర్థిక విధానాలు ఆ దేశ వృద్ధితో పాటు ప్రపంచ జీడీపీపైనా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఓఈసీడీ) వెల్లడించింది. ట్రంప్ టారిఫ్‌లతో ఈ ఏడాది ప్రపంచ ఆర్థిక వృద్ధి నెమ్మదిస్తోందని ఓ రిపోర్ట్‌లో తెలిపింది. 2025లో అమెరికా ఆర్థిక వ్యవస్థ పెరుగుదల 1.6 శాతానికే పరిమితం కానుందని అంచనా వేసింది. 2026లో మరింత తగ్గి 1.5 శాతంగా ఉండొచ్చని విశ్లేషించింది. ఇంతక్రితం మార్చిలోని 2.2 శాతం వృద్ధి అంచనాలతో పోల్చితే ఇది చాలా తక్కువ కావడం విశేషం. 2025, 2026లో ప్రపంచ వృద్ధి రేటు 2.9 శాతానికి మందగించొచ్చని తెలిపింది. ఇంతక్రితం ఈ అంచనా వరుసగా 3.1 శాతం, 3 శాతంగా ఉంది. ముఖ్యంగా అమెరికా, కెనడా, మెక్సికో లాంటి ప్రధాన ఆర్థిక వ్యవస్థలు నెమ్మదించడం ద్వారా గ్లోబల్ వృద్ధిపై ప్రతికూల ప్రభావం పడనుంది. "ప్రపంచ దృక్పథం, భవిష్యత్తు మరింత సవాలుగా మారుతోంది. ప్రస్తుత హెచ్చు సుంకాల స్థాయిలు కొనసాగితే అవి వృద్ధి అవకాశాలను మరింత క్షీణింపజేస్తాయి. పెరుగుతున్న వాణిజ్య అడ్డంకులు, పడిపోతున్న వినిమయం, వ్యాపార విశ్వాసం, కఠినమైన ఆర్థిక పరిస్థితులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై మరింత భారాన్ని మోపనున్నాయి." అని ఓఈసీడీ పేర్కొంది. ఇటీవలి వారాల్లో అమెరికా వాణిజ్య విధానంలో మరింత గందరగోళం చోటు చేసుకుంది. ఉక్కు సుంకాలను 50 శాతం రెట్టింపు చేయాలని ట్రంప్ నిర్ణయించిన విషయాన్ని గుర్తు చేసింది. "యూఎస్ వాణిజ్య విధాన అనిశ్చితి తీవ్ర స్థాయికి చేరింది. దీంతో ప్రతీ దేశంపై ప్రభావం పడటంతో గ్లోబల్ వృద్ధి రేటు అంచనాలకు కోత పెట్టాం. ఇది బలహీనమైన పెట్టుబడి, వినియోగానికి దారితీసింది మొత్తం ఆర్థిక కార్యకలాపాల సూచికలు దెబ్బతిన్నాయి. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు పెరుగుతున్నాయి." అని ఓఈసీడీ చీఫ్ ఎకనామిస్ట్ అల్వరో పెరియిరా పేర్కొన్నారు.

## మార్కెట్ కుప్పకూలడం ఖాయం..
# రాబర్ట్ కియోసాకి వార్నింగ్




రచయిత రాబర్ట్ కియోసాకి ఈ వేసవిలో "చరిత్రలో అతిపెద్ద మార్కెట్ క్రాష్" సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. స్టాక్‌లు, బాండ్లకు బదులుగా బంగారం, వెండి, బిట్‌కాయిన్ వంటి ప్రత్యామ్నాయ ఆస్తులలో పెట్టుబడి పెట్టాలని సూచించారు. సాంప్రదాయ ఆర్థిక వ్యవస్థ నుండి దూరంగా ఉండి, స్వావలంబన పొందడంపై ఆయన దృష్టి సారించారు. అత్యధికంగా అమ్ముడైన వ్యక్తిగత ఫైనాన్స్ పుస్తకం రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి "చరిత్రలో అతిపెద్ద మార్కెట్ క్రాష్" ఈ వేసవిలో ప్రారంభమవుతుందని హెచ్చరించారు. పెట్టుబడిదారులను స్టాక్‌లు, బాండ్ల నుండి బయటకు వెళ్లి బంగారం , వెండి, బిట్‌కాయిన్ వంటి ప్రత్యామ్నాయ ఆస్తుల్లో పెట్టుబడి పెట్టుకోవాలని కోరారు. ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ.. "నేను హెచ్చరించలేదని చెప్పకండి. నా పుస్తకం రిచ్ డాడ్స్ ప్రాఫసీ (2013)లో ఊహించినట్లుగా చరిత్రలో అతిపెద్ద క్రాష్ రాబోతోంది. క్రాష్ సమయం ఇప్పుడు, ఈ వేసవి అంతా ఉంటుందని నేను భయపడుతున్నాను." "స్టాక్, బాండ్ మార్కెట్లు కుప్పకూలినప్పుడు లక్షలాది మంది, ముఖ్యంగా నా తరం బూమర్లు తుడిచిపెట్టుకుపోతారు" అని కియోసాకి హెచ్చరించారు. అదే సమయంలో "ముందుకు సాగే లక్షలాది మంది చాలా ధనవంతులు కావచ్చు, మీకు తెలిసినట్లుగా.. మీరు చాలా ధనవంతులు అయ్యే వారిలో ఒకరిగా ఉండాలని నేను కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. ఈ తిరోగమనం ఈక్విటీలు, బాండ్లకే పరిమితం కాదని కియోసాకి అన్నారు. "ఈ వేసవిలో, స్టాక్, బాండ్, రియల్ ఎస్టేట్ మార్కెట్లు కుప్పకూలినప్పుడు.. బిలియన్ల మంది బంగారం, వెండి, బిట్‌కాయిన్‌ల వైపు చూస్తారు" అని ఆయన రాశారు. కాగితపు పెట్టుబడుల కంటే భౌతిక ఆస్తులకే తన ప్రాధాన్యతను పునరుద్ఘాటిస్తూ.. రేపు నేను నా స్థానిక బంగారం, వెండి డీలర్ వద్దకు వెళ్లి నిజమైన వెండిని కొనుగోలు చేస్తానని అన్నారు. కియోసాకి తన అనుచరులను తక్షణ చర్య తీసుకోవాలని కోరారు. "వెండి ధర ఔన్సుకు దాదాపు 35 డాలర్లుగా ఉంది, అంటే ప్రపంచంలో ఎక్కడైనా దాదాపు ప్రతి ఒక్కరూ.. ధనవంతులు అయ్యే అవకాశం ఉంది.. లక్షలాది మంది పేదలు అవుతారు." "రేపు మీరు ఏమి చేయబోతున్నారు.. ధనవంతులు అవుతారా లేదా పేదవారు అవుతారా? దయచేసి ధనవంతులు కావడానికి ఎంచుకోండి. జాగ్రత్తగా ఉండండి." అని అన్నారు. సాంప్రదాయ ఆర్థిక వ్యూహాల నుండి దూరంగా ఉండాలని పిలుపునిస్తూ, ఆస్తుల సేకరణ వ్యవస్థాపకత ద్వారా వ్యక్తులు స్వావలంబన పొందాలని ఆయన కోరారు.

# ఈసారీ రెండో రౌండ్‌లోనే..
# వరుసగా నిరాశపరుస్తున్న తెలుగుతేజం!



ఒలింపిక్ విజేత పీవీ సింధుకు మరోసారి నిరాశే మిగలింది. ఈ సీజన్‌లో ఒక్క టైటిల్ అయినా గెలవాలనే కసితో ఉన్న ఆమె మరోసారి రెండో రౌండ్ దాటలేకపోయింది. ఈమధ్యే మలేషియా మాస్టర్స్‌లో తొలి రౌండ్‌లోనే వెనుదిరిగిన భారత షట్లర్.. ఇండోనేషియా ఓపెన్‌లోనూ ఉసూరుమనిపించింది. గెలవాల్సిన మ్యాచ్‌లో పట్టుకోల్పోయి రెండో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. తొలి రౌండ్‌లో చిరకాల ప్రత్యర్థి నొజొమి ఒకుహరకు చెక్ పెట్టిన సింధు.. రెండో రౌండ్‌లో అదే దూకుడును కనబరచలేకపోయింది. గురువారం ఉత్కంఠగా సాగిన పోరులో వరల్డ్ నంబర్ 8 పొర్నొపవీ చౌచువాంగ్ (థాయ్‌లాండ్) చేతిలో సింధు కంగుతిన్నది. తొలి సెట్‌ను గెలుచుకున్న తర్వాత ప్రత్యర్థికి అవకాశం ఇచ్చి వెనకబడింది. 78 నిమిషాల పాటు సాగిన పోరులో 22-20, 1021, 18-21తో సింధు పరాజయం మూటగట్టుకుంది.

**సంతోషంగానే ఉన్నా..**

'నేను ఈ మ్యాచ్ కచ్చితంగా గెలవాలనుకున్నా. మూడో సెట్‌లో 16-13తో ఆధిక్యంలో ఉన్నా. కానీ, ఆ తర్వాత నియంత్రణ కోల్పోయాను. అక్కడి నుంచి పొర్నపవీ దూకుడుగా ఆడి ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే.. 18 ఆల్ చేసి పోటీలోకి వచ్చాను. ఆ సమయంలో మ్యాచ్ ఎవరైనా గెలిచే అవకాశముంది. మొత్తంగా నా ప్రదర్శన పట్ల సంతోషంగానే ఉన్నాను. ఈరోజు విజయం సాధించి ఉంటే బాగుండేది. ఈ ఓటమితో చాలా విషయాలు నేర్చుకున్నాను. ఇక త్వరలో జరుగబోయే టోర్నమెంట్‌పై దృష్టి సారిస్తాను' అని మ్యాచ్ అనంతరం సింధు తెలిపింది.

# స్పోర్ట్స్

## భారత్‌తో తొలి టెస్ట్ కోసం ఇంగ్లండ్ జట్టు ప్రకటన.. కీలక ఆటగాడు దూరం





జూన్ 20 నుంచి లీడ్స్ వేదికగా టీమిండియాతో జరుగబోయే తొలి టెస్ట్ కోసం 14 మంది సభ్యుల ఇంగ్లండ్ జట్టును ఇవాళ (జూన్ 5) ప్రకటించారు. ఈ జట్టుకు కెప్టెన్‌గా బెన్ స్టోక్స్ ఎంపిక? కాగా.. పేసర్ జేమీ ఓవర్టన్ దాదాపు మూడేళ్ల తర్వాత టెస్ట్ జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. ఈ జట్టులో కీలక ఆటగాడు గస్ అట్కిన్సన్‌కు చోటు దక్కలేదు. ఇటీవల జింబాబ్వేతో జరిగిన టెస్ట్ మ్యాచ్ సందర్భంగా అతను గాయపడ్డాడు. తొడ కండరాల గాయంతో బాధపడుతున్న అట్కిన్సన్‌కు మూడు వారాల విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. దీంతో అతను తదుపరి టెస్ట్‌లు ఆడేది కూడా అనుమానంగా మారింది. అట్కిన్సన్ స్థానాన్ని ఇంగ్లండ్ సెలెక్టర్లు ఓవర్టన్‌తో భర్తీ చేశారు. ఓవర్టన్ 2022 జూన్‌లో ఇంగ్లండ్ తరఫున తన చివరి టెస్ట్ మ్యాచ్ (న్యూజిలాండ్) ఆడాడు. గాయాల కారణంగా ఇటీవల జింబాబ్వేతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌కు దూరంగా ఉన్న పేసర్లు క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్స్ ఈ జట్టుకు ఎంపికయ్యారు. తాజాగా ముగిసిన ఐపీఎల్ సీజన్‌లో ఆర్సీబీ తరఫున రాణించిన జేకబ్ బేతెల్ కూడా ఈ జట్టులో చోటు దక్కించుకున్నాడు. భారత్‌తో తొలి టెస్ట్‌కు ఇంగ్లండ్ జట్టు: బెన్ స్టోక్స్ (కెప్టెన్), షోయబ్ బషీర్, జేకబ్ బేతెల్, హ్యారీ బ్రూక్, బ్రైడాన్ కార్స్, సామ్ కుక్, జాక్ క్రాలే, బెన్ డకెట్, జేమీ ఓవర్టన్, ఓలీ పోప్, జో రూట్, జేమీ స్మిత్, జోష్ టంగ్, క్రిస్ వోక్స్ కాగా, భారత క్రికెట్ జట్టు ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం జూన్ 20 నుంచి ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. జూన్ 20, జులై 2, 10, 23, 31 తేదీల్లో ఐదు టెస్ట్ మ్యాచ్‌లు లీడ్స్, బర్మింగ్హామ్, లార్డ్స్, మాంచెస్టర్, కెన్నింగ్‌స్టన్ ఓవల్ వేదికలుగా జరుగనున్నాయి. ఈ సిరీస్‌కు ముందు భారత్ జూన్ 13-16 మధ్యలో ఓ ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్ ఆడనుంది. ఇంగ్లండ్ పర్యటనలో కోసం? భారత జట్టును ఇదివరకే ఎంపిక చేశారు. ఇంగ్లండ్ పర్యటన కోసం భారత టెస్ట్ జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ , వాషింగ్టన్ సుందర్, శార్దూల? ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, మొహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్

# తొక్కిసలాట మృతులకు ఆర్థిక సాయం..




బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట ఘటన నేపథ్యంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు నష్ట పరిహారం ప్రకటించింది. ఒక్కో బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. అదేవిధంగా గాయపడిన వారి సహాయార్థం ఆర్సీబీ కేర్స్ పేరిట ఫండ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. 'నిన్న బెంగళూరులో జరిగిన దురదృష్టకర ఘటన ఆర్సీబీ కుటుంబానికి తీవ్ర బాధను కలిగించింది. ఈ దుర్ఘటనలో మృతి చెందిన 11 మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందిస్తాం. అంతేకాదు, గాయపడిన అభిమానులను ఆదుకునేందుకు ఆర్సీబీ కేర్స్ పేరిట ఫండ్ ఏర్పాటు చేస్తాం' అని ఆర్సీబీ యాజమాన్యం ఓ ప్రకటనలో తెలిపింది. కాగా, తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున నష్టపరిహారం అందచేస్తామని కర్ణాటక ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. క్షతగాత్రులకు ఉచితంగా వైద్యం అందజేయనున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బుధవారం వెల్లడించారు. పద్దెనిమిదేండ్ల నిరీక్షణ తర్వాత ఐపీఎల్ టైటిల్‌ని గెలుచుకున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టును సత్కరించేందుకు కాంగ్రెస్ సారథ్యంలోని కర్ణాటక ప్రభుత్వం బుధవారం నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తీవ్ర విషాదాంతమైన విషయం తెలిసిందే. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల తొక్కిసలాట జరిగి 11 మంది మరణించగా, సుమారు 50 మంది గాయపడ్డారు. ఈ ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని, ముందు జాగ్రత్తగా తగిన ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ ఆరోపించింది. కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమాన్ని వీక్షిం చేందుకు భారీ స్థాయిలో క్రికెట్ అభిమానులు తరలివచ్చారు. పాసులు, టికెట్లు ఉన్న వారినే లోపలకు అనుమతించాల్సి ఉన్నప్పటికీ తమ ఆర్సీబీ హీరోలను చూసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు తరలిరావడంతో స్టేడియం ప్రాంగణం ఇసుకేస్తే రాలనంతగా కిక్కిరిసిపోయింది. ఈ క్రమంలో అక్కడ తొక్కిసలాట చోటు చేసుకుంది.



# కమల్ 'కన్నడ' వివాదం..
# ఏది మాట్లాడినా వివాదమే

'తమిళ భాష నుంచే కన్నడ పుట్టింది' అని కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారాన్నే రేపాయి. మా భాషను తక్కువ చేసి మాట్లాడతావా? అని ఆయన నటించిన థగ్ లైఫ్ సినిమాపై కర్ణాటక ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ (కేఎఫ్‌సీసీ) నిషేధం ప్రకటించింది. అప్పటికీ కమల్ వెనక్కుతగ్గలేదు. తన సినిమా కర్ణాటకలో రిలీజ్ చేయాలని కోర్టుకెళ్లాడు. అసలు ఏ ఆధారంతో అటువంటి కామెంట్లు చేశారు? సారీ చెప్తే అయిపోతుందిగా అని న్యాయస్థానం చీవాట్లు పెట్టింది.

ఏది మాట్లాడినా వివాదమే..

అప్పటికీ కమల్ క్షమాపణ చెప్పడం కాదుకదా.. అసలు కర్ణాటకలో సినిమా విడుదల చేయట్లేదని ప్రకటించాడు. తాజాగా ఈ వ్యవహారం హీరో రానా దగ్గుబాటికి వద్ద ప్రస్తావనకు వచ్చింది. రానా నాయుడు– రెండో సీజన్ వెబ్ సిరీస్ ప్రమోషన్స్‌లో కమల్– కన్నడిగుల మధ్య రాజుకున్న వివాదం గురించి రానా మాట్లాడుతూ.. అభిప్రాయాలు వ్యక్తం చేసే ప్లాట్‌ఫామ్‌గా సోషల్ మీడియా మారిపోయింది. మొదట్లో ఇలాంటి మాధ్యమాలన్నీ ఏం లేవు. ఇప్పుడు ఏది మాట్లాడినా వివాదాస్పదమవుతోంది. ప్రతీది రాజకీయం చేస్తున్నారు అన్నాడు. ఇకపోతే రానా దగ్గుబాటి, విక్టరీ వెంకటేశ్ ప్రధాన పాత్రల్లో నటించిన రానా నాయుడు రెండో సీజన్ జూన్ 13 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది.

# సంక్రాంతి బరిలో మాస్ మహారాజా..

టాలీవుడ్‌లో సంక్రాంతి సినిమాలకు ఉండే క్రేజే వేరు. ఆ పండుగ వచ్చిందంటే చాలు.. రెండు తెలుగు రాష్ట్రాల్లో బాక్సాఫీస్ వద్ద తీవ్రమైన పోటీ ఉంటుంది. ఏడాది ముందు నుంచే పొంగల్‌కు చిత్రాలు రిలీజ్ చేయాలని ప్లాన్స్ వేసుకుంటూ ఉంటారు. ప్రధాన ఈ పండగకు స్టార్ హీరోల మధ్యే పోటీ ఉంటుంది. అయితే వచ్చే ఏడాది సంక్రాంతికి ఊహించని విధంగా నవీన్ పోలిశెట్టి బరిలో నిలిచాడు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఇప్పటికే చిరంజీవి విశ్వంభర బెర్త్ ఖాయం చేసుకోగా.. అనగనగా ఒక రాజు మూవీతో నవీన్ సైతం పోటీలోకి వచ్చేశాడు. ఈ చిత్రాన్ని డైరెక్టర్ మారి తెరకెక్కిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని సంక్రాంతి సందర్భంగా జనవరి 14న విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని టీమ్ ఇటీవల ప్రకటించింది. తాజాగా మరో స్టార్ హీరో సంక్రాంతికి సై అంటున్నారు. మాస్ మహారాజా రవితేజ పొంగల్ పోటీకి సిద్ధమయ్యారు. ఆయన కెరీర్‌లో నటిస్తోన్న 76వ చిత్రాన్ని ఇవాళ ప్రకటించారు. ఈ సినిమాకు తిరుమల కిశోర్ దర్శకత్వం వహించనున్నారు. ఈ మూవీని ఎస్ఎల్‌వీ బ్యానర్‌లో సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈ సినిమాను గురువారం పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ నిర్మాణ సంస్థ ట్వీట్ చేసింది. దీంతో పొంగల్ బాక్సాఫీస్ వద్ద భారీ పోటీ నెలకొంది.




# నా కన్నతల్లే నాకు కన్నప్ప..
## 'మై కన్నప్ప స్టోరీ' అంటూ మోహన్‌బాబు ప్రత్యేక వీడియో



మంచు విష్ణు కథానాయకుడిగా నటించిన కన్నప్ప చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మోహన్‌బాబుతో పాటు ప్రభాస్, అక్షయ్ కుమార్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. మంచు విష్ణు మీ లైఫ్‌లో కన్నప్ప ఎవరో అంటూ ఒక వీడియోను పంచుకోండి అంటూ అభిమానులను కోరాడు. ఇందులో భాగంగా తాజాగా మోహన్ బాబు ఒక వీడియోను పంచుకున్నాడు. నా లైఫ్‌లో కన్నప్ప మా అమ్మే అంటూ ఒక వీడియోను పంచుకున్నాడు. ఒక అమాయకుడు, ఆటవికుడైన తిన్నడు(కన్నప్ప).. పరమేశ్వరుడికి తన కళ్లు ఇచ్చి చరిత్రలో కన్నప్పగా మిగిలిపోయాడు. అలాగే మన ఆకలిని తెలుసుకుని మనకు అన్నం పెట్టేది అమ్మ. మనకు ఏది కావాలంటే అది వారి శక్తికి మించి అమ్మానాన్నలు మనకు ఇస్తారు. నా దృష్టిలో మా అమ్మానాన్నలు కన్నప్పలు అని మోహన్ బాబు అన్నారు. మా అమ్మ పేరు లక్ష్మమ్మ. దురదృష్టవశాత్తు ఆమెకు పుట్టుకతోనే రెండు చెవులు వినిపించేవి కాదు. ఆ మహాతల్లికి పరమేశ్వరుడు ఐదుగురు సంతానాన్ని ప్రసాదించాడు. ఒకచోట బస్సు దిగి మేము ఇంటికి వెళ్లాలంటే.. సుమారు ఏడు కిలోమీటర్లు నడిచి వెళ్లాలి. ఆ దారి కూడా అంతంత మాత్రామే ఉండేది. మాది ద్వీపం లాంటి ఊరూ.. ఆ ఊరికి వెళ్లాలంటే.. ఒక కాలువ, సువర్ణముఖి నదిని దాటితేగాని ఊర్లోకి వెళ్లలేం. అలాంటి దారిలో చెవులు వినిపించని మా తల్లి ఐదుగురిని మోసుకుంటూ ఆ దారిలోనే ప్రయాణించేది. అది ఎంత కష్టమో ఒక్కసారి ఆలోచించండి. అప్పుడప్పుడు ఈ విషయాలు తలుచుకుంటూ బాధపడేవాడిని. నా కంఠం బాగుందని అందరూ మెచ్చుకున్నప్పుడు ఈ మాటలు నా తల్లికి వినిపిస్తే ఎంత బాగుండేది పరమేశ్వరా అని ఎన్నిసార్లు వేడుకున్నానో లెక్కలేదు. నా జీవితంలో నా తల్లే నాకు కన్నప్ప అంటూ మోహన్ బాబు ఎమోషనల్ అయ్యాడు.

# ట్రావెల్ థ్రిల్లర్‌తో వస్తున్న వడివేలు, ఫహాద్ ఫాసిల్..
## ఆకట్టుకుంటున్న 'మారీసన్' టీజర్



తమిళ హాస్యనటుడు వడివేలు మలయాళ స్టార్ హీరో ఫహాద్ ఫాసిల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం మారీసన్ ట్రావెల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాకు సుధీష్ శంకర్ దర్శకత్వం వహిస్తుండగా.. సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్ ఆర్.బి. చౌదరి నిర్మిస్తున్నాడు. కోవై సరళ, వివేక్ ప్రసన్న, సితార, పిఎల్ తేనప్పన్, లివింగ్‌స్టన్, రేణుక, శరవణ సుబ్బయ్య, కృష్ణ, హరిత, టెలిఫోన్ రాజా తదితరులు ఇందులో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్‌ని 1957లో వచ్చిన క్లాసిక్ చిత్రం 'మాయాబజార్'లోని ఆహా ఇన్బ నిలావినిలే(లాహిరి లాహిరి లాహిరిలో) అనే పాటతో కట్ చేశారు మేకర్స్. టీజర్ చూస్తుంటే.. వడివేలు, ఫహాద్ ఫాసిల్ అనుకోకుండా బైక్‌పై ప్రయాణం చేస్తూ ఆ ప్రయాణంలో జరిగిన సంఘటనల ఆధారంగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. 'మామన్నన్' చిత్రం తర్వాత ఈ ఇద్దరు నటులు కలిసి నటిస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర పోస్టర్లు ప్రేక్షకులను ఆకట్టుకోగా, తాజాగా విడుదలైన టీజర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది.



# పెళ్లైన తగ్గేదే లే అంటున్న అక్కినేని కోడలు

తెలుగు రాష్ట్రాల నుండి ఎంతో మంది ముద్దుగుమ్మలు ఇండస్ట్రీకి వస్తున్నారు. కాని అందులో కొందరు మాత్రమే తమ టాలెంట్‌తో నిలబడుతున్నారు. వారిలో తెనాలి అమ్మాయి శోభిత ధూళిపాళ్ల కూడా ఒకరు. ఆరంభంలోనే అందాలతో మాయ చేసిన ఈ చిన్నది.. దేశ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు అందిపుచ్చుకుంది. టీనేజ్‌లోనే మోడలింగ్ రంగంలోకి వెళ్లిన శోభిత 2013లో జరిగిన మిస్ ఇండియా అందాల పోటీల్లో పాల్గొని తృటిలో కిరీటాన్ని చేజార్చుకుంది. ఇక అదే ఏడాది మిస్ ఎర్త్ ఇండియా అందాల పోటీల్లోనూ కంటెస్టెంట్‌గా పాల్గొంది. దాంతో శోభితకు అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభించింది. 'రామన్ రాఘవ్ 2.0' అనే హిందీ చిత్రంతో నటిగా మారిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత 'చెఫ్', 'కళాకంది' వంటి బాలీవుడ్ చిత్రాలలో నటించింది. ఇక అడివి శేష్ 'గూఢచారి' మూవీతో శోభిత ధూళిపాళ్ల టాలీవుడ్‌లోకి వచ్చింది. ఈ సినిమాలో తన అందం, పర్ఫార్మెన్స్‌తో అదరగొట్టింది. ఈ సినిమా హిట్ అయిన శోభితకి తెలుగులో పెద్దగా అవకాశాలు రాలేదు. చాలా రోజుల తర్వాత 'మేజర్'తో తెలుగు చిత్రంలో కనిపించి మెప్పించిన కూడా..ఎందుకో ఈ అమ్మడికి అవకాశాలు ఇవ్వడం లేదు. శోభిత తన కెరీర్‌లో అదిరిపోయే హాట్ షో చేసింది. అలాగే, రొమాంటిక్ సీన్స్‌లోనూ నటించింది. 'మంకీ మ్యాన్' అనే హాలీవుడ్ మూవీలో ఈ చిన్నది వేశ్య పాత్రలో కనిపించింది. గ్లామర్ షోకు చిరునామాగా శోభిత ధూళిపాళ్ల ఎన్నో ఏళ్లుగా రచ్చ చేస్తుంది. అక్కినేని నాగ చైతన్యని వివాహం చేసుకొని అక్కినేని కోడలిగా మారాక కూడా శోభిత అందాలను ఆరబోస్తూ రచ్చ లేపుతోంది. ఇందులో భాగంగానే తనదైన గ్లామర్‌ను చూపిస్తూ తీసుకున్న హాట్ హాట్ ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తోంది. తద్వారా ఈ బ్యూటీ తరచూ ట్రెండ్ అవుతూ నేషనల్ వైడ్‌గా హాట్ టాపిక్‌గా నిలుస్తూ ఉంటుంది. శోభిత ధూళిపాళ్ల తాజాగా తన సోషల్ మీడియా ఖాతాలో నైట్ వేర్ డ్రెస్ ధరించి రచ్చ లేపుతుంది. శోభిత షేర్ చేసిన ఫొటోలకు నెటిజన్ల నుంచి భారీ రెస్పాన్స్ వచ్చి పిక్స్ వైరల్‌గా మారుతున్నాయి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com